మీ అభిమాన తారల
కనువిందయిన చిత్రాలకు
నవచలనచిత్ర వారపత్రిక
సినిమా రంజని
చూస్తున్నారా?

ANDHRA PATRIKA
Regd. NO. H/HD. 251
ఉదయం

ఆంధ్రపత్రిక

PUBLISHED SIMULTANEOUSLY FROM HYDERABAD & VIJAYAWADA

వ్యవస్థాపకులు : దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు

హైదరాబాదు గురువారం 21-7-88 సంపుటం : 75 సంచిక : 111 పుటలు : 8 వెల : రు. 1.00

అమృతాంజన్ గ్రైప్ వాటర్
Amrutanjan Limited



(ఆంధ్రపత్రికప్రతినిధి)
హైదరాబాద్, జూలై 20 :

జంటనగరాల మంచినీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు నాగార్జునసాగర్‌నుంచి కృష్ణాజలాలను తీసుకొని వచ్చే విషయంలో అతిత్వరలో ప్రభుత్వం నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తున్నది.

వివిధపార్టీల నాయకులకు ముఖ్యమంత్రి బుధవారం విందు ఇచ్చిన సందర్భంగా శాసనసభ స్పీకర్ శ్రీజి. నారాయణరావు సాగర్ నుంచి నీరు తెప్పించి హైదరాబాద్ సమస్యను పరిష్కరించాలని ప్రతిపాదించాడు.

ముఖ్యమంత్రి శ్రీ రామారావు ఈ ప్రతిపాదనను వ్యతిరేకించకుండా వీలైనంత త్వరలో హైదరాబాద్ నీటి సమస్యపై నిర్ణయం తీసుకొంటానని చెప్పినట్లు తెలిసింది.

ప్రతి సంవత్సరం, కృష్ణా బ్యారేజి వద్ద 300 టి.ఎం.సిల నీరు వృధాగా సముద్రంలో కలిసి పోతున్నందువల్ల ఐదు టి.ఎం.సిల జలాలను సాగర్ నుంచి తీసుకొని వచ్చి సమస్యను పరిష్కరించాలని స్పీకర్ శ్రీ నారాయణరావు ప్రతి పాదించాడు.

నీటిని ఎక్కడి నుండి తీసుకొనినా ఈ విషయంలో వివిధపార్టీలవారికి భేదాభిప్రాయం ఉన్నప్పటికి ఈ సమస్య విషయంలో ప్రభుత్వం త్వరలో ఒక నిర్ణయం తీసుకోవాలని మాత్రం అవగాహన కుదిరినట్లు తెలిసింది.

శాసనసభ సమావేశాలు ఈనెల 23వ తేదీ నుంచి ప్రారంభమవుతున్నందు వల్ల ఆలోపునే ఈ విషయంలో నిర్ణయం తీసుకోవాలని తాము చేసిన సూచనకు ముఖ్యమంత్రి సమ్మతించారని బి.జె.పి. నాయకుడు శ్రీ విద్యాసాగర్‌రావు తెలిపాడు.

నాగార్జునసాగర్ వద్దనుంచినీటిని తీసుకొని రావాలనే సూచనను బి.జె.పి, జనత, ఎం.సి.పి.ఐ బలపరుస్తుండగా, గోదావరినుంచి నీటినితేవాలని సి.పి.ఐ, సి.పి.ఎం కోరుతున్నాయి.

కాంగ్రెస్ (ఐ) విషయానికి వస్తే ఆ పార్టీ నాయకుడు శ్రీ దాగారెడ్డి కృష్ణనుంచి నీటిని తేవాలని చెబుతుండగా శ్రీ వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డివర్గీయులు గోదావరినుంచి తేవాలని అంటున్నారు.

ఈ విషయంలో ఆయా పార్టీల అభిప్రాయాలు ఇదివరకే రాత పూర్వకంగా ఇచ్చినందువల్ల ప్రభుత్వం వెంటనే తన నిర్ణయం తీసుకోవాలని కోరామని సి.పి.ఐ నాయకుడు శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు చెప్పాడు.

45 రోజులపాటు జరిగే శాసన సభ బడ్జెట్ సమావేశాలు హుందాగా జరగాలని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా వివిధ పార్టీల నాయకులకు విజ్ఞప్తి చేశాడు. దానిపై పార్లమెంటరీ సంప్రదాయాలకు అనుగుణంగా వ్యవహరిస్తామని హామీ ఇచ్చామని శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు తెలిపాడు.

ప్రశ్నలకు మంత్రులు సరిగా సమాధానం ఇచ్చేట్లు చూడాలని తాము కోరామని కాంగ్రెస్-ఐ పార్టీ తరపున శ్రీ దాగారెడ్డి చెప్పాడు. ప్రశ్నోత్తరాలకు తగిన సమయం ఇవ్వాలని జనతా నాయకుడు శ్రీ నరసిరెడ్డి, ఎం.సి.పి.ఐ నాయకుడు శ్రీ ఎం. ఓంకార్ హాజరయ్యారు. మజ్లిస్ తరపున ఎవరూ హాజరుకాలేదు.



పదవులకోసం వెంపర్లాడడం మానితేనే ప్రతిపక్ష ఐక్యత సాధ్యం:నీలం

బెంగళూరు, జూలై 20:

నాయకులు పదవులకోసం వెంపర్లాడకపోతే, ప్రతిపక్ష ఐక్యత సాధ్యమేనని మాజీ రాష్ట్రపతి శ్రీ నీలం సంజీవ రెడ్డి అభిప్రాయపడ్డాడు.

ఇక్కడి బెంగళూరు రిపోర్టర్స్ గిల్డ్ బుధవారం ఏర్పాటుచేసిన 'మీట్ ది ప్రెస్' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నాడు.

ప్రతిపక్షాలన్నీ ఒక్క త్రాటిపై నడిస్తే కాంగ్రెస్ (ఐ)ని అధికారం నుంచి తొలగించడం సుసాధ్యమేనని ఆయన చెప్పాడు.

అయితే రాజీవ్‌కు లేదా కాంగ్రెస్ (ఐ)కి వ్యతిరేకంగా తమ దృక్పథాన్ని మలుచుకోవడం మంచిదికాదని ఆయన హితవుచెప్పాడు.

రాజీవ్ తప్పిదాలను సరిదిద్ద వచ్చుగా!

"ఒక వేళ ప్రధాని శ్రీరాజీవ్ గాంధీ తప్పులు చేస్తున్నట్లు భావిస్తే సరిదిద్దవచ్చుకదా! అని ఆయన పేర్కొన్నాడు.

ప్రతిపక్షపార్టీల మధ్య ఐకమత్యం కోసం ఇప్పుడు జరుగుతున్న ప్రయత్నాల ఫలితాలపై ఆయన అనుమానం వ్యక్తం చేశాడు.

"1971 నాటి పరిస్థితివేరు. అప్పుడు శ్రీజయప్రకాష్ నారాయణ్ ఉన్నాడు. కానీ ఇప్పుడు ఆ ఐకమత్యం సాధ్యం కాదు" అని ఆయన ఉద్ఘాటించాడు.

తాను ఏ రాజకీయ పార్టీలోనూ చేరబోవడంలేదనీ, అలాగే చురుగ్గా రాజకీయాల్లో పాల్గొనడంలేదనీ, అయితే సలహాలివ్వడానికి మాత్రం సిద్ధమేనని ఆయన తెలిపాడు.

కాంగ్రెస్ శతజయంత్యుత్సవాల విషయాన్ని ఒక విలేకరి ప్రస్తావించగా, బొంబాయి సభలకు తనకు ఆహ్వానం అందిందనీ, అయితే వారు "ఐ" అన్నలోకనువిపర్జించనందువల్ల తాను హాజరుకాలేక పోయానని శ్రీ రెడ్డి తెలిపాడు.

"క్విట్ ఇండియా ఉద్యమం" స్మృత్యర్థం చానిని తిరిగి నిర్వహించినప్పుడు ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు శ్రీ అరుణా ఆసఫ్ అలీని "ఒక మూల" కూర్చోబెట్టారని ఆయన విమర్శించాడు.

ప్రధాని శ్రీరాజీవ్‌గాంధీ, శ్రీజైల్ సింగ్‌ల మధ్య గడిచిన ఉత్తర ప్రత్యుత్తరాల వివాదాన్ని గురించి అడగ్గా, ప్రభుత్వంనుండి సమాధానాన్ని తెప్పించుకునే హక్కు రాష్ట్రపతికి ఉందనీ, ఆయనను దిష్టిబొమ్మగా చూడడం తగదని శ్రీరెడ్డి వ్యాఖ్యానించాడు.

కర్నాటక జనతాపార్టీ అంతరంగిక వ్యవహారాల్లో తానుతలదూరుస్తున్నట్లుగా వచ్చిన వార్తలను ఆయన ఖండించాడు. ముఖ్యమంత్రి శ్రీరామకృష్ణ హెగ్డే, అసమ్మతివర్గం నాయకుడు శ్రీ హెచ్.డి. దేవెగౌడ, ఇద్దరూ తనను కలిసినట్లు ఆయన ధృవీకరించాడు. "జనతా పార్టీ పోతే మీరిద్దరూ కూడా ఉండరు" అని మాత్రం తాను వారికి చెప్పినట్లు శ్రీ సంజీవరెడ్డి తెలియచేశాడు.

అధ్యక్ష తరహా పాలనవలన దేశ సమస్యలు పరిష్కారమయిపోతాయని తాను భావించటంలేదని ఆయన మరోప్రశ్నకు సమాధానంగా చెప్పాడు.

గవర్నర్ పదవి రద్దుకు కూడాఆయన విముఖత వ్యక్తం చేశాడు.

గోదావరికి వరద లేదు

హైదరాబాద్, జూలై 20:

రాష్ట్రంలో గోదావరి నీటిమట్టం క్రమేణా తగ్గుముఖం పడుతోందని అధికారులు ప్రకటించారు.

రాబోవు మూడు నాలుగు రోజులలో గోదావరికరికి వరదప్రమాదం లేదనికూడా వారు తెలిపారు.

ద్విచక్ర మోటారు వాహనాల పన్ను గడువు పొడిగింపు

హైదరాబాదు, జూలై 20 :

సెప్టెంబర్ 30, 88 కాష్టట్టడుకు అంతమయ్యే పన్ను చెల్లింపు గడువు మోటారు చోదక ద్విచక్ర వాహనాలు (మోటారుసైకిళ్ళు,స్కూటర్లు,మోపెడ్లు) యజమానులు ఆగస్టు 31లోగా పన్ను కట్టవచ్చునని ప్రభుత్వం ప్రకటించింది.

బోయింగ్ 737కు ప్రమాదం

బొంబాయి, జూలై 20:

గతరాత్రి ఢిల్లీ-అహ్మదాబాద్ బోయింగ్ 737 విమానం ఐరోడా విమానాశ్రయంలో దిగే సమయంలో ప్రమాదానికి గురయిందని, ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని విమానాశ్రయ అధికారులు చెప్పారు.

రామాయణ చూచారు
రామ్ రామ్ అనుకొన్నారు
రామానందని చూచారు
రాచకార్యం అన్నారు!
యోగ విద్య అట
యోగ్యమైన దట
టీవీలో చూపాలట
తీవిగా ఉంటుందట!
రామానందే రైరక్టరట
రామాయణ్ లా ఉండాలట
అదంతా సరి
"అసలు" వారి దయా మరి!

-శ్రీరమేశ్

అణ్వాయుధసామర్థ్యంలో చైనాకంటే మనం 20ఏళ్లు వెనకబడిఉన్నాం

న్యూఢిల్లీ, జూలై 20 :

తదేశం ప్రస్తుతం అంతర్గతంగా ఎన్నో సవాళ్ళను ఎదుర్కొంటున్నా బహిర్గతంగా ఒక్క పాకిస్తాన్‌తో తప్ప మిగతా దేశాలనుండీ పెద్ద ప్రమాదం లేదని భావిస్తోంది. అయితే చైనాకూడా భారతదేశానికి మరో సవాలుగా నిలువబోతోంది.

భారతీయ రక్షణశాఖ అధునిక ఆయుధాలు కలిగివున్నప్పటికి అణ్వాయుధాల విషయంలో చైనా కంటే పదిహేను, ఇరవై ఏళ్ళు వెనుకబడి వుందని మన దేశానికి చెందిన రక్షణ శాఖ నిపుణులు, మరికొంత మంది విదేశీ విశ్లేషకులు అంటున్నారు.

చైనా భూమి, ఆకాశ, సముద్రాలనుండి ప్రయోగించే అణ్వాయుధాల తయారీలో ప్రపంచంలో మూడవ స్థానాన్ని ఆక్రమించివుంది. ముఖ్యంగా భూమి మీద నుండి ప్రయోగించే అణ్వాయుధాలను చైనా ఇప్పటి వరకు రష్యాపైపు ఎక్కుపెట్టి వుంది. అయితే యిప్పుడు ఆ దిశ మన (భారత్) వైపుకు మళ్ళించిందని తెలుస్తోంది.

ఇటీవలే చైనా తన అదునాతన అణుక్షిపణులను పాకిస్తాన్ ద్వారాసౌదీ అరేబియాకు అమ్మింది. ఇక పాకిస్తాన్ గనుక ఈ అణుక్షిపణులను కొనుగోలు చేసినట్లయితే అది భారత దేశానికి పెద్ద ప్రమాదమౌతుంది.

చైనాకున్నఅణుక్షిపణులలో ఎక్కువ భాగం 13 వేలు. 5.580,1800, 2800 కి.మీ. దూరాన వున్న శత్రు పక్షానికి చెందిన విమానాలుగానీ, నౌకలను గానీ విధ్వంసం చేయగలవు.

అంతేగాక చైనాతనకున్న టియు-1 అనేరకం గల బాంబర్లను, ఆకాశంలోనే శత్రు విమానానికి సమాధానం చెప్పగల చైనానికదళ టాంకర్లుగా మార్చుతుంటున్నది. న్యూ ట్రాన్‌తో తయారయిన గోళాలను చైనా ఇప్పుడు ప్రత్యేకంగా తయారు చేస్తున్నది.

చైనా-పాక్‌లు భారత్‌తో డీ?

చైనా ఒకవైపు అణ్వాయుధాలు తయారు చేసుకొంటూనే మరో వైపు చైనా-పాకిస్తాన్ సరిహద్దు ప్రాంతంలో అణ్వాయుధ జలాంతర్గాముల స్థావరాన్ని ఏర్పాటు చేసేందుకు పాక్‌తో చేతులు కలిపింది. దీనివల్ల భారతదేశ సరిహద్దు రక్షణకు భంగం కల్గుతుందన్న విషయంలో సందేహంలేదు. పాక్-చైనాలకు సరిహద్దులలో భారత దేశానికి పైకి వాలాసవున్న నియాచిన్ ప్రాంతంలోను, పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోను ఈ రెండు దేశాలు తమ స్థావరాల్ని ఏర్పరచాలన్న నిర్ణయానికి వచ్చాయి.

(మిగతా 2వ పేజీలో)

ఎన్టీఆర్ విమర్శలే కాపునాడుకు బలవర్ధక ఔషధం

(ఆంధ్రపత్రికప్రతినిధి)
హైదరాబాద్, జూలై 20:

కాపునాడు నాయకులపై ముఖ్యమంత్రి శ్రీఎన్.టి రామారావు చేస్తున్న వ్యతిరేక ప్రచారంవల్ల కాపు ఐక్యత మరింత బలపడగలదని కాపు, తెలగ, బలిజ యువజన సంఘం సంయుక్త కన్వీనర్ శ్రీ జక్కంపూడి రామ మోహనరావు పేర్కొన్నారు.

గండిపేట ఆఫీసులో వ్యక్తిగత దూషణలతో అర్థంలేని ఆరోపణలతో తయారు చేయబడిన ప్రకటనలపై నోరు విప్పలేని, గాసుగెద్దుల్లాంటి తెలుగుదేశం నికృష్టపు మంత్రులు కళ్లుమూసుకొని సంతకాలు చేయడం దురదృష్టమని ఆయన ఒకప్రకటనలో విమర్శించాడు.

మొన్నటి వరకు మొత్తం క్యాబినెట్‌లో నీతి నిజాయితీ గల మంత్రి అని శ్రీ రామారావులో పడ పడే పొగిడించుకున్న శ్రీ పర్వతం ఈ రోజు మంత్రిశ్రీ సత్యనారాయణకు అనీతి పడుతెలా అయ్యాడని ఆయన అన్నాడు.

శ్రీ పర్వతం మీద నిర్దిష్టమైన ఆరోపణలు చేయలేక, ఆయన చేసిన ఆరోపణంపై విచారణ జరిపించేదమ్ము లేక దిక్కుతోచని నిస్సహాయస్థితిలో తెలుగుదేశం పాలకులు వ్యక్తిగత దూషణకు పాల్పడుతున్నారనిఆయన దుయ్యబట్టారు.

విజయవాడలో పోలీసు బదిలీలు పాలన పరంగానే తప్ప కుల పరంగా జరుగలేదని హోంమంత్రి శంకర్రావు అనటం పోలీసుడైరెక్టరు జనరల్ నియామకమే కులపరంగా జరిగిందనే వాస్తవం అందరికీ తెలుసునని ఆయన అన్నాడు.

దివిసి కావలసిన శ్రీరంగయ్య నాయుడు మరో ఇద్దరు వెనుకబడిన తరగతులవారిని, ఒక హరిజన అధికారి సీనియారిటీని పక్కనపెట్టి శ్రీ రాకు మోహనరావుకు పదవి ఇవ్వడం కన్నా పెద్ద ఉదాహరణ ఇంకేమి కావాలని ఆయన చెప్పారు.

విజయవాడ శాసనసభ్యుడు శ్రీవంగవీటి రంగాను అంతం చేసే విషయంలో కలిసిరారేమో అనేభయంతో కాపు కులస్థులను మాత్రం విజయవాడ అర్బన్ జిల్లా నుంచి బదిలీ చేసిన సంగతి అందరికీ తెలుసునని అన్నాడు. అటువంటి అన్యాయపు ఆలోచన అమలు జరగకూడదనే కాపు జాతి తిరగబడిందనిఆయనసేర్కొన్నారు.

ఇక ఉద్యానవనాలకు మరో యూనివర్శిటీ!

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, జూలై 20 :

రాష్ట్రంలో పండ్ల తోటలను ప్రోత్సహించడానికి ఉద్యానవనాల విశ్వవిద్యాలయాన్ని తిరుపతిలో నెలకొల్పాలని అటవీశాఖ మంత్రి శ్రీ గాలి ముద్దు కృష్ణమనాయుడు సూచించారు.

రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులు హెచ్చుగా ఉన్నందున మెట్టవ్యవసాయానికి అధిక ప్రాధాన్యత నివ్వాలని మంత్రి చెప్పాడు.

మెట్టసేద్య కేంద్ర పరిశోధనసంస్థ మెట్టభూములలో ఉద్యానవనాల గూర్చి ఏర్పాటు చేసిన జాతీయ సదస్సు సందర్భంగా ఏర్పాటైన ఒక ప్రదర్శనను మంత్రి శ్రీ ముద్దు కృష్ణమనాయుడు ప్రారంభించాడు.

తిరుపతిలో హార్టికల్చర్ యూనివర్శిటీని నెలకొల్పవలసిందిగా శ్రీ నాయుడు బి.సి.ఎ.ఆర్. డైరెక్టర్ జనరల్ డాక్టర్ ఎన్.ఎస్. రణధావకు విజ్ఞప్తి చేశాడు.

దానిమ్మ, సీతాఫలం వంటి మొక్కలను రైతులు మహారాష్ట్ర నుండి తెప్పించుకొంటున్నారని ఆయనచెబుతూ, ఆ మొక్కల నర్సరీలను హైదరాబాద్, తిరుపతిలో ఏర్పాటు చేయవలసిందిగా శ్రీ నాయుడు కోరాడు.

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ వసంత నాగేశ్వరరావు మాట్లాడుతూ పండ్ల తోటలు పెంచే రైతులకుసాంకేతిక పరిజ్ఞానం ఇచ్చేందుకు ఒక కేంద్రాన్ని నెలకొల్పాలని కోరాడు.ఇక్కడి రైతులలో పండ్ల తోటలు పెంచాలన్న ఆసక్తి ఉన్నప్పటికి, వారికి సరైన సాంకేతిక సహాయం లభించకఇబ్బంది పడుతున్నారన్నాడు.

శ్రీరణధావె ప్రసంగిస్తూ, దేశంలో గత 3 ఏళ్ళలో పండ్ల తోటల పెంపకం బాగా పెరిగిందన్నాడు. గతంలో 124 మిలియన్ హెక్టార్లలో పండ్ల తోటలు ఉండగా, ఇప్పుడు 130 మిలియన్ హెక్టార్లకు పెరిగిందన్నాడు.

భారతీయ మహిళ అదృశ్యం

సీంగ్ (అమెరికా) జూలై 20:

"వివాదాస్పద" పరిస్థితుల్లోఅదృశ్యమైన భారతీయ మహిళకొరకు తీవ్రంగా గాలిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

బొంబాయినివాసి శ్రీమతిగోపికాంజాబీ (19) అమెరికా) శ్రీ ప్రకాష్ సంజాబీ (24)లు గత రెండుమాసాల క్రితమే అమెరికా చేరారు. మొన్నటి సోమవారం భర్తఇంటికి కాపోయేసరికి ఇల్లంతా చిందరవందరగా వుందని శ్రీమతి సంజాబీ మాయమైనదని తెలిసింది.

రెండేళ్ళలో నీటి సమస్య పరిష్కారం

హైదరాబాద్, జూలై 20:

రెండేళ్ళలో నీటి సమస్య పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకుంటామని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి శ్రీ పి. జనార్దన్ రెడ్డి తెలిపారు.

సబ్సిడీ బియ్యం 10 శాతం కోత

(ఆంధ్రపత్రికప్రతినిధి)
హైదరాబాద్, జూలై 20 :

తెలుగుదేశం ప్రభుత్వానికి ప్రజాస్వామికరమైన కిలో రు. 2 బియ్యం పథకానికి కూడా 'పొడుపు గ్రహణం' తప్పలేదు. రాష్ట్రంలో అనుపద్ర కార్డులపై యిచ్చే ఈ సబ్సిడీ బియ్యంలో ఈ నెలలో పది శాతం కోత విధించారు. ఈ కోత ఇక ముందు కూడా ఇదే విధంగా ఉంటుందో లేదోగుర్తుందో తెలియదు.

ఎన్నివందల కోట్లయినా సబ్సిడీ బియ్యం పథకం అనేది ముఖ్యమంత్రి ప్రకటిస్తూనే ఉన్నారు. ఈ పథకం అగలేదన్న హామీగాని ప్రారంభించిన నాటి నుంచీ ఎన్నో అవతారాలు ఎత్తింది. మొదట రు 6 పేలు అదాయంలోపు వారికంతటికి కుటుంబంలో తలకు 5 కిలోల చొప్పున ఇచ్చారు, తర్వాత కుటుంబానికి 25 కిలోల పరిమితిని విధించారు. కొన్నాళ్ళ తర్వాత కార్డుల తనిఖీ పెట్టి, ఏవో కారణాలపై మండలానికి వేయి నుంచి 1500వరకు కార్డులను తగ్గించారు. ఈ సంవత్సరం జనవరి ప్రాంతంలో మరల సర్వే చేయించి, వైట్కిళ్ళు, రేడియో ఉన్నవారిని కూడా యీకార్డుల నుంచి మినహాయించారు. ఇప్పుడు పది శాతం కోత విధించారు.

ఈకోత వినియోగదారులకన్నా ముందు ఈ బియ్యం అమ్మే చౌకడీలర్లవారికి ప్రాణాంతకంగా పరిణమించింది. డీలర్లకు ఎం.ఆర్.ఒ.లు పదికాతం బియ్యం తగ్గించి ఇస్తున్నారుగాని, కాని డీలర్లుఅందుటలుంగేరకుండాలేదు. అయితే కొత్త డీలర్లను పెట్టుకొంటామని అధికారులు బెదిరించడంతో, వారు బియ్యం రిసీకొన్నారు. డీలర్లకు కోటానుతగ్గించిన,కార్డులపైమాత్రంపద్నినంతవరకు పూర్తిగా నిర్దేశిత కోటా ఇమ్మని ఆదేశించారు. ఇలా జరిగితే తాము నిలబడ లేమని డీలర్లు గోలపెట్టారు. ఈ విధంగా చేయమని కలెక్టర్ ఆదేశం అని చెప్పనున్నారు, అయితే. ఆ విధంగా తమకు రానిఇవ్వండని ఎం. ఆర్. ఒ. లను డీలర్లు కోరారు లిఖితపూర్వకంగా ఇవ్వటానికి అధికారులు నిరాకరించి మౌఖికంగా చెప్పమన్నారు. బియ్యం రిసీకొనకపోతే డీలర్‌షిప్ ఉండదన్న భయంతో రిసీకొని, దూకాణాల్లో పడవేస్తారు. అధికారులనుంచి లిఖితపూర్వకంగా ఆదేశాలుఇవ్వనేతప్ప వారు అమ్మడంచేతకాలేదు. అయితే డీలర్లకు ఏదో విధంగా నచ్చజెప్పడానికి ఎ.ఆర్,లు ప్రయత్నాలు చేస్తున్నారు. పరిస్థితం ఏవిధంగా ఉంటుందో చూడాలి.

పదిశాతం కోతవల్ల రాష్ట్రంలో సుమారు నలభైవేల మెట్రిక్‌టన్నుల సబ్సిడీబియ్యం తగ్గవచ్చునని తెలుస్తోంది.

అనంతపురం జిల్లా కదిరి నుంచి మా విలేకరి ఇలా తెలియ జేస్తున్నాడు.

కదిరి రూరల్ మండలంలో ఈనెలలో రావలసిన 297 మెట్రిక్ టన్నుల బియ్యానికి 260 మెట్రిక్ టన్నులు మాత్రమే సరఫరా చేసినట్లు ఎం.ఆర్.ఒ తెలిపాడు. డీలర్ల ప్రతిఘటనను గురించి ప్రశ్నించగా వారి నుంచి వ్యతిరేకత ఉన్నదనీ అయితే సర్దుబాటు చేయగలమనీ చెప్పాడు.

అంతర్ విశ్వవిద్యాలయ కేంద్రాలు వస్తున్నాయ్

న్యూఢిల్లీ, జూలై 20:

ప్రధానమైన రంగాలలో అత్యున్నత స్థాయి పరిశోధనలను ప్రోత్సహించటానికి త్వరలో "అంతర్ విశ్వవిద్యాలయ కేంద్రా" లను నెలకొల్పుతున్నారు.

ఈ కేంద్రాలను స్వతంత్ర పాలనా సంఘాలను ఏర్పాటు చేస్తామని విశ్వవిద్యాలయ గ్రంథాల సంఘం అధ్యక్షుడు శ్రీ యశ్‌పాల్ చెల్లడించాడు. ఈ కేంద్రాలకు యు.జి.సి నుండి, ప్రభుత్వం నుండి నిధులు లభిస్తాయి. ఈ కేంద్రాల పరంపరలో తొలి కేంద్రాన్ని ఢిల్లీ నెలకొల్పనున్నట్లు యిది అణుశాస్త్రానికి సంబంధించిందని ఆయన చెప్పారు.

రెండవ కేంద్రం బంగాళ భౌతిక శాస్త్రరంగంలోపూడేవిశ్వవిద్యాలయంలో నెల్పుకొల్పుతామని ఆయన వెల్లడించాడు. ఇక్కడ ప్రపంచంలోనే అతి పెద్దదైన రేడియో టెలిస్కోప్‌ను ఏర్పాటు చేస్తామని ఆయన అన్నాడు.

విశ్వవిద్యాలయాలలో విద్యార్థుల దూసంలో ఎంతో మానవశక్తి వున్నదని అయితే ఉన్నతస్థాయి పరిశోధనలకాలు మాత్రం జాతీయప్రయోగశాలలలోనే వుండటం వల్ల యీకేంద్రాల ద్వారా అలాటి పరిశోధనను సుసాధ్యం చేయాలని భావించామని శ్రీ యశ్‌పాల్ వివరించాడు.

సంయుక్త కృషిద్వారా విశ్వవిద్యాలయాలు అత్యుత్తమ శిక్షణను అందించగలవని, అలా శిక్షణ పొంది ప్రతిభావంతులైన వారిని జాతీయ ప్రయోగశాలలు వినియోగించు కోవచ్చునని శ్రీ యశ్‌పాల్ చెప్పాడు.

పరస్పర సంబంధాల ద్వారా విశ్వవిద్యాలయాలు దేశంలోని అన్ని శాస్త్రీయ, పారిశ్రామిక పరిశోధనాశాలలతో సంయుక్త కార్యాచరణ సాగించటానికి కలబడవలసిన అన్వేషించాలని యు. జి. సి, కోరుతోందని ఆయన అన్నాడు. "జాతీయ ప్రయోగశాలలోని శాస్త్రజ్ఞులను విశ్వవిద్యాలయాల అభ్యున్నత పరిశోధన కేంద్రాలలో సభ్యులుగా చేర్చుకోవచ్చు"నని ఆయన అన్నాడు. అలాగే జాతీయ ప్రయోగశాలలలో యూనివర్శిటీల విద్యార్థులు, అధ్యాపకులు సభ్యులు కావచ్చునని కూడా ఆయన చెప్పారు.

ఢిల్లీలోని అణుశాస్త్ర కేంద్రంలో 1989 నాటికి 15 మిలియన్ వోల్టుల ఎక్సిలరేటర్‌ను నెలకొల్పుతామని ఆయన తెలిపాడు.

తక్రాపెక్టుకు యుజిసి రు 5 కోట్ల నిధులు యిచ్చిందని ఆయన తెలిపాడు. "అణుజీవశాస్త్ర, రసాయన శాస్త్రాలలో పరిశోధనకు యీ కేంద్రంలో అత్యుత్తమ సౌకర్యాలు పుంటాయి" అని ఆయన వివరించాడు.

పూణేలో నెలకొల్పే జగోళశాస్త్ర కేంద్రం టాటా మౌలిక పరిశోధన సంస్థతో కలిసి పనిచేస్తుందని ఆయన అన్నాడు.

ఈ కేంద్రంలో భారతదేశంలోని అన్ని విశ్వవిద్యాలయాలకూ పరిశోధన వసతి వుంటుందని, ప్రతివిశ్వవిద్యాలయానికీ ఎక్సిలరేటర్ లేదా టెలిస్కోప్ నెలకొల్పుకోవటానికి తాము నిధులను సమకూరుస్తామని శ్రీ యశ్‌పాల్ తెలిపాడు.

జీవసాంకేతికశాస్త్రరంగంలో మధురైకామరాజ్ విశ్వవిద్యాలయం స్వతంత్ర "యూనివర్శిటీ"ను స్థాపించటం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశాడు.

"ప్రస్తుత కాలంలో నిధుల విషయానికి వచ్చేసరికి విశ్వవిద్యాలయాల పరిశోధనలో ఎవరూ ఆసక్తి చూపడం లేదు. ఈ దోరణిని మార్చి నైపుణ్య సాధనకు అవకాశాలు కల్పించటమేమా సంకల్పం" అని శ్రీ యశ్‌పాల్ తెలిపాడు.

రు. 22 కోట్ల మాదకద్రవ్యాల పట్టివేత

బొంబాయి, జూలై 20:

బొంబాయి విమానాశ్రయ అధికారులు మంగళవారంనాడు ఇద్దరు ప్రయాణీకుల నుండి 22 కిలోల 'బ్రౌన్ షుగర్' అనే మాదకద్రవ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. ప్రపంచ మార్కెట్‌లో దీని ధర రు. 22కోట్లు.

బూట్లు అరుగుగానాన దాని దొంగతనంగా రవాణాచేస్తున్న 11 కిలోల 'బ్రౌన్‌షుగర్'ను ఒక జైరియా పౌరుని నుండి స్వాధీనపరచుకొని, అతనిని అరెస్టుచేశారు.

పోలీస్ వాన్‌లో వుక్కిరిబిక్కిరై 41 మంది మృతి

రంగూన్, జూలై 20

41 మంది అందోళన కారులను ఒకే వ్యానులో ఎక్కించడంవల్ల ఊపిరాడక వారంతా మరణించారని రంగూన్ రేడియో గతరాత్రి ప్రకటించింది.

ఈ ఏడాది మార్చిలో విద్యార్థుల అందోళన సందర్భంగా 71 మందివి నిర్బంధించారు. వారిలో 41 మందిని రంగూన్‌కు సమీపంలో వున్న జైలుకు తరలించడానికి ఒకే జైలు వ్యానులో కుక్కి దాష్టవాయువును వదిలారు, జైలు చేరేటికి ఆ 41 మంది మరణించినట్లు జైలు అధికారులు గుర్తించారని రేడియో వార్తలు ధృవీకరించాయి. మార్చిలో జరిగిన ఈ అందోళనలో 18 మంది విద్యార్థులు మరణానికి బాధ్యత వహిస్తూ హోంమంత్రి శ్రీ ఉమిన్‌గాంగ్ రాజీనామా చేశారు.

నవంబర్ 16న పాకిస్తాన్ ఎన్నికలు

ఇస్లామాబాద్, జూలై 20 :

నవంబర్ 16న పాకిస్తాన్‌లో ఎన్నికలు నిర్వహిస్తామని పాకిస్తాన్ అధ్యక్షుడు శ్రీ జియా ఉల్‌హక్ ప్రకటించాడు.

ఈ లేటేస్ట జాతీయ శాసన సభకు, నాలుగు రాష్ట్ర శాసనసభలకు ఎన్నికలు జరుగుతాయి. నెనేట్‌లో

ఆయన యీ ప్రకటన చేశాడు. ఈ ఎన్నికలను సంబంధించిన కాలపట్టికను ప్రకటించారని దేశంలోనూ, అంతర్జాతీయరంగంలోనూ అయనపై క్రియమైన ఒత్తిడి పడ్డింది. దేశంలో ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించకపోతే సహాయం నిలుపుచేయవలసివస్తుందని అమెరికాకూడా హెచ్చరించింది.

ఈ నేపథ్యంలో ఆయన ఎన్నికల తేదీని ప్రకటించారు. అయితే యీ ఎన్నికలలో పార్టీపరంగా పాల్గొనటానికి రాజకీయ పక్షాలను అనుమతిస్తారా, లేదా అనే విషయాన్ని ఆయన ప్రకటించలేదు. స్వేచ్ఛాయుత వాతావరణంలో నిష్పాక్షికంగా ఎన్నికలు జరుగుతాయని మాత్రమే ఆయన అన్నాడు.

1985లో ఆయన జరిపిన ఎన్నికలను పార్టీలలో ప్రమేయం లేకుండా నిర్వహించారు. కానీ ఆ వ్యవస్థ మూడున్నర సంవత్సరాలలో కూలిపోయింది. ఆయన ప్రధానిని గత మే29న తొలగించి జాతీయ శాసనసభను రద్దు చేశారు. తరువాత ఆయన రాష్ట్ర శాసనసభలను కూడా రద్దు చేశారు.

40 అంశాలతో ఫ్రంట్ కార్యక్రమ ముసాయిదా

న్యూఢిల్లీ, జూలై 20:

ఏడు ప్రతిపక్షాలు నెలకొల్పదలచిన జాతీయ ఫ్రంట్ కార్యక్రమంలో అధికార వికేంద్రీకరణ, నిజమైన ఫెడరల్ వ్యవస్థ, అంతర్రాష్ట్రీయ మండలి, ఎన్నికల సంస్కరణలు, పంజాబ్ సమస్య పరిష్కారం, హిందీని రుద్దే ధోరణికి విముఖత ప్రధానాంశాలుగా వున్నాయి.

భూసంస్కరణలను పరిరక్షణ పటిష్టంగా అమలు చేయటం, స్వతంత్ర ప్రసార వ్యవస్థ, సమర్థవంతమైన విజిలెంస్ విధానాలకు కూడా ఆ కార్యక్రమంలో ప్రాధాన్యం యిచ్చారు. ప్రతిపక్షాల సమాలోచనల నిమిత్తం అందచేసిన ముసాయిదా కార్యక్రమంలో 40అంశాలు చోటు చేసుకున్నాయి.

ఆ అంశాలు యివి:

1. దేశ సమైక్యత, సమగ్రత, భద్రతలను పరిరక్షించటం.
2. సెక్యులరిజానికి ప్రమాదకరంగా పరిణమిస్తున్న మతతత్వ, వేర్పాటువాద శక్తులతో పోరాటం.
3. షెడ్యూల్డు, షెడ్యూల్డు వెనుకబడిన వర్గాలకు, మహిళలు, మైనారిటీల వంటి బలహీన వర్గాలకు రాజ్యాంగం కల్పించిన రక్షణలను పటిష్టంగా అమలు చేయటం "సహజ న్యాయం లభించని వర్గాలు" మండల్ కమీషన్ పరిశీలనాంశాల పరిధిలో ఉపాధి, విద్యావకాశాలు కల్పించటం
4. యువత, స్త్రీలు, మైనారిటీలు, మహిళలపై అఘాయిత్యాలను అరికట్టటం
5. మహిళల పురోగతికి, అన్నిటా సమాన హక్కుల్ని తదితర చర్యలు.
6. రైతులకు గిట్టుబాటు ధరలు, వ్యవసాయ కార్మికులకు కనీస వేతనాలు అమలు వ్యవసాయ యోగ్యత్తులు, పారిశ్రామికోత్పత్తుల ధరల మధ్య సామ్యం సాధించటం.
7. రైతులకు సరళమైన రుణ సౌకర్యం, సింగిల్ విండో సౌకర్యం కల్పించటం.
8. వ్యవసాయానికి గ్రామీణాభివృద్ధికి తగినన్ని నిధులు కేటాయింపు
9. విప్లవాత్మక భూసంస్కరణలను అమలు చేయటం
10. మరమగ్గంలో చేసిన వస్త్రే విధానం నుండి నాటు పడవల వారికి రక్షణ, చిన్న మత్స్య పారిశ్రామికులకు రుణ సౌకర్యం, ఎక్సయిజు సుంకంలో రాయితీలు.
11. యాజమాన్యాలలో కార్మికుల భాగస్వామ్యం. సామాజిక యాజమాన్య విధానం, కార్మిక వ్యతిరేక చట్టాల రద్దుకు సమగ్ర చర్యలు.
12. బహుళ జాతి సంస్థలు దాసోహం అయ్యే విధానాన్ని నివారించటానికి స్వావలంబనకు ప్రాముఖ్యం.
13. వికేంద్రీకరణ గ్రామీణ ఉపాధి, కల్పన నిమిత్తం లక్ష్యం, కుటీర పరిశ్రమలకు ప్రోత్సాహం.
14. అందరికీ ఉపాధి కల్పించే పథకరచన.
15. ప్రమాదాల్లో మరణం, ధరల పెరుగుదల నివారణకు సర్దుతకాల వ్యవధిలో సమగ్ర చర్యలు.
16. దారిద్ర్యం, అర్థిక ప్రాంతీయ అసమానతలు నిర్మూలనకు సమర్థవంతమైన చర్యలు, ఆర్థిక శక్తిని సామ్యవాద సమాజ పురోగతికి వినియోగించటం.
17. అన్ని స్థాయిలలో అవినీతిని నిర్మూలించి, సమాంతర వ్యవస్థగా కొనసాగుతున్న సమాంతర వ్యవస్థను అణచివేయటం.
18. పన్నుల చట్టాలు యంత్రాంగ విధానాల సరళీకరణ.
19. వరదలు, అనావృష్టి, యితర ప్రకృతివైపరీత్యాల నివారణకు స్వల్ప కాలిక దీర్ఘకాలిక చర్యలు.
20. నిరక్షరాస్యతా నిర్మూలన. నిర్ణీత కాల వ్యవధిలో దారిద్ర్యరేఖ దిగువన వున్న వారిని ఎగువకు లేపుకు రావటం.
21. అన్నివర్గాలకు ప్రాథమికవసరాలైన నీరు, గుడ్డ, బట్టలు, పంచి పెట్టే పనిచేపట్టటం.
22. ప్రజల్లో రంగాన్ని పటిష్టం చేసి ఆర్థిక వ్యవస్థను పరిపుష్టం చేయటం, పరిశ్రమ మిగులు సాధించే విధంగా ఆ రంగ సామర్థ్యాన్ని పెంపొందించటం
23. అందరికీ ఆరోగ్య సౌకర్యం
24. అట్టడుగు స్థాయివరకూ ప్రజాస్వామ్య వికేంద్రీకరణ.
25. అంతర్రాష్ట్ర మండలికి రాజ్యాంగ అంశాలను పరిపుష్టం చేయటం.
26. రేడియో, టెలివిజన్లకు స్వతంత్ర సంస్థలు నెలకొల్పడం, రాష్ట్రాలకు రెండవ ఛానల్ మంజూరు చేయటం,
27. పాత్రికేయ స్వేచ్ఛ, ప్రజల ప్రజాస్వామ్య హక్కులు, పత్రికా స్వేచ్ఛలకు హామీ.
28. సరైన న్యాయం, న్యాయ సంస్థల ప్రతిష్ట, పేదలకు న్యాయాన్ని అందుబాటులోకి తీసుకురావటానికి న్యాయ వ్యవస్థలో మౌలిక సంస్కరణలు.
29. "పనిచేసే హక్కు"ను ప్రాథమిక హక్కుగా ప్రకటించటం,
30. కరువులు, దగాలకు నుండి ఎన్నికలను విముక్తం చేయటానికి ఎన్నికల సంస్కరణలను త్వరితంగా అమలుచేయటం.
31. రాజ్యాంగానికి చేసిన 59వ సవరణ, తరతి తపాలాచిట్లుల రద్దుకు ప్రజాభిప్రాయాన్ని సమీకరించటం.
32. సమాచార రహస్య గోపన హక్కుకు హామీ.
33. ఓటింగ్ వయస్సును 21ఏళ్ళ నుండి 18ఏళ్ళకు తగ్గించటం.
34. ఫెడరల్ వ్యవస్థకుఅనుగుణంగా కేంద్ర రాష్ట్ర సంబంధాల పునర్నిర్మాణం.
32. త్రిభాషా సూత్రం అమలు. హిందీయేతర ప్రాంతాలపై ఆ భాషను రుద్దబోమని స్వర్గీయ జవహర్‌లాల్ నెహ్రూయిచ్చిన హామీ అమలు
36. పంజాబ్ సమస్య పరిష్కారానికి తక్షణ చర్యలు
37. అస్సాం ఒప్పందం అమలుకు, విదేశీ అక్రమ ప్రవేశ దాడుల నివారణకు సమర్థవంతమైన చర్యలు
38. దేశ అవసరాలకు, ఆశయాలకు అనుగుణంగా పుండేటట్లు విద్యావిధానం వ్యవస్థల పునర్నిర్మాణం
39. చిరుధాన్యాల విధానాన్ని సమర్థవంతంగా అమలు చేయటం, యితర దేశాలతో ముఖ్యంగా పొరుగు వారితో స్నేహ సంబంధాలను పెంపొందించుకోవటం
40. శ్రీలంకలో కాల్పుల విరమణ పాటించి, సంధానాల ద్వారా పరిష్కారాన్ని సాధించటం.

ఈ 40 అంశాలతో కూడిన ముసాయిదా కార్యక్రమాన్ని ఫ్రంట్ భాగస్వామ్య పక్షాల పరిశీలన నిమిత్తం సమర్పించారు.

వాహనాల పన్ను తగ్గి విధింపు విచారకరం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జూలై 20:

ద్విచక్ర మోటారు వాహనాలపై ప్రభుత్వం తిరిగి పన్ను విధించడం విచారకరమని మాజీమంత్రి శ్రీజి. వెంకటస్వామి అన్నారు.

అనుత్పాదక పథకాలకు ముఖ్యమంత్రి కోట్లాది రూపాయలు ఖర్చు చేసి రాష్ట్ర ఖజానా ఖాళీ చేయించి, తాను ఇచ్చిన వాగ్దానానికి భంగకరంగా తిరిగి ద్విచక్రవాహనాలపై పన్ను చేయడం శోచనీయమని శ్రీవెంకటస్వామి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

తాను చేసేది చేసేస్తూ, కేంద్ర ప్రభుత్వం డీజిల్‌ధర పెంచినందువల్ల మాన్యుడిపై అధిక భారం పడుతుందని ముఖ్యమంత్రి విమర్శించడం హాస్యాస్పదమని ఆయన అన్నారు.

చేనేత సంఘాలలో బోగస్ సభ్యుల ఏరివేత

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 20:

చేనేత సహకార సంఘాలలో బోగస్ సభ్యులను ఏరివేసేందుకు అనువుగా సహకార చట్టాన్ని సవరిస్తూ వచ్చే శాసనసభ సమావేశాలలో బిల్లు ప్రవేశపెడతామని చేనేత, జౌళి పరిశ్రమల శాఖామంత్రి శ్రీ కె. రామచంద్రరాజు తెలిపారు.

రాష్ట్రంలో చేనేత కార్మికులు ఎంత మంది ఉన్నారో, మగ్గాలు ఎన్నిఉన్నాయో వారి ఆర్థిక స్థితిగతులు, మగ్గాలులేకుండా సహకార సంఘాలలోబోగస్ సభ్యత్వం గలవారు మొదలైన అంశాలపై గణాంక వివరాల సేకరణను ఆగస్టులో ప్రారంభించామనీ, వారంరోజుల్లో తదనివేదిక సిద్ధంకాగలదని మంత్రిచెప్పారు.

బోగస్ సభ్యులను సొసైటీల నుండి తొలగించి, అసొసైటీలు సక్రమంగా పని చేసేందుకు సహకార చట్టానికి అవసరమైన సవరణలు చేస్తూ వచ్చే శాసనసభ సమావేశాలలో బిల్లు ప్రతిపాదిస్తామని శ్రీ రామచంద్రరాజు బుధవారం సచివాలయంలో పత్రికల వారికి చెప్పారు.

తమ ప్రభుత్వం మగ్గాలు ఉన్న వారందరికీ సొసైటీల పరిధిలోకి రావడానికి కృషి చేస్తోందని ఆయన చెప్పారు.

చేనేత సహకార సంఘాలలో లేకుండా మగ్గాలు గల వారికి మగ్గాలు అధునీకరణ చేసుకోవడానికి ప్రభుత్వం 3-4వేల రూపాయలు రుణాలు ఇవ్వాలని నిర్ణయించినట్లు శ్రీ రాజు చెప్పారు.

రాష్ట్ర టెక్స్‌టైల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ 11 జిల్లాలలో 33 ఉత్పత్తి కేంద్రాలను నెలకొల్పిందనీ, సహకార సంఘాలలో లేకుండా మగ్గాలు ఉన్న చేనేత పనివారికి పని కల్పించేందుకు మిగతా జిల్లాలలో మరికొన్ని ఉత్పత్తి కేంద్రాలను నెలకొల్పుతామని ఆయన చెప్పారు.

అపోక్కా వస్త్రాలు ఉత్పత్తిని ఈ ఏడాది రు. 90 కోట్ల మేరకు చేయాలని నిర్ణయించినట్లు శ్రీరాజు చెప్పారు. అపోక్కా వస్త్రాల అమ్మకాలను పెంచడానికి రాష్ట్రంలోని ప్రధాన పట్టణాలలో ఆగస్టు నుండి ప్రదర్శనలు ఏర్పాటు చేసి రిబేటు ఇచ్చి అమ్మబోతున్నామన్నారు. 1983-84లో అపోక్కా అమ్మకాలు రు. 18 కోట్లు ఉండగా ఇప్పుడు రు. 60 కోట్లకు పెరిగాయన్నారు.

అపోక్కావస్త్రాలను బాగా అమ్మిన సిబ్బందికి ప్రమోషన్లు, ఇతర ప్రోత్సాహకాలు ఇవ్వాలని నిర్ణయించినట్లు మంత్రి తెలిపారు.

గత ఏడాది 40లక్షల జతల జనతా వస్త్రాలు అమ్మకం జరిగాయనీ ఈ ఏడాది 60లక్షల జతల వస్త్రాలు ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా నిర్ణయించామని ఆయన చెప్పారు.

దోపిడి కేసులో శ్రీలంక పౌరుల అరెస్టు

మద్రాసు, జూలై 20:

మా మంగళంలో ఇటీవల బ్యాంకు దోపిడికి పాల్పడ్డారన్న ఆరోపణపై ఇద్దరు శ్రీలంక పౌరులను దక్షిణ అర్కాట్ జిల్లాలో జాతీయ భద్రతాచట్టం (నాసా) క్రింద అరెస్టు చేశారు. జిల్లా కలెక్టర్ ఉత్తర్వుల మేరకు ఈ అరెస్టు జరిగాయి.

ఈ దోపిడికి సంబంధించి ఇప్పటికి 10 మందిని 'నాసా' క్రింద నిర్బంధించారని పోలీసులు ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ ఏడాది మార్చి 29న మా మంగళంలోని ఇండియన్ బ్యాంకు శాఖలో దొపిడి చేసి 24 లక్షల రూపాయల విలువగల ఆభరణాలు, డబ్బు దోచుకున్నారు. ఈ కేసులో కల్పాక్కం చర్చి అధిపతి ఎస్. మాణిక్యం ప్రధాన నిందితుడు.

భారీ వర్షాలకు గుజరాత్‌లో 51మంది మృతి

గాంధీనగర్, జూలై 20:

గత వారం రోజులుగా రాష్ట్రంలోని కొన్ని జిల్లాలలో కురుస్తున్న భారీవర్షాల కారణంగా ఇప్పటి వరకు 51 మంది మరణించారని, 687 పశువులు చనిపోయాయని రాష్ట్ర రెవిన్యూ మంత్రి శ్రీ మహిదా అసెంబ్లీ సమావేశాల్లో ప్రకటించారు.

తె.దే. విధానపరిషత్ తొలిసమావేశం నేడే

(ఆంధ్రపత్రికప్రతినిధి)

హైదరాబాద్, జూలై 20:

తెలుగుదేశం విధానపరిషత్ తొలి సమావేశం జూలై 21వ తేదీ గురువారం మధ్యాహ్నం 2 గంటలకు తెలుగు విజయం అవరణలో జరుగుతుందని పార్టీ కార్యాలయ కార్యదర్శి శ్రీ వి. భుజంగరావు తెలియజేశారు.

జాతీయ రాజకీయ పరిస్థితుల సమీక్ష తెలుగుదేశం పార్టీ అవలంభించవలసిన విధాన నిర్ణయం గురించి ఈ సమావేశంలో చర్చిస్తారు.

అలూరు బస్టాండ్ శంకుస్థాపన

ఆదోని జూలై 20:

నీటి పారుదల మంత్రి శ్రీ కె.ఇ. కృష్ణమూర్తి పదిహేడవ తేదీ సాయంత్రం కర్నూలు జిల్లాలో అలూరు యందు ఎ.పి.ఎస్.ఆర్.టి.సి బస్సు స్టేషన్‌కు శంకుస్థాపన చేశారు. నాలుగున్నర ఎకరాలలో నిర్మించనున్న స్టేషన్‌కు పది లక్షలు ఖర్చు అవుతుందని అంచనా. కర్నూలు ఆర్.టి.సి డివిజనల్ మేనేజర్ శ్రీ ఎ.ఎస్.రావు మాట్లాడుతూ అలూరు ద్వారా నలభైబస్సులు రాకపోకలు సాగిస్తున్నాయని అన్నారు. కర్నూలు జిల్లాలోపడకొండుఆధునికబస్సుస్టేషన్స్ నిర్మించామని దోన్ ఎమ్మిగనూరు బస్సు స్టేషన్స్ పని దురుతుగా సాగుతున్నదని అన్నారు. మంత్రి కృష్ణమూర్తి కారం చేడులోజిల్లా పరిషత్ హైస్కూల్ భవనంకు ఒకంకెడబ్లైవేలతో నిర్మించిన అదనపు క్లాస్ రూమ్స్‌కు ప్రారంభోత్సవం చేశారు. మునిసిపల్ పరిపాలనమంత్రి శ్రీ బి.వి.మోహన్‌రెడ్డి అలూరులో నాలుగులక్షల నలభైవేలతో నిర్మించనున్న ఇరవైపడకల ఆస్పత్రికి శంకుస్థాపనచేశారు. చక్కెరపరిశ్రమమంత్రి మహ్మద్‌పరూక్ అలూరులో ఎన్.జి.ఓ హోమ్‌కు శంకుస్థాపన చేశారు.

(న.నా)

సిమోల్, జూలై 20:

1950-53ప్రాంతంలో కొరియా యుద్ధం సందర్భంగా ఉత్తరకొరియాకు పంపబడిన 120మంది కొరియా రక్షణదళ సభ్యులపై దక్షిణకొరియా విధించిన నిషేధాన్ని తొలగించారు.

సభలు-సమావేశాలు

తెలుగు లలిత కళాతోరణం

సా॥ 7-00 'పెద్దకొడుకు' (శోభన్ బాబు, కాంచన)

శంకరమఠం-సల్లకుంట

భక్త హనుమాన్ జీవితచరిత్ర

శ్రీ బుర్రా రాధాకృష్ణమూర్తి.

అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ శ్రీ కృష్ణారావు నెహ్రూ జూలాజికల్ పార్క్‌లో సఫారీపార్క్‌ల నిమిత్తం రు. 5 లక్షల చెక్కును అటవీశాఖ మంత్రి శ్రీ గాలి ముద్దుకృష్ణమనాయుడికి సమర్పిస్తున్న దృశ్యం.

ఆగస్టు 2న ఉధంపూర్ ర్యాలీ

న్యూఢిల్లీ, జూలై 20

ఉధంపూర్ ఉపఎన్నికలో అధికారంలోఉన్న నేషనల్ కాన్ఫరెన్స్, కాంగ్రెస్(ఐ) కూటమి రిగ్గింగ్‌కు పాల్పడినందుకు నిరసనగా ప్రముఖ ప్రతిపక్షనాయకులు శ్రీ వి.పి. సింగ్ శ్రీ దేవీలాల్ తదితరులతో ఊరేగింపు నిర్వహిస్తున్నట్లు పాంథర్స్‌పార్టీ అధ్యక్షుడు శ్రీ భీంసింగ్ ప్రకటించారు.

ఈ ఎన్నికలలో అక్రమాలకు నిరసనగా నిరాహారదీక్ష పూని విరమించిన శ్రీభీంసింగ్, బి. జె. పి. నాయకుడు శ్రీవాజ్‌పేయితో సహా ప్రముఖ నాయకులు యీ ర్యాలీలో పాల్గొంటారని తెలిపారు. మొత్తం ఉధంపూర్ నియోజక వర్గంలో తిరిగి ఎన్నిక జరిపిందాలనే డిమాండ్‌కు సుస్పష్టంగా ప్రజాభిప్రాయాన్ని సేకరించటమే యీ ర్యాలీ ఉద్దేశమని ఆయన అన్నారు. పార్లమెంటు వర్షాకాల సమావేశాలు ప్రారంభం కానున్న 27వ తేదీన ప్రతిపక్షాలు ఎలాటి ర్యాలీని నిర్వహించవనీ కూడా ఆయన చెప్పారు.

ఈ ర్యాలీని నిర్వహించటమే కాకుండా ప్రతిపక్ష నాయకులు రాష్ట్రపతిని కలిసి పరిస్థితులు వివరిస్తారని కూడా ఆయన చెప్పారు.

'హెరాయిన్' పట్టివేత

అమృత్‌సర్, జూలై 20

గతరాత్రి భారత్-పాకిస్తాన్ సరిహద్దుల నుండి దొంగచాటుగా మనదేశంలోకి ప్రవేశిస్తున్న ఇద్దరు స్మగ్లర్లను సరిహద్దు భద్రతాదళాలు నిర్బంధించారనుండి రు. 50లక్షల విలువచేసే 10కిలోల 'హెరాయిన్' అనే మాదక ద్రవ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు.

ఆగస్టు నుండి సాగర్‌వద్ద మందుల ఉత్పత్తి ప్రారంభం

హైదరాబాద్, జూలై 20:

నాగార్జునసాగర్ వద్ద నెలకొల్పుతున్న ఆంధ్రప్రదేశ్ మందుల ఉత్పత్తి కర్మాగారం వచ్చే నెలలో ఉత్పత్తిని ప్రారంభిస్తుందని రాష్ట్రవైద్య, ఆరోగ్య శాఖల మంత్రి డాక్టర్ డి. వెంకటేశ్వరరావు చెప్పారు.

ప్రజాపార్టీయుడు, రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధి సంస్థ ఈ కర్మాగారాన్నిసంయుక్తంగానెలకొల్పుతున్నాయి. ఈ కర్మాగారంలో తయారైన మందులు ప్రభుత్వ ఆసుపత్రులకు సరఫరా అవుతాయి.

శ్రీ వెంకటేశ్వరరావు బుధవారం సచివాలయంలో పత్రికల వారితోమాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో మందులులేవన్న ఆరోపణలను ఖండించారు. 'విటామిన్స్ బిళ్ళలు' టానిక్‌లు ఇవ్వవద్దని ఆదేశాలు ఇచ్చామనీ, అత్యవసరమైన30రకాలమందులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా సమకూర్చే చేస్తున్నామనీ, ఇచ్చే మందుల వివరాలను ఆ కేంద్రాలలో బోర్డుద్వారా తెలపాలని ఆదేశించామని ఆయన చెప్పారు.

గతంలో 415 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఉండగా, ఇటీవల మరో 700కేంద్రాలు తెరిచామని ఆయన చెప్పారు.

ఉస్మానియా ఆసుపత్రి నిధులను నిజాం వైద్య సంస్థకు మళ్ళించారన్న ఆరోపణను మంత్రి ఖండించారు.

రాష్ట్రంలో మెదడువాపు వ్యాధి తీవ్రత తగ్గినట్లు ఆయన చెప్పారు.

రంగాను జైలుమార్చరట

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

గుంటూరు, జూలై 20:

విజయవాడ నియోజకవర్గం శాసన సభ్యుడు శ్రీ వంగవీటి మోహన్‌రంగా రావు పోలీసులపై మరొకసారి విజయం సాధించాడు.

దేవినేని మురళి హత్య కేసులో నిందితుడుగా ఉన్న శ్రీ రంగారావును విజయవాడ నుండి వేరే జైలుకు తరలించాలని దాఖలు చేసిన పిటిషన్‌ను జిల్లా జైలు సూపరింటెండెంట్ శ్రీ రామకృష్ణ బుధవారం ఇక్కడ జిల్లా సెషన్స్ కోర్టులో ఉపసంహరించుకున్నాడు.

జైలు మార్చాలని జైలు సూపరింటెండెంట్ పిటిషన్ దాఖలు చేయగా రంగాకు ప్రాణహాని జరుగుతుందేమోనని వేరే జైలుకు మార్చరాదని రంగా తరపు న్యాయవాదులు శ్రీ కర్రా నరసింహారావు, శ్రీ నీలం రామమోహన్ రావులు దాఖలు చేసిన పిటిషన్ బుధవారం విచారణకు వచ్చింది.

అయితే పూర్తిగాని విధంగా జైలు సూపరింటెండెంట్ తరపున ఎ. పి.పి. శ్రీ కొడాలి సీతారామయ్య కోర్టుప్రారంభం కాగానే మెమో దాఖలు చేశారు.

విజయవాడ పోలీస్ జైలు ప్రాంగణంలో గట్టిబందోబస్తు పెట్టినందున శ్రీ రంగాను వేరే జైలుకు తరలించవలసిన పనిలేదని ఆయన పేర్కొన్నారు. దీనివల్ల రంగాతరపున న్యాయవాదులు పెట్టుకున్న పిటిషన్ అవసరం తీరిపోయిందని తెలుపుతూ, దానిని డిస్మిస్ చేశారు.

బుధవారం ఉదయానికల్లా కోర్టు ఆవరణ క్రిక్కిరిసి పోయింది. రంగా అభిమానులు పెద్దసంఖ్యలో కోర్టుకు హాజరయ్యారు.

స్థానిక శాసన సభ్యుడు శ్రీ చదలవాడ జయరాంబాబు, నగర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ కన్నా లక్ష్మీనారాయణ, కౌన్సిలర్ శ్రీ చెన్నుపాటి రామమోహన్‌రావు, శ్రీ జి. నరసింహారావు, న్యాయవాది శ్రీ హరనాథ్‌బాబు, శ్రీ ఎస్. గుల రమణ, విజయవాడ న్యాయవాదులు పలువురు హాజరయిన వారిలో ఉన్నారు. రంగా జైలో పిటిషన్‌ను బుధవారం దాఖలు చేయలేదు.

ఎన్టీఆర్ గ్లామర్ తగ్గిందా?

బందరు, జూలై 20: ముఖ్యమంత్రి శ్రీ రామారావు ఈనెల 16న కృష్ణాజిల్లాలోని తల్లపల్లి, మచిలీపట్నం పర్యటించినా ప్రజలు ఏమంత ఆసక్తి చూపలేదు. తల్లపల్లి సభకు 400 మందే హాజరైనారని తెలిసింది. మచిలీపట్నం సభకుకూడా 5మంది 6 వేలమందే వచ్చారు. ప్రారంభంలో బారికాడ్లలో జనాలే లేరు. దానికి కారణం వర్షం.

హాజరైన 5,లేక6వేల జనాభాలో పోలీసు బలగాలు, పార్టీకార్యకర్తలు, శాసనసభ్యులు శ్రీ వడ్డిరంగారావు బందు వర్గం, అభిమానులు పోగా బయట జనం 2 వేలకుమించరు.

దీనితో ఎన్.టి.ఆర్. గ్లామరు తగ్గిందనీ, ప్రజల్లో ఆసక్తికూడా తగ్గటం దీనికి కారణమంటున్నారు.

వదువుడు మంత్రులు రావటంతో ఆ మంత్రుల శాఖలకు చెందిన అధికార యంత్రాంగం, వాహనాలుకూడా పైసంఖ్యలో చేరేవుంది.

అయితే ఆరంభిన జనాలులేరనో, మరేదో కారణమో తెలియడంగాని ముఖ్యమంత్రి ఆగ్రహం తెప్పించిందని తెలుస్తోంది, లోజనంకూడా చేయకుండా వెళ్ళటంతో విర్వాహకులు నిరాశ మిగిలింది.

సభ జరిగుతుండగా కొందరు విద్యార్థులు నినాదాలతో-ప్రదర్శనలు జరపడమో పోలీసు బలగాలు అక్కడనుండి వదిగులు తీయటం, తెలుగుయువత నాయకులు విద్యార్థులకు నచ్చచెప్పి, విద్యార్థి ప్రతినిధులతో ముఖ్యమంత్రితో మాట్లాడించటం, విద్యార్థుల పక్షాన వినతిపత్రం అందచేయటంతో విద్యార్థులు శాంతించి తిరుగు ముఖం పట్టారు.

అరెస్ట్ - విడుదల

16న ముఖ్యమంత్రి ముందు నల్ల జండాల ప్రదర్శన యిస్తామని ప్రకటించిన జిల్లాయువజనకాంగ్రెసు అధ్యక్షుడు సహా 15 మధ్యాహ్నం పోలీసులుఅరెస్టు చేయటమేగాక 15 రాత్రి గాలింపు జరిపి సుమారు 50మంది యువజన కాంగ్రెసు కార్యకర్తలను అరెస్టుచేసి 16 సాయంత్రము ముఖ్యమంత్రి వెళ్ళాక వదిలివేసారు.

తమ్యూనిస్టుల కరపత్రాలు

బందరు సభలో ముఖ్యమంత్రి ఎన్.టి.ఆర్. ప్రసంగిస్తుండగానే ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు విప్లవకారుల ఆర్గనైజింగ్ కమిటీ పేరున 4 పేజీల కరపత్రాలు పంచటం జరిగింది. సాయుధ పోరును బలగాలున్న చోటున ఈ యువజనులు వీటిని భారీ సంఖ్యలో పంచటం మరో విశేషంగా అగుపించింది. (నవా)

బారత్‌తో డీ?

(1 వ పేజీ తరువాయి)

1964 అక్టోబర్‌లో చైనా తన మొట్టమొదటి అణుపరీక్షను నిర్వహించింది. ఇప్పటివరకు దాదాపు 30కి పైగా అణుపరీక్షలు నిర్వహించి తన పాటవాన్ని నిరూపిస్తోంది. మొదటిసారి 1967లో చైనా ఉదజని బాంబును తయారు చేసిన రెండుసంవత్సరాల 8 నెలలలోనే అణుబాంబును తయారు చేసి అణ్వాయుధ తయారీలో తనశీఘ్ర గతిని ప్రపంచానికి తెలియపరిచింది. ఇదే పనిని చేయడానికి రష్యాకు 4ఏళ్లు పట్టింది.

చైనా తనమొదటి అణుబాంబినీ 1966 లోనే తయారుచేసింది. ఆకీపణ వేగం 10 నుండి 11 వందల కి.మీ.లు. 13 వందల కి.మీ.వేగంతో నడిచే తన మొదటి అణువిధ్వంసక క్షిపణిని చైనా 1980 నాటికి తయారు చేసుకొంది. అటుతరువాత రెండేళ్ళకే అంటే 1982 అక్టోబర్‌లో జలాంతర్గాములను విధ్వంసమొనరించే అణు విధ్వంసక జలాంతర్గాముల తయారీ ప్రారంభించింది.



యువతిపై మానభంగ యత్నం

అలూరు, జూలై 20:

పొట్టకూటికోసం కూలీకి వెళ్ళిన యువతిపై ఒక యువకుడు మానభంగ యత్నం చేసిన సంఘటన మండల కేంద్రమైన ఆస్పత్రిలో ఇటీవల జరిగింది. ఆస్పత్రిలోని ఎస్.సి బాలుర హాస్టల్‌లో వర్కర్‌గా పనిచేస్తున్న దాకలిరుమహాదేవప్ప కూలిపనికై హాస్టల్ మరమ్మతులు వచ్చిన గొల్ల హనుమంతమ్మ (32) అనే వివాహిత యువతిపై అత్యాచారం చేయబోయాడు. హనుమంతమ్మ తన పనిలో నిమగ్నమై ఉండగా మహాదేవప్ప పాటత్తుగా వచ్చి ఆమెపై పడి మానభంగం చేయటానికి ప్రయత్నిస్తుండగా ఆమె చెర్రికేకలు విని చుట్టుపట్ల ఇళ్ళవారు మెడపులావచ్చి మహాదేవప్పను పట్టుకుని దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు.

మహాదేవప్ప యుక్త వయస్సులో ఉండటం వల్ల ఇలాంటి కూలీకి వచ్చే మహిళలపై అత్యాచారం చేయడం పరిపాటి అయిందని ఇదివరలో అతను అలూరు ప్రభుత్వ గుడుపుల పాఠశాలలో పనిచేసే వాడని పోలీసులు తెలిపారు. నిందితుడిని ఆస్పత్రి ఎస్.ఐ సురేంద్రబాబు అలూరు ముస్సిఫ్ మేజిస్ట్రేట్ కోర్టులో హాజరు పరచగా మేజిస్ట్రేట్ శ్రీ సుబ్బారావు, ముద్దాయినిరిమాండ్‌కు పంపారు.

కరెంటు తీగల దొంగకు 6నెలల జైలుశిక్ష

అలూరు, జూలై 20:

కర్నూలుజిల్లా బస్సగిరి పోలీస్ స్టేషన్ పరిధిలోని పంటన్ హాలు గ్రామంలో అనంతపురం జిల్లా హిందూపురంకు చెందిన సత్తార్ అనునతడు గత ఏడాది నవంబరులో పదివేలు బరీదుచేసే కరెంట్ తీగలు దొంగలించిన నేరానికి ముద్దాయిని అలూరు మున్సిఫ్‌కోర్టులో హాజరుపరచగా మెజిస్ట్రేట్ అతనికి 6నెలలపాటు కఠినశిక్ష విధించారని ఎస్.ఐ. నరసింహం తెలిపారు బయినహాలు గ్రామంలోని ఒక కోట వద్దగల కరెంట్ తీగను సత్తార్ దొంగలించగా అతనిని అరెస్టు చేశామని ఎస్.ఐ. తెలిపారు. (కం)

బాకారంలో కొత్తగా ఏర్పాటుచేసిన ఆంధ్రా బాంకు బ్రాంచికి బాంకు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీ ఎ. టి. అకోల్కర్ ప్రారంభోత్సవంచేస్తున్న దృశ్యం. (ఎడమనుంచి) బ్రాంచి మేనేజర్ శ్రీ సి. ఎల్. ఎన్. మూర్తి, రీజినల్ మేనేజర్ శ్రీ కె. ఎల్. ఎన్. రాజు

రాష్ట్రాలజీతాలతో కేంద్రానికిసంబంధంలేదు

న్యూఢిల్లీ, జూలై 20:

రాష్ట్రప్రభుత్వ ఉద్యోగులకు కేంద్ర ఉద్యోగులతో సమానంగా వేతనాలు యివ్వటానికి వీలుగా రాష్ట్రాలకు ఎలాటి ఆర్థికసహాయం అందించే ప్రసక్తిలేదని కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ ఎస్.బి. చవాన్ స్పష్టంచేశారు.

రాష్ట్ర ఉద్యోగుల వేతనాల వ్యవహారంలో కేంద్రం జోక్యం చేసుకోవటానికి వీలులేదని, తమ ఉద్యోగులకు కేంద్ర ఉద్యోగుల వేతనాల్ని చెల్లించాలా వద్దా అనే సంగతిని రాష్ట్రప్రభుత్వాలే నిర్ణయించుకోవాలని శ్రీ చవాన్ అన్నారు.

దయపథకాలు అనుకూలంగా పుండటం వల్ల జారీయోత్పత్తులపై పెరుగుదల సాధ్యంకాగలదని కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ ఎస్.బి.చవాన్ అభిప్రాయం వ్యక్తం చేశారు.

ఆర్థికోత్పత్తిపెరుగుదలయితేతప్ప 8శాతానికి చేరగలదని ఆయనఅన్నారు. ప్రైస్ స్టేబిలైజేషన్ బ్యూరో నిర్వహిస్తున్న మూడురోజుల అర్థికసహసంబంధ సంప్రదింపుల సదస్సును ప్రారంభిస్తూ ఆయన పైవిధంగా తెలిపారు. అలాగే పారిశ్రామికాభివృద్ధి కూడా 8శాతం వుండగలదని ఆయన అన్నారు.

ఎనిమిదవ ప్రణాళికలో వ్యవసాయానికి అధిక ప్రాముఖ్యం యిస్తామని ఆయన చెప్పారు. వస్తువుల సరఫరాలో యిబ్బందులను తొలగించటం వల్ల ద్రవ్యోల్బణం తగ్గిందని ఆయన అన్నారు. 1988-89 మొదటి మూడు మాసాలలో ధరలు పెరుగుదల 2శాతానికే పరిమితమైందని ఆయన అన్నారు.

వాణిజ్యరంగంలో గత రెండేళ్లుగా సాధిస్తున్న అభివృద్ధి కొనసాగగలదని శ్రీ చవాన్ అన్నారు. ప్రస్తుత బడ్జెట్‌లోనూ, మూడేళ్ళ ఎగుమతిదిగుమతి విధానంలోనూ కల్పించిన ప్రోత్సాహకాలవల్ల యీ పురోగతి సాధ్యమైందని ఆయన చెప్పారు.

ఆహారధాన్యాల ఉత్పత్తి పెరుగుదల యీసారి 8శాతానికి చేరగలదని ఆయన

దేవాలయాల విముక్తికి సన్యాసుల రంగప్రవేశం

కొచ్చిన్, జూలై 20 : కేరళలోని దేవాలయాలు ప్రభుత్వం, రాజకీయ పక్షాలు, నాస్తికుల గుప్పిట నుండి విముక్తం చేయటానికి మూడువేలమంది సాగుతున్న ఉద్యమం సన్యాసుల రంగప్రవేశంతో కొత్త పుంతలు తొక్కుతుంది.

భారతీయ జనతా పార్టీ, మినహా అనేక రాజకీయ పక్షాలు ఉద్యమానికి సన్యాసులు నాయకత్వం వహించి పీఠిసపడటం దౌర్భాగ్యకరమని విమర్శించాయి. అయితే "నాస్తికులు, అవిశ్వాసులు, రాజకీయ నాయకుల దాడినుండి హిందూమతాన్ని కాపాడు కోవటమే మా పవిత్ర దర్శనం" అని సన్యాసులు అన్నారు.

గురువాయూరు దేవస్థానం సంఘంలో నాస్తికులను కేరళలో అతికీలకం చేలాయిస్తున్న వామ పక్ష ప్రజాస్వామ్య ఫ్రంట్ ప్రభుత్వం నియమించటంతో యీ ఉద్యమం చెలరేగింది. అయితే ఆలయాలపై ప్రభుత్వ అజమాయిషీ, పాలనా విధానం కూడా చర్చనీయాంశాలయ్యాయి. కేరళలో అనేక ప్రముఖ ఆలయాలు కాక ప్రభుత్వ అధీనంలో 3700 ఆలయాలైగా ఆలయాలున్నాయి.

స్వాతంత్ర్య సముపార్జన తరువాత "తిరువాన్కూర్ - కొచ్చిన్ మత, ధార్మిక సంస్థల చట్టం - 1951" క్రింద తిరువాన్కూర్ దేవాలయాలకు, కొచ్చిన్ దేవాలయాలకు రెండు బోర్డులు నెలకొల్పాడు.

తిరువాన్కూర్ ఆలయాలబోర్డు అధీనంలో 1200 ఆలయాలు, కొచ్చిన్ బోర్డు పరిధిలో 400ఆలయాలు, మలబార్ ప్రాంతంలో 2100ఆలయాలున్నాయి.

కొన్ని ప్రత్యేక ఆలయాలు గురువాయూర్ ఆలయం, అవిరుమ్పుర కూడల్ మాణిక్యం ఆలయం ఎడమన బోర్డుల ఆధీనంలో వుండేవి. ఈ ఆలయాల పరిపాలనలో సమస్యలు ప్రభుత్వమే నియమిస్తుంది. కొన్నిసార్లు, తిరువాన్కూర్ అలయ సమితి అధ్యక్షులు రాష్ట్ర అసెంబ్లీ, పార్లమెంటు సభ్యులు ఎన్నికయినవారు హిందూ సభ్యులు ఎన్నికయినవారు

హిందూ ఆలయాలపై ప్రభుత్వ ఆజమాయిషీ రోజురోజుకు బాలాలంగా దీనిపట్ల విమర్శలున్నాయి. 1983లో తిరువాన్కూర్ ఆలయబోర్డు న్యాయాధికారి శ్రీ రంగయ్య నాయర్ అధ్యక్షతన ఒక కమిటీని నియమించి యీ విషయాన్ని పరిశీలించవలసిందిగా ప్రభుత్వం కోరింది.

రాష్ట్రంలోని ఆలయాలు అన్నిటినీ ఒకే దేవస్థానపాలనా వ్యవస్థ క్రిందికి తీసుకురావాలని, భక్తులు సన్యాసులే సభ్యులతో మండల సమితులు నియమించి పాలన చేయాలని యీ కమిటీ సిఫారసు చేసింది.

ఎంతో హర్షణీయమైన ఆలోచనలు అమలులోకి రావలసిన కాలమిది.

ఇదిలా వుండగా గురువాయూర్ దేవస్థాన బోర్డు సభ్యులు 29న సమావేశాన్ని అవలంబించిన ఒక వ్యక్తిని నియమించటంలో ప్రభుత్వ ఉద్యోగం ప్రారంభమైంది. చివరకు ఆ సభ్యుడు రాజీనామా చేశాడు.

ఈ సేవధ్యంలో ఎర్రటి 7వ బోర్డును ఏర్పాటు చేస్తామని కొచ్చిన్‌లో మరాధిపతులు, సన్యాసులు, వివిధ హిందూ సంస్థల సమావేశం జరిగింది. దీనిని స్వామి చిన్మయానంద ప్రారంభించారు. స్వామి సత్యానంద సరస్వతి అధ్యక్షత వహించిన యీ సమావేశంలో "ఆలయాలు భక్తులకే చెందినవి" అని ప్రకటించి ఉద్యమ నిర్వహణకు ఒక సారథ్య సంఘాన్ని ఎన్నుకున్నారు.

ఉద్యమం రాబోయే రోజుల్లో ప్రజాభిప్రాయ సేకరణ, రెండవ దశలో 25లక్షల మంది భక్తుల సంతకాలతో గవర్నర్‌కు వినతి పత్ర సమర్పణ జరిగాయి.

జూన్ 30న జరిగిన రెండవ దశ ఉద్యమంలో బాబ్‌రీమసీద్ పేరుతో అయోధ్య యాత్రకు సన్యాసులు నాయకత్వం వహించారు.

ఈనెల 15న కేరళ నలుమూలల నుండి వచ్చే భక్తులు గురువయూర్‌లో సామూహిక నిరాహార దీక్షలు సాగించటంతో ఉద్యమం మూడవదశ ప్రారంభం అవుతుంది. ప్రతి జిల్లాలో సన్యాసుల నాయకత్వంలో "జ్యోతిప్రయాణ" పాద యాత్రలు కూడ నిర్వహిస్తారు.

రాజకీయ ఉద్దేశాలు

ఈ ఉద్యమం రాజకీయ ఉద్దేశాలతో కూడినదని కేరళ వామపక్ష ప్రభుత్వం ఆరోపించింది. తమ ప్రభుత్వాన్ని కూలద్రోయటానికి యిది మరో ప్రయత్నమని కూడా ప్రభుత్వం విమర్శించింది ఆలయాల నిర్వహణకు సమాంతర దేవస్థానం ఏర్పాటు చేస్తామని సన్యాసులు ప్రకటించటం చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోవటానికి హిందూ మత తత్వవాదులు చేస్తున్న యత్నంగా వామపక్షాలు అభివర్ణించాయి.

ఆలయబోర్డులు చట్టప్రకారం నిర్వహిస్తున్నందున సన్యాసులతో సహా ఎవరైనా సరే దానిని తిరస్కరించటం అసమంజసమని సి.పి.ఎం ప్రధాన కార్యదర్శి శ్రీ ఇ.ఎం.ఎస్ నంబూద్రిపాడ్ అన్నాడు.

కేరళ ప్రదేశ్ కాంగ్రెస్(ఐ) అధ్యక్షుడు శ్రీ ఎ. కె. ఆంటోనీ కూడా "సన్యాసులు, వివిధులు, యితర మత నాయకులు రోడ్డున పడి ఉద్యమాలు నిర్వహించటం తప్పు" అని తీర్పు నిచ్చారు. అలాగే రాష్ట్ర జనతా అధ్యక్షుడు శ్రీ అలెంగిల్ శ్రీధరన్, కె.పి.సి.సి.ఎస్ అధ్యక్షుడు శ్రీ ఎస్.వరదరాజన్ సి.పి.ఐ రాష్ట్ర కార్యదర్శి శ్రీ పి. కె. వాసుదేవన్ నాయర్ కూడా సన్యాసులను విమర్శించారు.

అయితే "అవిశ్వాసులు, నాస్తికులు ఆలయాల నిర్వహణకు అడ్డులని చట్టం నిర్దేశిస్తే ఆ చట్టాన్ని మార్చేయాలి. అలయం పట్ల విశ్వాసం పాటించని హక్కు రెండూ విభిన్న విషయాలు. ప్రజాస్వామ్యంలో సన్యాసులతో సహా పౌరులందరికీ తమ అభిప్రాయాన్ని వ్యక్తంచేసే, తదనుగుణంగా వ్యవహరించే హక్కువుంది" అని బి.జె.పి. రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ కె. రామన్‌పిళ్లై అన్నారు.

ఈ ఉద్యమానికి స్వామి వేదానంద సరస్వతి, స్వామి విజయానంద స్వామి సత్యానంద సరస్వతి, స్వామి రామానంద సరస్వతి. నాయకత్వం వహిస్తుండగా విశ్వ హిందూ పరిషత్, కేరళ, అలయ పరిరక్షణసమితి ప్రముఖ పాత్ర వహిస్తున్నాయి.

భరతనాట్యంలో భావితరాల ప్రతినిధి కుమారి హరిజ

కదిరి, జూలై 20 : అనంతపురం, వాస్తవ్యురాలు కుమారి జ్యోతిలాహరిజ (23) ఇటీవల చింతకలుంటిపేటలో జరిగిన జాతీయ స్థాయి భరతనాట్య పోటీలలో ప్రథమ బహుమతి గెలుచుకొంది. కదిరిలోని అరుణోదయా మహిళా మండలి అధ్యక్షురాలు శ్రీమతి కె. పద్మావతమ్మ తమ మహిళామండలిలోని సభ్యురాండ్రకు హరిజచేత భరతనాట్యంలో శిక్షణాతరగతులు కూడా ఏర్పాటు చేశారు.

హైదరాబాదుకు చెందిన బ్రాహ్మణ కుటుంబంలో జన్మించిన కుమారి హరిజ అనంతపురంలోని శ్రీమతి సుధామూర్తి నిర్వహిస్తున్న శ్రీ నిత్య కళానిలయ్‌లో భరతనాట్యంలో శిక్షణ పొందింది. ఈ మెతండ్రిదా. కె. మేఘరాజు ప్రస్తుతం అనంతపురం జిల్లా కోళ్ళ పెంపకం కేంద్రంలో మేనేజరుగా పని చేస్తున్నారు. కర్ణాటక ప్రభుత్వం బళ్ళారిలో నిర్వహించిన జాతీయ స్థాయి కర్ణాటక సంగీత శిక్షణలో పాల్గొని ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణురాలయింది

రాష్ట్ర వ్యాప్తంగా అనేక పట్టణాలలో ప్రదర్శనలిచ్చింది.

హరిజ భరతనాట్యం, కూచిపూడి నృత్యాలలో పాటు పాటలు పాడటంలో కూడా మంచి పేర్పరి.

సిక్కింలో సగంజనాభాకు పోషకాహార లోపం

కలకత్తా, జూలై 20 : పోషకాహార లోపంవల్ల సిక్కిం జనాభాలో దాదాపు సగంమంది అనేక వ్యాధులకు గురౌతున్నట్లు తెలిసింది.

భారతీయ వైద్య పరిశోధనా సంస్థకుచెందిన పోషకాహార పరిశోధన, శిక్షణా సంస్థ నిర్వహించిన ఒక సర్వే వల్ల పైవివరం వెల్లడియింది. పోషకాహారం తీసుకోవాల్సిన అవసరం గురించి తెలియక ఎక్కువ మంది ప్రజలు పోషకాహార లేమివల్ల వచ్చే వ్యాధులకు గురి అవుతున్నారని సర్వే నిర్ధారించింది.

ప్రొఫెసర్ ఇందిరా చక్రవర్తి అధ్యక్షత్వంలోని నిపుణుల కమిటీ నిర్వహించిన ఈ సర్వేవల్ల "రాష్ట్రంలో 56-6శాతం మంది పిల్లలు పోషకాహారం తినక దంత వ్యాధులకు గురౌతున్నారని ఈ సర్వే నిర్ధారించింది.

వ్యాధులకు గురౌతున్నారని తెలిసింది. పైరాయిడ్ గ్రంధి వ్యాకోచంవల్ల వచ్చే 'గోయిట్రే'వ్యాధి పోషకాహారం తీసుకోనందువల్ల ఎక్కువగావ్యాపించి. రాష్ట్రంలోని 56-6శాతం మంది ప్రజలకు ఇబ్బందులుకల్గిస్తున్నదని తెలిసింది.

పోషకాహారం, ఖనిజాలు వుండే పదార్థాలు తిననందున ఎక్కువగా 'గొయిట్రో' వ్యాపిస్తోందని నిపుణుల సర్వే వివరించింది.

పురుగులవల్ల సంక్రమించే వ్యాధులు ఎక్కువగా పోషకాహార లోపంవల్లనే వస్తున్నాయని వారు చెప్పారు. సిక్కింలోని ఉత్తర, దక్షిణ ప్రాంతాలలో వున్న జిల్లాల్లో 10శాతం మంది పిల్లలు పోషకాహారం తినక దంత వ్యాధులకు గురౌతున్నారని ఈ సర్వే నిర్ధారించింది.

రాజకీయ రంగంలో భిండ్రన్ కొడుకు ఇస్సార్

చండీఘర్, జూలై 20 : పంజాబ్ రాజకీయాల గురించి తెలిసిన వారు భిండ్రన్‌వాలా పేరు వినకుండా వుండరు. సిక్కులలో వేర్పాటువాదం సృష్టించడం ద్వారా దేశాన్ని భయభ్రాంతం చేసిన కరుడుగట్టిన తీవ్రవాది అతడు. అతని మరణానంతరం పంజాబ్‌లో అంతటి భయోత్పాతాన్ని సృష్టించిన వారెవరూ లేరనే చెప్పాలి.

అయితే ఇప్పుడు భిండ్రన్‌వాలా పెద్దకుమారుడు ఇస్సార్‌సింగ్ పంజాబ్ రాజకీయాల్లోకి అడుగుపెట్టడం ద్వారా సంచలనం కలిగిస్తున్నాడు. ఇంతకీ అతని వయస్సు ఎంతని ప్రశ్నిస్తే కేవలం 15సంవత్సరాలు మాత్రమే. పదవతరగతి పాసయి 11వ క్లాసులో చేరాడంటే. రాజకీయాల్లో అడుగుపెట్టిన మొదటి క్షణం వార్తాపత్రికలపై ధ్వజమెత్తాడాతడు. భిండ్రన్‌వాలా కేవలం ప్రభుత్వం, అకాలీ నాయకులపై విరుచుకుపడుతుండేవాడు. కానీ ఇస్సార్ సింగ్ జలంధర్ నుండి వెలువడే "అకాలీ పత్రిక" అనే వార్తా పత్రికలో తనతాత అయిన బాబా జోగీందర్‌సింగ్‌కు వ్యతిరేకంగా వార్తలు వ్రాశారంటూ ఆ పత్రికా విలేకరులను బెదిరిస్తూ ఒక పత్రికా ప్రకటన జారీ చేశాడు.

గురుముఖి లిపిలో జారీ చేసిన ఆ పత్రికా ప్రకటనలో పత్రికల వారికి కొన్ని ప్రశ్నలువేస్తూ తన తాతా బాబా జోగీందర్ సింగ్‌ను ఫరీద్‌కోట్ జిల్లా రోడేలో ప్రభుత్వంఇటీవల గృహ నిర్బంధంలో వుంచినపుడు ఏ పత్రికా దీన్ని ఖండిస్తూ ఎందుకు రాయలేదు.

"మనుషుల సంగతి వదిలేయండి. కనీసం పశు పక్ష్యాదులు కూడా మా ఇంటి వైపు రానీయకుండా ప్రభుత్వం కట్టుదిట్టం చేసిందంటే రాజ్యాలను ఏ పత్రికా ఎందుకు ఖండించలేదు: మా కుటుంబ సభ్యులను నిర్బంధించి వేధిస్తున్నా ఎవరూ పట్టించుకోలేదు: అంటూ ఇస్సార్ సింగ్ పత్రికలను దుయ్యబట్టాడు.

'ఇక్కడ మరో విషయం గమనించాలి. ఇటీవలే ఇస్సార్ సింగ్‌ను ఫరీద్ కోట్ పోలీసులు నిర్బంధించారు. 80 శాతం మార్కులతో మెట్రిక్ పాసయిన కొద్ది దినాలలోనే ఈఅరెస్టులు జరిగాయి. తన ప్రకటనలో ప్రభుత్వాన్ని కూడా నిందిస్తూ ఇస్సార్ సింగ్ "సిక్కు పత్రికలలో విభేదాలు సృష్టించే కొంతమందిని ప్రభుత్వం కానీ సిక్కుజాతిని అణగదొక్కుతుంది' అని నిందించారు.

పత్రికలవారిని బెదిరిస్తూ ఇస్సార్ కొన్ని విషయాలపై వారిని హెచ్చరించాడు. 'పోలీసులు మా కుటుంబ సభ్యులపై నిత్యం దాడి చేస్తూవేధిస్తున్నారు. ఇది పత్రికలవారు వ్రాయాల్సిన అవసరం లేదు. మా కుటుంబసభ్యుల గూర్చి వ్రాస్తే సహించేదిలేదు'.

ఇస్సార్‌సింగ్ తనప్రకటనలో చివరిగా 'మా కుటుంబ వ్యవహారాలను పత్రికలు అలాగే వ్రాస్తూ వున్నట్లయితే తీవ్రపరిణామాలు ఎదుర్కోవల్సి వస్తుంది" అని గదమాయించాడు.

గతంలో తన తల్లి, తమ్ముడితో బిలాస్‌పూర్‌లో నివసించే ఇస్సార్ సింగ్ ఇటీవల తన తాత బాబా జోగీందర్ సింగ్ పక్షాన మకాం మార్చాడు. పంజాబ్ సిక్కు పోరాట నాయకుడు భవన్‌సింగ్ సిద్ధూ సమక్షంలో ఈ ప్రకటన విడుదలయింది.

ఎ ఐ.టి.యు.సి. ప్రకటన ఖండన

అదోని, జూలై 20 : అదోని ఇక్స్‌ప్రెస్ వర్కర్ల యూనియను ఎమ్మిగనూరు బ్రాంచి యూనియను సభ్యులు ఐ.యన్.టి.యు.సి నుండి సి.ఐ.టి.యు.సిలో 50మంది చేరినట్లు ఒకానొక దినపత్రిక (ఆంధ్రపత్రిక కాదు) లో వచ్చిన వార్తను అదోని ఇక్స్‌ప్రెస్ వర్కర్స్ యూనియన్ జనరల్ సెక్రటరీ శ్రీ జి. ఉదయభాస్కర్ ఖండించారు. తమ యూనియన్ సభ్యులు ఏ.ఐ.టి.యు.సిలో చేరారేమిటని, ఈ ప్రకటన బూటకమని, కార్యకర్తలను తప్పుదారి పట్టించేదని అలాంటి నోటీస్ ప్రకటనలిచ్చి మా సంస్థ పరువు తీయవద్దని శ్రీ ఉదయభాస్కర్ అన్నారు. (పం)

స్టన్ గ్రేలి 8మందికి గాయాలు

(ఆంధ్రపత్రిక విశేషం)

విజయవాడ, జూలై 20 : ఒక్కడక సమీపంలోని యువకులు పరుగు పోవడం వారం సాయంత్రం స్టన్‌గ్రేలి కనిపించి 8 మంది గాయపడ్డారు.

వీరు ఆక్కడ టీ దుకాణంలోవుండగా గాలిబొట్టు కిరణాలు స్టన్‌గ్రేలి పోవడంతో వందలు విరజిమ్మి వేయడంతో గాయపడ్డారు.

గాయపడిన వారిని అక్కడి వారు ఆసుపత్రికి తరలించారు. ఒక్కడ మిన్నజా తక్కిన వారంతా ఆసుపత్రిలో తీవ్రగాయాలతో బాధపడుతున్నారు.

ఇదిలా వుండగా మచిలీపట్నం దేవస్థాన బోర్డు సభ్యులు 29న సమావేశాన్ని అవలంబించిన ఒక వ్యక్తిని నియమించటంలో ప్రభుత్వ ఉద్యోగం ప్రారంభమైంది. చివరకు ఆ సభ్యుడు రాజీనామా చేశాడు.

ఈ సేవధ్యంలో ఎర్రటి 7వ బోర్డును ఏర్పాటు చేస్తామని కొచ్చిన్‌లో మరాధిపతులు, సన్యాసులు, వివిధ హిందూ సంస్థల సమావేశం జరిగింది. దీనిని స్వామి చిన్మయానంద ప్రారంభించారు. స్వామి సత్యానంద సరస్వతి అధ్యక్షత వహించిన యీ సమావేశంలో "ఆలయాలు భక్తులకే చెందినవి" అని ప్రకటించి ఉద్యమ నిర్వహణకు ఒక సారథ్య సంఘాన్ని ఎన్నుకున్నారు.

ఉద్యమం రాబోయే రోజుల్లో ప్రజాభిప్రాయ సేకరణ, రెండవ దశలో 25లక్షల మంది భక్తుల సంతకాలతో గవర్నర్‌కు వినతి పత్ర సమర్పణ జరిగాయి.

జూన్ 30న జరిగిన రెండవ దశ ఉద్యమంలో బాబ్‌రీమసీద్ పేరుతో అయోధ్య యాత్రకు సన్యాసులు నాయకత్వం వహించారు.

ఈనెల 15న కేరళ నలుమూలల నుండి వచ్చే భక్తులు గురువయూర్‌లో సామూహిక నిరాహార దీక్షలు సాగించటంతో ఉద్యమం మూడవదశ ప్రారంభం అవుతుంది. ప్రతి జిల్లాలో సన్యాసుల నాయకత్వంలో "జ్యోతిప్రయాణ" పాద యాత్రలు కూడ నిర్వహిస్తారు.

రాజకీయ ఉద్దేశాలు

ఈ ఉద్యమం రాజకీయ ఉద్దేశాలతో కూడినదని కేరళ వామపక్ష ప్రభుత్వం ఆరోపించింది. తమ ప్రభుత్వాన్ని కూలద్రోయటానికి యిది మరో ప్రయత్నమని కూడా ప్రభుత్వం విమర్శించింది ఆలయాల నిర్వహణకు సమాంతర దేవస్థానం ఏర్పాటు చేస్తామని సన్యాసులు ప్రకటించటం చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోవటానికి హిందూ మత తత్వవాదులు చేస్తున్న యత్నంగా వామపక్షాలు అభివర్ణించాయి.

అలయబోర్డులు చట్టప్రకారం నిర్వహిస్తున్నందున సన్యాసులతో సహా ఎవరైనా సరే దానిని తిరస్కరించటం అసమంజసమని సి.పి.ఎం ప్రధాన కార్యదర్శి శ్రీ ఇ.ఎం.ఎస్ నంబూద్రిపాడ్ అన్నాడు.

కేరళ ప్రదేశ్ కాంగ్రెస్(ఐ) అధ్యక్షుడు శ్రీ ఎ. కె. ఆంటోనీ కూడా "సన్యాసులు, వివిధులు, యితర మత నాయకులు రోడ్డున పడి ఉద్యమాలు నిర్వహించటం తప్పు" అని తీర్పు నిచ్చారు. అలాగే రాష్ట్ర జనతా అధ్యక్షుడు శ్రీ అలెంగిల్ శ్రీధరన్, కె.పి.సి.సి.ఎస్ అధ్యక్షుడు శ్రీ ఎస్.వరదరాజన్ సి.పి.ఐ రాష్ట్ర కార్యదర్శి శ్రీ పి. కె. వాసుదేవన్ నాయర్ కూడా సన్యాసులను విమర్శించారు.

అయితే "అవిశ్వాసులు, నాస్తికులు ఆలయాల నిర్వహణకు అడ్డులని చట్టం నిర్దేశిస్తే ఆ చట్టాన్ని మార్చేయాలి. అలయం పట్ల విశ్వాసం పాటించని హక్కు రెండూ విభిన్న విషయాలు. ప్రజాస్వామ్యంలో సన్యాసులతో సహా పౌరులందరికీ తమ అభిప్రాయాన్ని వ్యక్తంచేసే, తదనుగుణంగా వ్యవహరించే హక్కువుంది" అని బి.జె.పి. రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ కె. రామన్‌పిళ్లై అన్నారు.

ఈ ఉద్యమానికి స్వామి వేదానంద సరస్వతి, స్వామి విజయానంద స్వామి సత్యానంద సరస్వతి, స్వామి రామానంద సరస్వతి. నాయకత్వం వహిస్తుండగా విశ్వ హిందూ పరిషత్, కేరళ, అలయ పరిరక్షణసమితి ప్రముఖ పాత్ర వహిస్తున్నాయి.

కరాడేలో బ్లాక్ బెల్ట్ సెకండ్ డిగ్రీ పొందడానికిగాను మద్రాసు వెళ్ళి పరీక్షలలో పాల్గొన్న ఆం. ప్ర. ఎక్సైజ్ కైజ్ కరాటే చీఫ్ ఇన్‌స్ట్రక్టర్, బ్లాక్ బెల్ట్ ఫస్ట్ డాన్ గ్రహీత, మెజీషియన్ శ్రీ వి. ఆనందగాడ.

పదవ తరగతి పరీక్షలలో పాఠశాల ప్రథమ స్థానంలో ఉత్తీర్ణుడయిన గుత్తి పట్టణ ఎం.ఎస్. జూనియర్ కళాశాల విద్యార్థి జోసఫ్ వినయకుమార్

రాష్ట్ర పోలీస్ సేవా పతకం పొందిన దర్శవరం సర్కిల్ ఇన్స్‌పెక్టర్ శ్రీ వి. భాస్కరనాయుడు

శ్రీ ఆర్. ఎన్. గుప్తా వ. మ. రైల్వే అడిషనల్ జనరల్ మేనేజరు

ఆల్ ఇండియా సాయిసమాజ్
(రిజిస్టర్డ్)
మైలాపూర్-మద్రాస్-600004
ఫోన్: 74784

గురుపూర్ణిమ మహోత్సవం
28-7-1988 నుండి 30-7-1988 వరకు

ప్రత్యేక సహస్రనామ అర్చనలు- ఉదయం- సాయంత్రం జరుపబడును. అర్చన 1 కి రు. 25/- అర్చన చేయించువారికి దాదాప్రసాదం పెండి లాకెట్ యివ్వబడును.

28-7-1988 ఉ. 7.30 గం. భక్తి సంగీతం.

29-7-1988 ఉ. 8.00 గం. కు గురుపూజ-వ్యాసపూజ-రుద్ర జపం-ప్రత్యేక అభిషేకం. సహస్రనామ అర్చన.

సా. 7-30 గం.కు శ్రీసత్యనారాయణపూజ.

రాత్రి 8-00 గం. గురుకీర్తనం-సద్గురు గోపాలకృష్ణ భజనమండలి (జూనియర్స్) వారిచే దివ్యనామ సంకీర్తన.

30-7-1988 రాత్రి భక్తిసంగీతం.

భక్తులందరూ ప్రత్యేక సహస్రనామ అర్చనలో పాల్గొని, శ్రీసాయి బాబా కృపను, గురుదేవులు పూజ్య నరసింహ స్వామిజీ అనుగ్రహమును పొందగలరు.

STAFF SELECTION COMMISSION

SHORT NOTICE

CENTRAL SECRETARIAT OFFICIAL LANGUAGE SERVICE (SENIOR/JUNIOR HINDI TRANSLATORS) EXAMINATION, 1988

F.No. 3/4/88-P&P. Staff Selection Commission will hold on **Sunday, the 18th December, 1988,** a combined competitive examination for recruitment of Senior and Junior Hindi Translators belonging to Grade IV and V of the Central Secretatiat Official Language Service of the Government of India. The examination will be held at about 18 centres.

Pay Scale : Grade IV. (Sr. Translator) Rs. 1640-2900/-
Grade V. (Jr. Translator) Rs. 1400-2600/-

Vacancies : The approximate number of vacancies, which is subject to alternation, will be as follows:
Grade IV (Senior Translator) — 17.
Grade V (Junior Translator) — 147.

Age Limits : Not exceeding 28 years for Grade V (Junior Translator) and 30 years for Grade IV (Senior Translator) **as on 1-8-1988.**

Educational Qualifications :

(i) **For Grade V:** Master's degree of a recognised University in Hindi/English, with English/Hindi as a main subject at degree level. **OR** Master's degree of a recognised University in any subject with Hindi and English as main subjects at degree level. **OR** Masters' degree of a recognised University in any subject with Hindi/English medium, and English/ Hindi as a main subject at degree level. **OR** Master's degree in Hindi/English or in any other subject with Hindi/English medium, with English/Hindi as a main subject or as medium of examination at degree level. **OR** Bachelor's degree with Hindi and English as main subjects or either of the two as medium of examination and the other as a main subject **plus** recognised Diploma Certificate course in translation from Hindi to English and **vice-versa** or two years' experience of translation work from Hindi to English and **vice-versa** in Central/State Government offices, including Govt. of India Undertakings.

(ii) **For Grade IV :** Master's degree as specified in (i) above **plus** recognised Diploma/Certificate Course in translation from Hindi to English and **vice-versa** or **two years experience of translation work from Hindi to English and vice-versa in Central/State Government offices including Government of India Undertakings.** Candidates who have yet to appear at the degree/post graduate examination or whose result has been withheld or not declared on or before **1-8-1988** are **NOT** eligible.

NOTE : *Candidates must have acquired the above educational qualifications as on **1.8.1988.***

Fee : Rs. 28/- (Rupees twenty-eight only). No fee for Scheduled Caste, Scheduled Tribe, Ex-Servicemen and Physically Handicapped. Fee concession is **not** admissible to 'sons and daughters of Ex-Servicemen' and to persons belonging to 'backward classes'

Mode of Payment : Fee can be paid in the form of Central Recruitment Fee Stamp/IPOs/Bank Drafts.

Scheme of Examination : The examination will be as follows :—

Paper No.	Subject	Maximum Marks	Duration	Timings
I	Translation	150	2 Hours	9.30 A.M. to 11.30 A.M.
II	(a) General Hindi -75			
	(b) General English-75	150	2 Hours	12.30 P.M. to 2.30 P.M.
III	Essay & Precis Writing	150	2 Hours	3.30 P.M. to 5.30 P.M.

NOTE : *All candidates whether opting for Group IV (Senior Translators) or Group V (Junior Translators) have to appear in all the three papers mentioned above.*

Syllabus of Examination :

Paper-I Translation : The paper will contain four passages for translation, two passages for translation from Hindi into English and two passages for translation from English into Hindi.

Paper II (a) General Hindi and (b) General English : The questions will be designed to test candidates understanding of the language and correct use of words, phrases and idioms, ability to write the language correctly, precisely and effectively.

Paper III Essay & Precis Writing : The candidates will be required to write two Essays, one in English and another in Hindi, and prepare a precis of a passage given in Hindi and another precis of a passage given in English.

Centres of Examination : ALLAHABAD, BANGALORE, BHOPAL, BOMBAY, CALCUTTA, DELHI, DISPUR (GUWHATI), HYDERABAD, JAIPUR, JODHPUR, MADRAS, NAGPUR, PATIALA, PATNA, RAIPUR, RANCHI, TRIVANDRUM and UDAIPUR.

NOTE : *The Commission reserve the right to cancel any centre and ask the candidates of that centre to appear from another centre*

Submission of Applications : Applicants who satisfy all eligibility conditions should submit their applications to the concerned Regional Office of the Staff Selection Commission by **22-8-1988.** The prescribed form has been printed alongwith the detailed Notice for the examination in the issue of Employment News/Rozgar Samachar dated **23-7-1988.** Before submitting applications, candidates must read themselves carefully that they fulfill all conditions of eligibility prescribed for the examination.

Closing Date : 22-8-1988 (5-9-1988 in the case of candidates residing in Assam, Meghalaya, Arunchal Pradesh, Mizoram, Manipur, Nagaland, Tripura, Sikkim, Ladhakh Division of Jammu & Kashmir State, Lahaul and Spiti District and Pangi sub-Division of Chamba District of Himachal Pradesh, Andaman & Nicobar Islands, or Lakshadweep and for candidates residing abroad). **Applications received after closing date will NOT be entertained under any circumstances.**

NOTE : *For full details and format of application form candidates are advised to refer to the detailed Notice for this examination which is being published in the Employment News/Rozgar Samachar dated 23.7.1988.*

davp 88/247

తాజా సంచికలోని తాజాతాజా మజాలు

★ 1987 గోల్డ్‌స్టార్ బ్యాలెట్ ఫలితాలు!!

మన చలనచిత్ర వారపత్రిక సినిమా రంజని

★ నాలుగురోడ్ల కూడలిలో ఒక బోర్డును పబ్లిక్‌గా ఉరితీయడమా! మద్రాసు నగరంలో ఒక సంచలనం!!

★ చిత్ర విచిత్రంలో విలిపిహీరో నయనానందం!!

★ ఇంటికి తొందరగా రారేమిటని బాధగా వుంటుంది – ఎవర్‌రెజిలింగ్ హీరో సతీమణి అనుభూతులు!! – సినిమారంజని ప్రత్యేక ఇంటర్వ్యూ.

★ డాషింగ్ హీరో కృష్ణ, యువరత్న బాలకృష్ణ ప్రశంసలు అందుకున్న ఎవర్‌రెజిలింగ్ హీరో!!

★ వెంకటేష్‌ని నేనే పరిచయం చేద్దామనుకున్నా – దాసరి!

★ "బెజవాడబుల్లోడు" అల్లరి?! ఇంతకీ ఎవరా బెజవాడబుల్లోడు?!

★ "మ్యాచింగ్ పిచ్చి" పట్టి ఎదలేదనుకుంటే నాకేం అంటున్న ఓ టాప్ హీరో?!

★ మద్రాసు పేటి మనోరంజని – రజనీతో ఎదురుపడి రాజేంద్రప్రసాద్

★ ఆఖరిపేట అందాల్లో – బాలకృష్ణ – అందాలరాశి విజయశాంతి

★ రెండు అభిమానులమధ్య 'ఆఖరిపోరాటం' – రజనీ విజయోత్సవం!!

★ మూస్రీరాజుపై హత్యాప్రయత్నం?!

24 పేజీలు ★ వెల – రెండురూపాయిలు!!

ఎవర్‌రెజిలింగ్‌హీరో రాజేంద్రప్రసాద్ పుట్టినరోజు విశేషసంచిక యిదే!!

సినిమారంజని ఆంధ్రపత్రిక సంస్థ నుంచి మరో ఆణిముత్యం!!

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao, at the Andhra Patrika Press
Hyderabad - 29. Hyderabad Acting Editor: C. V. Rajagopal Rao,
Chief Editor : S. Radhakrishna.
Phones : 68092 68037

విషాదకరమైన వాస్తవం

—*—

ప్రపంచం నెల్సన్ మండేలాని ఆయన 70వ పుట్టినరోజు సందర్భంగా జ్ఞాపకం చేసుకుంటోంది. ఈ నల్లజాతి ఆఫ్రికా నాయకుడు 26 ఏళ్ళగా జెయిలులో మగ్గుతున్నారు. ఆయనని నిర్బంధిస్తున్న వారు దక్షిణాఫ్రికా శ్వేతజాతి దురహంకారులు. ఈ దేశంలోని వారికన్నా అయిదారు రెట్లు జనాభాకల నల్ల వారిని దారుణంగా అణిచివేస్తున్నారు. పోయిన శతాబ్దం యొక్క మొదటి సగంభాగంలో బ్రిటన్ బానిసపద్ధతిని రద్దు చేసింది. అదే శతాబ్దంయొక్క రెండవ సగంభాగంలో అమెరికా సంయుక్త రాష్ట్రాలు కూడా బానిస పద్ధతిని రద్దుచేసింది. భారతదేశంలో కూడా కొంతకాలం కింద అంటరానితనం నిషేధించబడింది. మొత్తంమీద ఈ భూగోళంమీద తెల్ల వారి ధోరణులలో కొంతమార్పు కనపడుతోంది. (అ. సం. రా.లలో నల్లజాతి వారయిన శ్రీ జెస్సె జాక్సన్ అధ్యక్షపదవికి పోటీ చెయ్యగలిగిన స్థాయికి పెరగటం ఒక విశేషమేఅనాలి.) ఒక్క దక్షిణ ఆఫ్రికాలో మాత్రం శ్వేతజాతివారు మొహమాటాలు వదులుకుని జాతి వివక్షణ విధానాన్ని అనుసరిస్తున్నారు. వారికి కొన్ని పాశ్చాత్యదేశాల మద్దతు మాత్రమే కాకుండా కొన్ని ఆఫ్రికాదేశాల బాసటకూడా లభించటం ఒక విషాదంకలిగించే వాస్తవం.

ఈమధ్య కొంతకాలంగా ద. ఆఫ్రికాలో నల్లవారి వైఖరి కొంత మారుతున్నట్టు తోస్తుంది. అయినాసరే లెక్క చెయ్యకుండా అక్కడ అధికారంలో ఉన్నవారు ఎపార్తాయిడ్ విధానాన్ని అనుసరిస్తున్నారు. నెల్సన్ మండేలాపట్ల అభిమానాన్ని తెలిపే సందేశాలు ఎన్ని వెలువడినా వీరు లెక్క చేస్తారా? దక్షిణ ఆఫ్రికాలోనే జరిగే వ్యతిరేక ప్రదర్శనలని వారు అణిచివెయ్యటానికి ఉద్యుక్తులవుతున్నారా? మాటల ద్వారా వ్యక్తంఅయ్యే సానుభూతి అవసరమే కాని దక్షిణ ఆఫ్రికా ప్రభుత్వాన్ని మెడవంచేట్లు చెయ్యాలంటే వేరే ఉపాయాలు కూడా అవసరం. జర్మనీలో నాట్జీలని బలపరచిన శ్వేతజాతి అహంకారులకి నేడు ఇస్రాయిల్‌లో అధికారంలో ఉన్నవారు తోడ్పడుతున్నారు. ఇంతకన్నా ఖేదం కలిగించే విషయం ఉండదు. ఇస్రాయిల్ తయారుచేసే ఆయుధాలని ద. ఆఫ్రికా కొనుక్కుంటోందిట. అదేవిధంగా ఇతరదేశాల ప్రభుత్వాలు సయితం వ్యాపారంద్వారా వచ్చే లాభాలకోసం దక్షిణ ఆఫ్రికా విషయంలో అన్యాయంగా ప్రవర్తించవచ్చు. దక్షిణ ఆఫ్రికాలో మంచిమార్పులు రావాలంటే తెల్లజాతి పాలకులకి జ్ఞానోదయం కలుగాలి. ఇది కలుగటానికి ఇతర దేశాలవారు వారిమీద వత్తిడి తీసుకురావాలి. నెల్సన్ మండేలాకి స్వేచ్ఛవస్తే ద.ఆఫ్రికా సమస్యలు కొన్ని హింసాయుతంగా కాకుండా కొంచెం ప్రశాంతంగానే పరిష్కారం కావచ్చు. నెల్సన్ మండేలా విడుదల ఆధునిక ఆఫ్రికాచరిత్రలో ఒక గొప్ప ఘట్టంగా చరిత్రలో నిలిచిపోగలదు.

ఒరులేయవి యొనరించిన నపుడు సకలము సైయము తన మనంబునకగు దా
నొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్
ఆంధ్రపత్రిక
శివలెంకశంభుప్రసాద్
సంపాదకుడు: 1938-1972

హర్షదాయకమైన పరిణామం

—*—

గల్ఫ్‌యుద్ధంలో ఎక్కువగా నష్టపోయింది ఇరాన్. ఎనిమిదేళ్ళుగా నిర్విరామంగా కొనసాగుతున్న ఈ పోరాటం వల్ల ఇరాన్ ఆర్థికవ్యవస్థ ఛిన్నాభిన్నమయింది. చమురు ఆ దేశానికి ఎక్కువ ఆదాయం కలిగించే సంపద. అయితే దీని చమురు స్థావరాల పయినా, ట్యాంకర్ల పయినా ఇరాక్ జరుపుతున్న దాడులవల్ల ఈ చమురుసప్లయిలకు అంతరాయం కలిగి ఆదాయం దెబ్బతింది. అయతోల్లా ఖొమెయినీ యుద్ధోన్మాదం ఆ దేశానికి చుట్టూ శత్రువులను పెంచింది. తీరని నష్టాలను కలుగజేసింది. ఇటీవల ఇరాన్ ఆక్రమించుకున్న పెక్కు కీలకమయిన ప్రాంతాలను ఇరాక్ పునఃస్వాధీనం చేసుకొని యుద్ధంలో తనదే పైచేయిగా నిరూపించుకుంది. ఈనెల 3న అమెరికా నౌకాదళం ఇరాన్ పౌరవిమానాన్ని కూల్చివేసిన సంఘటన, అంతర్జాతీయంగా ఇరాన్‌కు కొంత సానుభూతి సంపాదించి పెట్టినా కయ్యానికి కాలుదువ్వే దాని వైఖరిని మాత్రం ఎవరూ హర్షించలేకపోతున్నారు.

ఈ పరిస్థితులను గ్రహించిన ఇరాన్‌లోని ద్వితీయశ్రేణి నాయకత్వం ఏమి, ప్రజానీకం ఏమి యుద్ధంపట్ల విముఖతను ప్రదర్శిస్తున్న సూచనలు కనిపిసున్నాయి. ఇరాన్-ఇరాక్‌లు కాల్పుల విరమణ జరపాలని ఐక్యరాజ్యసమితి భద్రతామండలి నిరుడుచేసిన తీర్మానాన్ని తాముఆమోదిస్తున్నట్లు సోమవారం నాడు ఇరాన్‌చేసిన ప్రకటన పట్ల ఎంతోమంది హర్షం వ్యక్తం చేస్తున్నారు. కిందటేడు మండలి ఈమేరకు చేసిన తీర్మానాన్ని ఇరాక్ అయితే ఆమోదించిందికాని అప్పట్లో ఇరాన్ సమర్థించలేదు. మండలి తీర్మానంలో ఇరాక్‌ను దురాక్రమణదారునిగా పేర్కొంటే తప్ప తాము దీనికి కట్టుబడబోమని భీష్మించింది. దరిమిలా తగిలినగట్టిదెబ్బలు ఆదేశపు వైఖరిలోమార్పుకలిగించి ఉంటాయి. చివరకు బేషరతుగా కాల్పులవిరమణకు అంగీకరించింది. కాల్పుల విరమణతో పాటు ఉభయదేశాలూ అంతర్జాతీయ సరిహద్దులకు తమ సేనలను ఉపసంహరించాలని, యుద్ధఖైదీలను పరస్పరం మార్పిడి చేసుకోవాలని మండలి తీర్మానం సూచిస్తోంది. ఈ తీర్మానం కనుక అమలుజరిగితే సింధుశాఖ ప్రాంతంలో సుస్థిరశాంతికి పునాది ఏర్పడినట్టే కాగలదు. అయితే ఈదశలో శాంతి ఒప్పందాన్ని గురించి అతిగా ఆశించడానికి వీలులేదని అనిపిస్తుంది. సుమారు పదిలక్షల మందిని (ఉభయపక్షాల వైపు) బలిగొన్న ఈ గల్ఫ్‌యుద్ధం విరమించబడి పరస్పర అపనమ్మకాలు వైదొలగి శాంతి పరిఢవిల్లడానికి నిస్సందేహంగా ఇంకా కొన్ని సమస్యలు పరిష్కారం కావలసివుంది. 1980 లో ఇరాన్-ఇరాక్‌ల మధ్య యుద్ధాన్ని ప్రజ్వలింపచేసిన షత్-అల్-అరబ్ జలమార్గంపై హక్కుకు సంబంధించిన వివాదం వీటిలో ఒకటి. పోతే ఉద్రిక్తతలు తగ్గాలంటే గల్ఫ్‌ప్రాంతంలో విడిదిచేసివున్న అగ్రరాజ్యాల నౌకాబలాలు ముందు అక్కడనుంచి ఉపసంహరింపబడడం ముఖ్యం. ఇరాన్-ఇరాక్‌ల మధ్య సత్వరం సంప్రతింపులు జరగగలవని, శాంతిఒప్పందం కుదరగలదని ఆశించాలి.

లేఖలు

కులవైషమ్యాలు

అయ్యా, "మతం మునుగులో రాజకీయ ప్రయోజనాలు" అనే వ్యాసం ది. 5-7-88న 4వపేజీలో చిలుకూరి సత్యనారాయణగారి రచన చదివిన తరువాత యీ లేఖ వ్రాస్తున్నాను. రాజకీయవేత్తలు హిందువులపట్ల అనుసరిస్తున్న నిష్పక్షపాతవైఖరిని రచయిత తమ వ్యాసంలో ప్రస్తావించాడు. అది ఒప్పుకొనవలసిన విషయమే! అదే సమయంలో పరిశీలించవలసిన విషయం ఒకటున్నది. వ్యాపారస్తులకి ధనాపేక్ష ఎలాటిదో రాజకీయవేత్తలకు ఓట్లురాబడి అలాటిది. ఏ వర్గం లేక ఏ మతం సంఘటితంగా ఉంటుందో అలాటి వర్గాల, మతాల మెప్పుకోసం పెనుగులాడతారు.

హిందూమతం అనేక శాఖా, కుల భేదాలతో వీరికలైన పతాకస్థాయిలో పరస్పర వివక్షతలతో నిత్యం కొట్టుమిట్టాడుతున్నాయి. అందువలననే ఏ రాజకీయ పార్టీకూడా హిందువుల ప్రయోజనాలకి ప్రాధాన్యత ఇవ్వటంలేదనేది గమనించవలసిన విషయము. "హరిజన" "పతి" వంటి సమస్యలపై పీఠాధిపతులు పరస్పర విరుద్ధ, వివాదాస్పదమైన వ్యాఖ్యానాలు చేసి ప్రత్యర్థుల చేతికి రాళ్ళు అందించే వైఖరిని విడనాడి, హిందూ సమాజంలో కులవైషమ్యాలను రూపుమాపటానికి అత్యధిక ప్రాధాన్యతను ఇవ్వవలసిందిగా విన్నవుదునై విజ్ఞప్తి చేస్తున్నాను.

హిందువులలో కులవిభేదాలు విస్మరించి తామంతా హిందువులమే అనే ఐక్యభావంతో కలిసిమెలిసి ఉన్ననాడు రాజకీయపక్షాలుకూడా అప్పుడే తమ విధానాలను తిరగతోడుకుంటాయనేది అంతర్నిహితం. ఈవాస్తవాన్ని గ్రహించి హిందూధర్మపరిరక్షణ శ్రేయోభిలాషులైన పెద్దలు, మతాధ్యక్షులు హిందూ సమాజంలో కులవైషమ్యాలను నిర్మూలించడానికి తక్షణప్రాధాన్యత ఇస్తారని ఆశిస్తున్నాను.

యాదర బుజ్జయ్యచౌదరి, ఐలా నగర్-తెనాలి.

చేదు నిజం

అయ్యా, హాస్య శర పరంపరలు ప్రయోగించి, కట్టివైచిన సుత్తి ఇక లేదన్ననిజం. విషాద క్షతగాత్రులచేసి, తన జ్ఞాపకాల హాస్య రసధారోల్కాన్నాదులుగా మిగిల్చి, సుదూరాల వయసు మయ్యాక, స్వర్గలోక వాసుల మనస్సులు రంజింప కదలి వెళ్ళినాడు.

ఎమ్. వెంకటేశ్వర్. 210-700 జ్యోతినగర్ కరీంనగర్

ఆశ్చర్యం

అయ్యా; నేటి ఆంధ్ర పత్రికలో (జూలై 11వ తేదీ) హస్తకళల కార్పొరేషన్ చైర్మన్ శ్రీ టి. వి. ఆర్ శాస్త్రి ప్రకటన చూచి ఆశ్చర్యపోవడం బ్రాహ్మణ కులస్థులు లేరంటే అతిశయోక్తి కాదు.

కారణం "సమ వారికి" పనికిరాని చెత్తకారీ పదవుల్ని బ్రాహ్మణులకు విసిరి ఉడిగం చేయించుకొంటూ చివరకు పౌరాహిత్యానికికూడా పనికిరాని జాతిగా ద్వేషిస్తున్న అన్నగారి పంచన చేరిన మిగిలిన అయిదుగురు కార్పొరేషన్ చైర్మన్లను చూసి బ్రాహ్మణులంతా హర్షించాలనటం శ్రీ శాస్త్రికి ఆత్మపరిశోధన అవసరం.

అన్నగారు బ్రహ్మణులకు ద్వేషి అని శ్రీ శాస్త్రి గుర్తించక పోయినా తెలుగునాటి బ్రాహ్మణ్యం ఏనాడో గుర్తించింది.

ఈ సందర్భంగా పాఠకులు గుర్తించాల్సిన నిజం ఒకటి వుంది, ఈమధ్య రాజ్య సభసభ్యుల ఎంపిక జరిగినపుడు తమకి ఇవ్వకుండా శ్రీ యలమంచిలి శివాజీ అనే వారికి ఇచ్చారు.

చేటూరి విద్యానాథ్; శ్రీ నివాస నగర్, ఏలూరు 534 006



నీటి కోసం కోటి మార్గాలు

దేశంలో పలు ప్రాంతాలలో నీటి ఎద్దడి తీవ్రంగా ఉంది. మంచినీరు దొరకక ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఎండాకాలం వచ్చిందనగానే మంచినీటికి తీవ్రమైన ఎద్దడి ఏర్పడుతుంది. దీనిగురించి ప్రభుత్వం ఎన్ని కోట్లు మంజూరుచేసి ఎన్ని విధాలుగా నీరుపొందే ప్రయత్నాలుచేస్తున్నా ఈ సమస్య తీరేదికాదు. కొన్ని దేశాలు సముద్రంనుండి మంచినీరును పొందే పద్ధతులను కనుగొన్నాయి. ఈ పద్ధతులను సులభతరం చేసి ఉప్పు నీటిని మంచినీరుగా మార్చే ప్రయత్నాలు చేస్తే ఈసమస్య చాలావరకు తీరుతుంది. నీటిసమస్య మనదేశంలోనే కాక ప్రపంచమంతటా ఉంది.

అందువలన కొంత మంది శాస్త్రజ్ఞులు ఈ విషయంలో పరిశోధన చేశారు. ప్రపంచములో నాలుగింట మూడువంతులు సముద్ర జలంతోనే నిండివుంది, అందుకే దీనినుండి మంచి నీరు పొందేమార్గం కనుగొంటే చాలా లాభదాయకమని గుర్తించారు. పరిశోధనగా డీసెలైనేషన్ అనేపద్ధతిని కనుగొన్నారు. అంటే లవణ హరణ క్రియ ఇందుకు ఒక యంత్రాన్ని రూపొందించారు. ఈ యంత్రం పేరు డీశ్లైయిర్ ఎంజిల్ డిసాల్టింగ్ ప్లాంటు. దీనిని శాన్‌డియాగోలో స్థాపించారు. దీని ద్వారా సముద్రజలం సులభమైన త్రాగేనీరుగా మారుతుంది. ఈ యంత్రంలో సముద్రం నీరుపోస్తే కొన్ని దశలు దాటిన తర్వాత తిరిగి మంచినీరుగా మారుతుంది.

ఈ ప్రక్రియ చాలా బడ్జెతోకూడుకున్నవని, చాలా దేశాలలో ఇది అనుదాలో ఉన్నది. ఇంధనాలు చౌకగా లభ్యం అయ్యే దేశాలలో ఈ పద్ధతి చాలా లాభదాయకంగా ఉంటుంది, ఇందులో అనేక రకాల పద్ధతులు ఉన్నాయి.

ఇందులో ఒకటి స్వేదనం. ఉప్పుని స్వేదనం చేయటం ద్వారా మంచినీటిని పొందటం అన్నది ఈ స్వేదన క్రియలో సముద్రనీటిని కాచినపుడు ఉప్పుఅడుగున ఉండిపోయి మంచినీటి ఆవిరి బయటపడుతుంది. ఈ ఆవిరిని చల్లబరచి మంచినీరుగా మారుస్తారు. ఈ స్వేదనక్రియలో మరికొన్ని పద్ధతులు ఉన్నాయి. నీటి ద్వారా సముద్రం జలంనుంచి స్వచ్ఛమైన మంచి నీరు పొందవచ్చును.

సోలార్ హ్యూమిడిఫికేషన్ అనునది ఒక కొత్తరకమైన పద్ధతి. ఈ విధానంలో సోలార్‌స్టిల్ అనే సాధనాన్ని ఉపయోగించుతాడు.

ఈ పద్ధతి కొంత బడ్జె లేకుండా చేయవచ్చు ఎందుకంటే ఇందులో ఇంధనం వాడకలసిన అవసరంలేదు. కేవలం సూర్యరశ్మిమాత్రమే.

మంచి నీరు రయాడు చేయడానికి "స్పటికీకరణ" అనే మరోపద్ధతి కూడా ఉంది. సముద్రజలంలోని వాయువుల్ని తొలగించి దానిని వేడిమార్పిడి ద్వారా చల్లబరచి ఆవిరిచేయడంవల్ల స్వచ్ఛజల స్ఫటికాలు ఏర్పడతాయి. మిశ్రమంలో నుండి స్ఫటికాలనువేరుచేసి కరిగిస్తే స్వచ్ఛమైన నీరు లభ్యం అవుతుంది.

ఇలాగే ఎలక్ట్రోడయాలిసిస్ అధునీకరణం, ట్రాన్స్‌పోర్ట్ డెస్లీషన్ రివర్స్ ఆస్మాసిస్‌అనే మరికొన్ని పద్ధతులు కూడా ఉన్నాయి.

ఈ పద్ధతుల ద్వారా రోజుకి పది లక్షల గాలన్ల మంచినీరు పొందవచ్చు. అందుకే ఈ విషయంలో బ్రిటన్, అమెరికా దేశాలు ఎంతో శ్రద్ధ తీసుకొన్నాయి. జపాన్-ఫ్రాన్సు - ఇటలీ జర్మనీ దేశాలుకూడా సమిష్టిగా కృషి చేయసాగాయి. 1963 సంవత్సరము నుండి బ్రిటిష్ ప్రభుత్వం డిసెలైనేషన్ రిసెర్చిపై మరింత శ్రద్ధ వహిస్తున్నది. అందుకోసం బ్రిటన్ అటమిక్ ఎనర్జిని స్థాపించింది.

డిసెలైనేషన్ పద్ధతి కనిపెట్టిన మొదట్లో దానికి చమురు, బొగ్గు సహజ వాయువులను ఉపయోగించేవారు. కాని రానురాను వాటి ధరలు పెరిగి పోవడముతో బ్రిటన్ తదితర దేశాలు యాంత్రికంగాగాని, విద్యుచ్ఛక్తి ద్వారాగాని ఈ పద్ధతి నడిపితే బాగుంటుందని ఆలోచించడం మొదలుపెట్టాయి, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు ఈ మధ్యనే తూర్పుగోదావరిజిల్లాలో నీటి ఎద్దడి ఉన్న ప్రాంతంలో డిసెలైనేషన్ పద్ధతి ద్వారా ఉప్పునీటిని మంచినీటిగా మార్చే ప్లాంటును స్థాపించారు.

— పి. ఆర్. పి. వర్మ



ఫ్లాప్‌నిక్ నెంబర్ 2

ఇటీవల శ్రీహరికోట నుంచి ప్రయోగించబడిన ఎ. ఎస్. ఎల్. వి. డి-2 రాకెట్ ఘోరంగా విఫలం కావడం ఎంతో మందికి ఆశాభంగాన్ని కలిగిస్తే శాస్త్రలోకానికి తలవంపులును తెచ్చిపెట్టిందనవచ్చు.

1987 మార్చి నెలలో ఎ. ఎస్. ఎల్. వి. డి- 1 రాకెట్ ప్రయోగం విఫలమైంది. ఈ వైఫల్యానికి కారణాలు ఇంత వరకు స్పష్టంగా తేలలేదు. అంతట్లోనే మరొక ప్రయోగం జరిపి మళ్ళీ విఫలులు కావడం ఏ మాత్రం ఉచితమని ప్రశ్నించే వారికి సమాధానం చెప్పవలసిన అవసరం ఎంతయినా ఉంది.

ఈ వైఫల్యాలను విజయాలకు సోపానాలుగా తీసుకొని రోదసీ పరిశోధనలను మరింత పట్టుదలగా కొనసాగించాలని కొంత మంది చెబుతున్నారు. వైఫల్యకారణాలే తెలుసుకోలేని పరిస్థితుల గురించి ఎందుచేతనో మరి ఎవరూ పట్టించుకోవడం లేదు. కోట్లాది రూపాయల కర్చు పెట్టి, అహోరాత్రులు నిపుణులు శ్రమించి రూపొందించిన ఆలోచనా కృషినిజత గట్టి - ఒక రోదసీ ప్రయోగానికి నాంది పలికితే- అది కొన్ని సెకండ్ల వ్యవధిలో సముద్రం పాలు కావడం ఎంతయినా శోచనీయం.

అందునా భారత్ వంటి పేద దేశానికి అత్యంత దుర్భరం. మొత్తం ప్రాజెక్ట్ కర్చు రు. 23 కోట్లట. కోట్లాది మంది గంజినీళ్ళకు కూడా నోచుకోని మనదేశంలో ఇంత డబ్బును ప్రయోగం పేరిట బంగాళాఖాతంలో పడేయడం ఎంత మాత్రమూ ఉచితం కాదనే వారి మాటల్లో అవగింజంతయినా పొరపాటు లేదేమో!

విఫలం చెందడానికి కారణం ఏమిటో తెలియక ముందే మళ్ళీ అడుగు ముందుకు వేసి బొక్కబోర్లా పడడం తొందరపాటు తనమే కాదు, అవివేకం కూడా! 1987 లో ఫ్లాప్‌నిక్ నెంబర్ 1. 1988 లో ఫ్లాప్‌నిక్ నెంబర్ 2 అని వ్యంగ్యంగా విమర్శించే వారి మాటల్లోని వాస్తవాన్ని గ్రహించకపోతే ఎలాగ?

—వంశీకృష్ణ



[గత సంచిక తరువాయి]

57వ పరిహేనురోజులు గడిచాక—

బెడ్ మీద కూర్చుని మాట్లాడడానికి శక్తివచ్చింది పవన్‌కి. పీపుమీదిగాయాలు నయం అయాయి.

పవన్ లేచి కూర్చుని అమ్మతో కబుర్లు చెబుతున్నాడు. ఆమె అతని తలదువ్వుతోంది. అతడు బాగా కుష్కించిపోయాడు- గడ్డంపెరిగి వికృతంగా ఉంది. అప్పుడే దుర్గి లోనికి వచ్చింది.

అంతకుముందుకూడా రెండుమూడుసార్లు వచ్చిందికాని అప్పుడు పవన్ నిద్రపోతున్నాడు.

తీవిగా దర్జాగా సినిమాహీరోలాగ మెరిసిపోయేరోజుల్లో పవన్‌ని చూసిన కళ్ళతో యిప్పుడతడ్ని చూస్తోంటే— కడుపులో దేవినట్లు అయింది. కన్నీళ్లు తిరిగాయి— దుర్గికి!

పావని కొడుకు తలదువ్వి, తడిగుడ్డతో ముఖం తుడిచింది.

"అమ్మా! నా గడ్డాన్ని చూసి జనం యదుసుకుంటున్నారు! రేపు బార్బర్‌ని తీసుకురా" అంటూ దుర్గివైపు తిరిగాడు.

ఆమెను గుర్తించి పలకరింపుగా చిన్నగా నవ్వాడు.

అంత మంచివాడికి యింత అన్యాయం, ఘోరం, దుర్మార్గంచేసిన భగవంతుని, ధనికుని తిట్టడం మొదలుపెట్టింది దుర్గి— ఏడుస్తూనే.

"ఎందుకమ్మా దుర్గా ఏడుస్తావ్! నాకిప్పుడేమయిందని?! ఒక్క చెయ్యిలో సగంముక్క పోయింది! అంతేకదా! ఇంకొక చెయ్యి ఉదనేఉంది, రెండు కాళ్ళూ, రెండు కళ్ళూ ఉన్నాయి. చింత ఎందుకు? నెలరోజుల్లో ఎడమచేతితో రాయడం నేర్చుకుంటాను చూస్తూఉండు! కైపూర్ కాలు తగిలించుకున్న సినిమా హీరోయిన్‌లాగ నేనూ కుడిచెయ్యి తగిలించుకుంటాను!"

ఉత్సాహంగా మాట్లాడుతున్న అతడ్ని ఆశ్చర్యంగా చూస్తూ ఉండిపోయారందరూ.

అతని శరీరం కుష్కించిపోయింది. కళ్లు లోతుకుపోయాయి. చక్కిలిదవరల మీద అసహ్యంగా కనిపిస్తోంది గడ్డం. కాని ఆ కళ్ళలో వెలుగూ, స్వరంలో ఆత్మవిశ్వాసం చెక్కుచెదరలేదు.

ఇలాంటి విపర్యయ పరిస్థితి రక్షకి దాపురిస్తే యింత నిబ్బరంగా ఉండగలడా! అని అలోచిస్తోంది మంజు.

"మన రాజమండ్రిలో ఒక ఎగ్జిబిషన్ జరిగింది చూసావా దుర్గా! ఆ ఎగ్జిబిషన్‌లో ఒక అమ్మాయి ఒక ప్రదర్శన యిచ్చింది. ఆ అమ్మాయికి చేతులులేవు. రెండుకాళ్ళూ సగంవరకూ తెగిపోయాయి. అయినా ఆ అమ్మాయి ఆ రెండు మొండికాళ్ళతో సూదిలో దారం ఎక్కించడంలాంటి ఎన్నో పనులుచేసి చూపింది. ఆమె ముఖంలో దాన్ధ, కన్నీళ్లు లేవు. ఆమెకంటే ఎన్నోరెట్లు అదృష్టవంతుడ్ని. నేనెందుకు దాధపడాలి!" అని గంభీరంగా నవ్వేశాడు— పవన్.

చెయ్యిపోతే— బదులైనల బిళ్ళ పోయినంత తేలికగా మాట్లాడుతున్న అరుదైన వ్యక్తి! అలాటివారిని తన సర్వీసులో ఎప్పుడూ చూడలేదు సుమంత.

రోజూ ఏదో టైమ్‌లో రమేష్ అనువత్రికి వస్తూనే వున్నాడు. విశేషాలు చెబుతూనే వున్నాడు.

దొంగనోట్ల కేసు వాయిదాలుపడుతూ సంవత్సరాలు తరబడి కొనసాగే అవకాశం వుంది. కాని ధనిక్ తన నేరాలన్నీ ఒప్పుకోవడంతో పదిరోజుల్లో కేసు పూర్తయింది.

ధనిక్‌కి పదేళ్లు కఠిన కారాగారం!

మాధవయ్యకి ఒక ఏడాది; మరుకి మూడుకేసులుకు కలిపి మూడేళ్ళు జైలుశిక్ష—

మరో రెండురోజులు గడిచాక ప్రభుత్వ ఉన్నతాధికారుల్లాడు అనువత్రికి వచ్చారు.

బెడ్‌కి ఎదురుగా కుర్చీల్లో కూర్చున్నాడు. పవన్ మంచంమీదనే కూర్చున్నాడు. ఇప్పుడు బాగానే కనిపిస్తున్నాడు.

అత్యుత్తమంగా విధి నిర్వహించినందుకు గుర్తింపుగా స్వతంత్రదినోత్సవం నాడు పవన్‌కి సేవాపతకం, వెయ్యినూటపదహార్లు బహుమతి యిప్పించడాన్ని కృషిచేస్తామని చెప్పారు అధికార్లు.

ఆ కబురూ, ఈ కబురూ అయాక అసలువిషయాన్ని వచ్చారు సీనియర్.

"మిస్టర్ కుమార్! ఇకపై మీరు ఒంటిచేతితో కార్యభారాన్ని నిర్వహించగలరా? లేకపోతే బదిలీకంగా రిటైర్ కావలచుకుంటే చెప్పండి నిబంధనలను వ్యతిరేకించి అయినా మీకు ప్రభుత్వంచేత బదులుపలు యిప్పిస్తాను. ఎదైనా బిజినెస్ ప్రారంభించడాన్కి ఆ సొమ్ము చాలకపోతే బ్యాంక్ లోన్ యిప్పిస్తాను. జీవితం ప్రశాంతంగా ప్రమాదాలు లేకుండా సాగిపోయింది. ఏమంటారు?" సౌమ్యంగా చెప్పాడు.

అసలు విషయం గ్రహించాడు పవన్.

తను అధికారంలో కొనసాగితే కొందరికి నష్టం! మరికొందరికి కష్టం! తనను ప్రక్కదారి పట్టించడాన్కి ప్రయత్నాలు ప్రారంభం అయాయన్నమాట!

"అంగ వికలురకు రిజర్వేషన్ యిచ్చి ప్రోత్సహించే ప్రభుత్వం విధినిర్వహణలో అంగవైకల్యం పొందిన నన్ను తొలగించడాన్కి ప్రయత్నిస్తున్నదన్న మాట!" అన్నాడు చిన్నగా నవ్వేస్తూ.

అధికారి కాస్త కంగారుపడ్డాడు.

[ఇంకా వుంది]

సర్గ - 110

అలాగే రామునితో వెళ్ళిపోవడానికి నిశ్చయించుకొని వచ్చినవారు గోప్రతారం అనే తీర్థం చేరారు. అనంద భాష్పాంతో నింపుగాఉన్న కళ్లు గలవారై జలప్రవేశం చేశారు. నీటిలో ప్రవేశించిన ప్రతి ప్రాణీ మానుష శరీరం విడిచి దివ్యరూపధరులై విమానారూఢులయారు.

తిర్యగ్యోని గతానాంత
శతాని సరయూజలమ్ 24

సంప్రాప్య త్రిదివం జగ్ముః
ప్రభాసురవపూంషి చ
దివ్యా దివ్యేన వపుషా
దేవా దీప్తా ఇవాభవన్ 25

అలాగే ఆ సరయూ జలాలలో ప్రవేశించిన పశుపక్ష్యాదులుకూడా ఆ శరీరాలు

ఉత్తరకాండ

పోయి దివ్యతేజో విరాజమానమయిన దేవ శరీరాలతో దేవతలై స్వర్గాన్ని చేరారు.

గత్వాతు సరయూతోయం
స్థావరాణి చరాణి చ
ప్రాప్య తత్రోయ విక్లేదం
దేవలోక ముపాగమన్ 26

ఆ వెనుక వచ్చి సరయూ జలాలతో మునిగిన స్థావరములూ జంగమములూ కూడా స్వరూపాలను విడిచి దివ్యమూర్తులై స్వర్గానికి వెళ్లాయి.

తన్నిన్నవి సమాపన్న
ముత్సవానర రాక్షసాః
తేఽపి స్వర్గం ప్రవివిశుః
దేహాన్నిక్షిప్య చాంభసి- 27

ఆ దళలో వచ్చిన ఎలుగులూ, కోతులూ, రక్కసులున్నూ సరయూ జలాల్లో మునిగి ఆ శరీరాలు ఆ నీళ్ళలో విడిచి దివ్య శరీరాలతో స్వర్గానికి వెళ్లాయి.

శత స్సమాగతాన్ సర్వాన్
స్థాప్యలోక గుదుర్దివి
జగామ త్రిదశై స్స్వర్గం
సదాహృష్టయిర్దివం మహాన్ 28

అలా వచ్చినవారినందరినీ స్వర్గమందు ఉంచి (ఉంచవలసే స్థానాలలో వారి వారిని ఉంచి) లోకగురువు బ్రహ్మ ఆనందమూర్తులైన వేల్పులతో స్వస్థానానికి వెళ్ళాడు.

ఇది 110— సర్గ

(సశేషం)

జ్యోతిశ్శాస్త్ర సలహాలు

* డి. జి. సావిత్రి — గురజాల

ఇతర గ్రహ వివరాలు వ్రాయలేదు. రోహిణీ నక్షత్రానుసారం 1988-89 దాగానే వుంటాయి. మీ కోరికలు కొన్నయినా తీరవచ్చు.

* రాయి గోపాలరావు — విజయనగరం

గ్రహాలు దశాశేషం వ్రాయలేదు. శతభిషా నక్షత్రానుసారం 1988-89లాభ శని మంచివాడే మీ కోరికలు కొన్ని నెరవేరుతాయి.

* పు. వెం. ర — రణుకు

ఉత్తర చల్లనీ నక్షత్రానుసారం గ్రహ స్థితి సాధారణంగా వుంది. శని బుజ కేతువులకు తగిన శాంతి చేయండి. కొన్ని ప్రయత్నాలయినా ఫలిస్తాయి.

* షేక్ హుసేన్ అహమ్మద్ — మాచర్ల

పూర్వ ప్రోష్ఠ నక్షత్రానుసారం ప్రస్తుత గ్రహస్థితి బాగులేదు, మీ కోరికలు తీరవు.

* ప్ర. సూ. నా — మచిలీపట్టణం

ఇతర గ్రహాలు వ్రాయలేదు. రేవతీ నక్షత్రానుసారం శని బుజ రాహువులు దోషులు. తగిన గ్రహశాంతి చేస్తే భవిష్యత్తు బాగుంటుంది.

* చామర్తి సుబ్రహ్మణ్యశాస్త్రి — అనంతపురం

భరణీ నక్షత్రానుసారం బుజదోషం అధికంగా వుంది. తగిన శాంతి చేస్తే మీ కోరిక నెరవేరుతుంది.

* ఎస్. కె. — విజయవాడ

పూర్వ చల్లనీ నక్షత్రానుసారం ప్రస్తుతం గ్రహస్థితి అనుకూలంగా లేదు నవగ్రహ శాంతిచేస్తే భవిష్యత్తు బాగుంటుంది.

* ఎస్. కె. సి. — విజయవాడ

ఉత్తర చల్లని నక్షత్రానుసారం గ్రహానుకూలతలేదు. లగ్నాది వివరాలు వ్రాయలేదు, తగిన గ్రహ శాంతి చేయడం మంచిది.

* కె. సత్యవతి — పుంగనూరు

హస్తా నక్షత్రానుసారం ఇంకా విద్యాభ్యాసం చేస్తూండే అటంకాలతో విద్య పూర్తిచేస్తాడు.

* కెట్టిబూరి లక్ష్మి — నరసాపురం

ప్రస్తుతం ఏలినాటి శనికి తగిన శాంతిచేస్తే పరిస్థితులు అనుకూలిస్తాయి. నక్షత్రం శ్రవణం. మకర రాశి.

* రావు — కశింకోట

ఇతర వివరాలు వ్రాయలేదు. పునర్వసు 4 పా, పుష్యమి నక్షత్రాలలో జన్మించి వుంటే మీ గ్రహస్థితిబాగుంది. ఉద్యోగంలో ఉన్నతి లభిస్తుంది.

* ఎస్. కృష్ణారావు — గుంటూరు

మఘా నక్షత్రంలో పుట్టి వుంటే ప్రస్తుతం గ్రహదారం బాగులేదు. నవగ్రహ శాంతి చేయండి. వ్యాపారాలు అనుకూలిస్తాయి.

దైవజ్ఞరత్న
-తొయ్యేటి భానుమూర్తి

గమనిక :- తమకు తెలిసిన జాతక చక్రాలు పేరే కాగితంపైవేసి గ్రహాలు-నక్షత్రం, జననకాల వివరాలు, దశాశేషం వ్రాసి పత్రిక కూపన జత చేసి ఒక ప్రశ్నతో పంపాలి. సమాధానాలు వరుసక్రమంలో ప్రచురింపబడుతాయి.

దినఫలం

గంటల పంచాంగం

శ్రీ విభవనామ సం. ఆషాఢ మాసం, శు. సప్తమి గురువారం.

1988 వ సం. జులై 21 : గురు వారం. శు. సప్తమి సా. 6-58 హస్త : ఉ : 7-09 వర్జ్యం: వ :3-55 మొదలు 5-40 వరకు.

1988 వ సం. జులై 22 : శుక్రవారం. శు. అష్టమి రా. 8-20 చిత్త : వ. 9-26 వర్జ్యం : వ : 3-24మొదలు 5-06 వరకు.

21-7-1988 గురువారం
శక సం. 1910-ఆషాఢం-30

మేషం: రవి జీవుంగా, ఆనందముగా, ధనవృద్ధితో దినమంతా గడచిందని సాయంకాలానికి ఆనందిస్తాడు. చేసినఅప్పును ఎలాగో ఒకలాగు సర్దుకో గలుగుతాడు.

వృషభం: మాట నేర్పరి తనంతో ఒకనొకవ్యవహారం సానుకూలం చేసికొంటాడు. మీమాటకు అధిక గౌరవం చేకూరుతుంది, ఆదాయమున్నది,

మిధునం: అధికార మందు అభివృద్ధి చెప్పదగినదినం, బంధువర్గంతానున్నాడు. మిత్రాను కూలమున్నది. పోయినవస్తువులను పనికూర్చుకో గల్గుతాడు. అనుకున్నంతటికన్నా అధికంగానే ఆదాయముంటుంది.

కర్కాటకం: రాజకీయంగా అనుకూలం, శుభరంగానుకూలం, కళారంగానుకూలం, రచనావిధానానఅనుకూలం చక్కని ఆదాయం ఉన్నది.

సింహం: నూతన మిత్రులు చేరుతాడు. నూతన విధానమైన వ్యాపారం ఏదో చేపట్టనున్నాడు. మీ అధికారం వృద్ధినందుట నిశ్చయం. పత్రికా గౌరవమున్నది.

కన్య: రాజకీయంగా మేలులేదు.అనుకొన్నవిధంగా కార్యం నెరవేరదు. చేయదలచిన పనులు సానుకూలం కాకపోవడం, ప్రయాసకు గురి కావటం గ్రహిస్తాడు.

తుల: బాలామందికి సభా మర్యాదకు ఆకరం. పత్రికా రంగాన గౌరవం అందుకోగలరు. మాటకుగౌరవంపెరుగుతుంది.

వృశ్చికం: వ్యాపారాన చెప్పరాని యిబ్బంది ఏర్పడవచ్చు. చుట్టు పక్కల వారితో గొడవలురావచ్చు, అనుకొన్న దొకటి చేయగలిగినదొకటిగా కనుగొంటాడు.

ధనుస్సు: వరిష్ఠులందు, గృహసందడిమందు. బంధు వర్గీయుల వలన ఎలాంటి యిబ్బందులుదాపు. అనుకొన్న రీతిగా కార్యాచరణమున్నది.

మకరం: ఉత్తమురితో మంతనాలు సాగిస్తాడు. నల్లవస్త్ర విక్రేతలకు మేలున్నది. విద్యాపేత్తల సహాయమున్నది, రాజకీయాలందు మేలు.

కుంభం: అనుకొన్నవిధంగా కార్యాచరణం గావింపగలరు, ఆరోగ్యశిత్యాభివృద్ధి, విద్యాపేత్తల కలసికొనటం, వ్యాపార లాభం లాంటి మేలుంటుంది.

మీనం: సభా మర్యాదకు ఆకరం. పత్రికా మర్యాదలు అందుకో గంట. వ్యాపారాన ఆదాయమున్నది. ఆర్థికవ్యవహారం పెర్దంచలన మీకు అనుకూలం కావటం అనంద దాయకం. గ్రహిస్తారుగా !

— విద్వాన్‌కోట సత్యరంగయ్యశాస్త్రి

హాస్టల్ సిబ్బంది అవినీతిని అరికట్టాలి

హుస్నాబాద్, జులై 20 : ముఖ్యమంత్రి శ్రీ రామారావు 24-6-88న సాంఘిక సంక్షేమ శాఖ ఉన్నతాధికారులతో సమావేశం ఏర్పాటుచేసి సాంఘిక సంక్షేమశాఖలు నిధులు దుర్వినియోగం కాకుండా అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న అధికారులు, హాస్టల్ వార్డెన్‌లపై కఠినచర్య తీసుకుంటూ సక్రమంగా నడిచేందుకు తగు శ్రద్ధ వహించాలని ఆదేశమిచ్చినందులకు, హుస్నాబాద్ మండల కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడు శ్రీ గొట్టు వెంకన్నగౌడ్ ఒక ప్రకటనలో సంతోషాన్ని వ్యక్తంచేశారు.

కరీంనగర్‌జిల్లాలో హాస్టల్‌వార్డెన్‌లపై ఎన్నోఫిర్యాదులు వచ్చినను "డిప్యూటీ డైరెక్టర్" శ్రీ వెంకటనర్సయ్య ఎలాటి చర్యతీసుకోకుండా వాటాంపై వార్డెనులను కాపాడటం జరిగిందని శ్రీ వెంకన్నగౌడ్ తెలిపాడు.

కరీంనగర్ వికలాంగుల హాస్టల్ నిధులస్వాహాలో వీరి నాటకములు బయటపడనవి. హుస్నాబాద్ పట్టణములోని హాస్టళ్ళసరుకులు, సాపుకార్ల దుకాణములకు తరలించుచు వేలాది రూపాయలు సంపాదించుచున్న వార్డెన్‌లపై, వర్క్ ఆర్డర్స్‌పై ఎన్నో సాక్ష్యాధారములతో ప్రజలు పంపించిన కంప్లెయింట్‌లను డిప్యూటి డైరెక్టర్ పట్టించుకోనందున జిల్లా ప్రజాపరిషత్ చైర్మెన్ శ్రీ సుద్దాల దేవయ్యగారికి వ్రాయగా శ్రీ దేవయ్య వార్డెన్‌లపై తగు చర్యలు తీసుకోవలసిందిగా రెండు లెటర్లు వంపినారని బిసి అ లెటర్లను చూసికూడా లెక్క చేయలేదని శ్రీ గౌడ్ తెలిపాడు.

ప్రస్తుతం జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారిగా కో ఆపరేటివ్ అధికారి శ్రీ నాగేశ్వరరావును నియమించినట్లు తెలిసిందని, వీరు మా హుస్నాబాద్ హాస్టలను సందర్శించి వార్డెన్‌లపై వర్కర్లు పై వచ్చిన అవినీతి ఆరోపణలపై తగు విధంగా చర్యలను తీసికొనవలసిందిగా సంబంధిత అధికారులను కోరినట్లు తెలిపాడు.

అయస్కాంత క్లబ్ నూతన కార్యవర్గం

బోధన్, జులై 20 : బోధన్ అయస్కాంత క్లబ్‌కు 1988-89 సంవత్సరానికి గాను నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. క్లబ్ అధ్యక్షులుగా అయస్ శ్రీ ఎం. నాగరాజు, కార్యదర్శిగా అయస్ శ్రీ ఎ. శ్యామ సుందరశర్మ, కోశాధికారిగా అయస్ శ్రీ పి. జనమేశ్వర రావులు ఎన్నికయ్యారు.

ఉమిరిదయామూవీస్ "ప్రొడక్షన్ నెం.3" షూటింగ్‌ముహూర్త సమావేశంలో సుధాకరరెడ్డి, సుబ్బారెడ్డి, ఇబ్రహీం, వాడ విశ్వనాథ్, గంగిరెడ్డి, నందికుమార్

విశాఖలో ఉషోదయ మూడో చిత్రం ప్రారంభం

పాత, కొత్త తారల కలయికతో ఉషోదయా మూవీస్ నిర్మిస్తున్న మూడో చిత్రం షూటింగ్ జూలై27న విశాఖలో ఓ అడుగుకడలిలో ప్రారంభమైంది. పురప్రముఖులు గంగిరెడ్డి వ్లాడ్, జిల్లా ఫారెస్ట్ అధికారి ఇబ్రహీం కెమెరాస్విచ్ ఆన్‌చేయగా తొలిదృశ్యాన్ని చిత్ర కథానాయిక వాణీవిశ్వనాథ్, ముఖ్య పాత్రధారి మిత్రోలపై చిత్రీకరించారు.

"ఉత్తమనటి వాణీశ్రీ మాచిత్రానికి వెన్నెముకవంటి పాత్రను పోషించడానికి తన అంగీకారాన్ని తెలిపినందుకు పత్రికాముఖంగా నా కృతజ్ఞతలు తెల్పుకుంటున్నాను. మంచి కథ దొరికింది. కొందరు తారలు ఈ చిత్రంద్వారా పరిచయం అవుతున్నారు. వైజాగ్, హైదరాబాద్‌లో ఒకే షెడ్యూల్లో సినిమా పూర్తిచేస్తున్నాం" అన్నాడు నిర్మాత యస్. సుధాకరరెడ్డి.

"సంచలన నవలారచయిత, మల్లాది వెంకటకృష్ణమూర్తి తొలిసారిగా ఓ సినిమాకథంటూ సంధానాలు వ్రాస్తున్న తొలిచిత్రం ఇదే. నాలాంటి వృద్ధిలోకి రావల్సిన దర్శకుడి చిత్రానికి మాటలు వ్రాయడానికి అంగీకరించిన వారికి మా కృతజ్ఞతలు తెల్పుకుంటున్నాను" అన్నాడు చిత్రదర్శకుడు యం. సందకుమార్.

వాణిశ్రీ, నూతననటి వాణీవిశ్వనాథ్ కాశీనాథ శ్యామల, చెనర్జీ, ప్రదీప్‌శక్తి, శివాజీరాజా, ప్రసన్నకుమార్‌లపాటు మరికొందరు పాత, కొత్త తారలు నటిస్తారు.

మాటలు-మల్లాదివెంకటకృష్ణమూర్తి, పాటలు-వెన్నెలకంటి, సంగీతం-విద్యాసాగర్, కెమెరా-లోక్కి,డాన్స్-కళ, కో-డైరెక్టర్-టి. సుధాకరరెడ్డి, ప్రొడక్షన్ జయవాణి, స్క్రిప్ట్-స్క్రీన్ప్లే, దర్శకత్వం-యం. నందకుమార్, నిర్మాత. యస్. సుధాకరరెడ్డి.

—కె. ఉమామహేశ్వరరావు

"అగ్ని కెరటాలు" లో. కృష్ణ, భానుప్రియ

కృష్ణ "అగ్నికెరటాలు" నిర్మాణం పూర్తి

సూపర్‌స్టార్ కృష్ణ కథానాయకుడిగా అగ్ర దర్శకుడు వాంగేటి రాఘవారావు దర్శకత్వంలో ప్రముఖ నిర్మాత ఎం. రామకృష్ణారెడ్డి ఎస్. ఎస్. ఫిలింస్ పతాకంపై నిర్మించే ధారావాహిక చిత్రం "అగ్ని కెరటాలు" షూటింగ్ పూర్తి అయింది. ముద్దాయి, ధాడి నెంబర్ 1, అశ్వద్ధామ చిత్రాల తర్వాత సూపర్ స్టార్ కృష్ణ, దర్శకుడి కాంబినేషన్‌లో రానున్న మరో సూపర్‌హిట్ చిత్రం ఈ "అగ్నికెరటాలు". కృష్ణ, భానుప్రియ, భారతి, సూరత్ ప్రసాద్, రంగనాథ్, గొల్లపూడి, గిరిబాబు, శివకృష్ణ, రాజేష్, సంజీవి, చంద్రశేఖర్, జయమాలిని నటించిన ఈ చిత్రాన్ని ఓ విభిన్న కుటుంబకథ చిత్రంగా రూపొందించినట్లు రామకృష్ణారెడ్డి చెప్పారు.

అందర్నీ ఆకట్టుకుంటుంది ఈ ధారావాహిక చిత్రానికి రచన : పరుచూరి బ్రదర్స్, పాటలు : వేటూరి, సంగీతం: చక్రవర్తి, కెమెరా : ఎం.మీ. రెడ్డి, కళ : పేకేటి రంగా, కూర్పు : కృష్ణ స్వామి, నృత్యాలు : రఘు, పెక్షకులు, ఫైట్స్: సాహుల్, పీఆర్ ఆసోసియేట్ డైరెక్టర్ : వి. శ్రీనివాస్, అసిస్టెంట్ డైరెక్టర్స్: వి. నరసింహారెడ్డి, నాగేశ్వరరావు, ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్: బ్రహ్మానందం, సమర్పణ : ఎం. రామకృష్ణారెడ్డి, నిర్మాత : శ్రీమతి ఎం. శ్యామలారెడ్డి. స్క్రీన్‌ప్లే - దర్శకత్వం : తాతినేని రామారావు.

—బి. ఎ. రాజు

సినిమా వార్తలు

తెలుగుదేశం పాలనలో గ్రామాల అభివృద్ధి

జోగిపేట, జులై 20 : ఆంధ్రప్రదేశ్‌లో ప్రప్రథమంగా తెలుగుదేశం అధ్యక్షుడు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు ప్రవేశపెట్టిన మండల వ్యవస్థ ద్వారా గ్రామీణ ప్రాంతాలు ఎంతో అభివృద్ధి చెందాయనడంలో సందేహం లేదని, అందుకు ఆందోలు మండలంలో జరిగిన అభివృద్ధి పనులే నిదర్శనమని మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు శ్రీ పి. నారాయణ వ్యాఖ్యానించారు. మండల అధ్యక్షుడినిగా పదవీ బాధ్యతలు స్వీకరించి సంవత్సరం గడిచిన సందర్భంగా గత మంగళవారం నాడు విలేఖరులసమావేశం ఏర్పాటుచేసి ఆయన పైవిధంగా అన్నారు. ఈ సమావేశంలో మండల ప్రజాపరిషత్ ఉపాధ్యక్షులు శ్రీ గౌతంరెడ్డి మండల "దేశం" అధ్యక్షులు శ్రీముల్లప్ప, తాలెల్మాసర్పంచ్ శ్రీలింగన్న, అల్లాదుర్గం మండల తెలుగుయువతకార్యదర్శి శ్రీ ఆజాగిరి, శ్రీరంగ మేస్త్రీ గోపాల్, మండలంవిశేషులుపాల్గొన్నారు.

ఈ మండలం పరిధిలోని 27 గ్రామాలలో మీ ఆధ్వర్యములో ఏయేమి అభివృద్ధి సాధించారని విలేఖరులు ప్రశ్నించగా ఇప్పటివరకు మూడునంగా 8 పాఠశాలభవనాలు పూర్తిచేశామని, 4పాఠశాలభవనాలు రిపేర్‌చేశామని శ్రీ పి నారాయణ సమాధానమిస్తూ, పోసానిపేట, మనుసానిపల్లి, కిచ్చన్నపల్లి, ఎర్రారం, మసానిపల్లి గ్రామాలలో రోడ్లు పూర్తి చేశామని ఆయన చెప్పారు. మెటల్‌రోడ్లు నేరడిగుంట తప్ప అల్మాయిపేట పూర్తి చేశామీసానిపల్లి అభివృద్ధిలోఉందని, కొత్తగా 1988 సంవత్సరంలో మనుసానిపల్లి, పోతురెడ్డిపల్లి, దాకూర్ నుండి సాదుల్‌పూర్ వరకు మెటల్‌రోడ్లు వేయటకు జిల్లా కేంద్రమైన సంగారెడ్డికి ప్రతిపాదనలు పంపామని, వాటి మంజూరి గురించి కూడా కృషి చేస్తున్నామని, డబ్బు రాగానే యుద్ధ ప్రాతిపదికపైన పనులు చేపట్టామని శ్రీ పి. నారాయణ వివరించారు.

పాఠశాలలు లేని కొన్ని గ్రామాలలో పాఠశాలలు ప్రారంభించాలని రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి శ్రీ కరణం రామచంద్రరావును, జిల్లా ప్రజాపరిషత్ చైర్మన్ శ్రీ డి. రామకృష్ణం దృష్టికి తీసుకువెళ్ళడం జరిగిందని శ్రీ పి. నారాయణ చెప్పారు, పోసానిపేట,అల్మాయిపేట, రాంపానిపల్లి, తాలెల్మ, అల్కానిపల్లి, నెరడిగుంట, గ్రామాలకు జిల్లా ప్రజాపరిషత్‌నుండి మంచినీటికోసం బోర్లు మంజూరైనాయని ఆయన చెప్పారు. డి.ఆర్.డి.ఎ (క్లస్టర్) పథకంకింద కొండారెడ్డిపల్లి, పోతురెడ్డిపల్లి, తాడ్ మన్నూర్, నాకులపూర్, చింతకుంట, (యస్.సి క్లస్టర్) కింద అల్మాయిపేట, చందంపేట, మనుసానిపల్లి, కిచ్చన్నపల్లి, అనంతసాగర్ గ్రామాలలో అభివృద్ధి స్వయంగావెళ్ళి పర్యవేక్షిస్తారని శ్రీ పి. నారాయణ తెలిపాడు.

ఎస్.సి కార్పొరేషన్ నుండి సి.భిక్షపతి 12 మంజూరయినాయని, కరెంటు మోటార్ల పంపిణీకూడా జరిగిందని శ్రీ నారాయణ తెలుపుతూ ఎర్రారం, తాడ్ మన్నూర్, నెరడిగుంట గ్రామాలలో ఉచితంగా మోచే దుకాణాలు, చేనవారికి ఇచ్చామని ఆయన చెప్పారు. నెరడిగుంటలో బి. సి.లకు 90. చందంపేటలో ఎస్.సి.లకు 70, అందోలు-జోగిపేట జీపు డ్రైవర్లకు 40 పొదుపు ఇంట్లస్థలాలు మంజూరు చేశామని, 46 అందోలు, 53 పోతురెడ్డి పల్లి, 32 దాకూర్, 45 తాలెల్మ గ్రామాలలో ఇంట్ల నిర్మాణం గురించి డబ్బు విడుదల చేశామని ఆయన చెప్పారు. అల్కానిపల్లి, తాడ్‌మన్నూర్,పోతురెడ్డిపల్లి, కొండారెడ్డి పల్లి గ్రామాలలో బి.సి.లకు, బ్రహ్మణ్ పల్లి, కొండారెడ్డిపల్లి గ్రామాలలో ఎస్.సి, ఎస్. టి. లకు, రాంపానిపల్లి తాండ 28 మంది ఎస్.టి. లకు, కొండారెడ్డిపల్లి తాండ 27 మంది ఎస్.టి లకు ఇంట్ల స్థలాలు ఇవ్వనున్నట్లు శ్రీ పి. నారాయణ వెల్లడించారు.

పక్కా ఇంట్ల నిర్మాణ పథకంక్రింద అల్మాయిపేటలో 56, నెరడిగుంటలో 56, ఎర్రారంలో 45 పొదుపు ఇంట్ల అభివృద్ధిలో ఎన్నాయని, ఇంట్లు కారిపోయినవారికి డి.ఆర్.డి.ఎ. పథకం క్రింద 6 వేల రూపాయలు ఇస్తున్నామని శ్రీ పి. నారాయణ తెలిపాడు. అల్మాయిపేట జోగిపేట కమ్యూనిటీ బిల్డింగ్‌లు క్రుషి యల్ ద్వాలెన్సు క్రింద 50 వేలు ఓ.పి. బిల్డింగ్ పనులు నడుస్తున్నాయని, ఈ మండలంలోని యు.పి.ఎస్. పాఠశాలలో విద్యార్థులకు గదులు సరిపోక ఇబ్బందులు ఎక్కడెక్కడ పడుతున్నారో అక్కడక్కడ మరొకొన్ని గదులు నిర్మించనున్నట్లు శ్రీ పి. నారాయణ చెప్పాడు.

1987 జూలైలో భారీ వర్షాలకు 18 కుంటలు గండ్లుపడగా సంగ్రీ శ్రీ కరణం రామచంద్రరావు సహాయంతో ఆ గండ్లు పూడ్చడమే కాక పార్టీపరంగా నెరవేరిన పార్టీ వ్యక్తులను దృష్టిలో ఉంచుకొని పనిచేయడం లేదని, అందరికి సమానంగా పనులు చేస్తున్నానని ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ, ఇకముందు కూడా అలాగే చేయగలనని శ్రీ పి. నారాయణ హామీ ఇచ్చారు.

నెరేడిగుంట గ్రామంలో ఇటీవల శ్రీనివాసం అనే వ్యక్తి ఇల్లాడు అక్కడి సర్పంచ్ అన్యాయంగా కూల్చివేశారని, ఈ విషయమై మండల పంచాయితీ నిర్వహించాలని, కొందరు సర్పంచ్‌లుకరిని ఆ గ్రామానికి వెళ్ళి గ్రామపుర ప్రముఖులను సమావేశ పరిచి తెలుసుకోగా, అక్కడి గుడిలేదని తేలిందని, ఇలాంటి సంఘటన మరే గ్రామంలో జరుగకూడదని శ్రీ పి. నారాయణ విచారం వెలిబుచ్చారు.

సింగూర్ ప్రాజెక్టు నుండి అందోలు చెరువుకు కాలువ తవ్వడానికి దేనికైనా సిద్ధమేనని ఈ విషయమై రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు, ఈ జిల్లాకు చెందిన రాష్ట్ర పంచాయితీరాజ్ శాఖ మంత్రి శ్రీ కరణం రామచంద్రరావుల దృష్టికి తీసుకు వెళ్ళడం జరిగిందని, వారు హామీకూడా ఇచ్చారని శ్రీ పి. నారాయణ అంటూ, ఎట్టి పరిస్థితులలోనూ కాల్వను పదిలే ప్రసక్తి లేదని ఆయన అన్నాడు.

వైరుంటు విత్తనాలు అందించే విషయమై మరోవిలేఖ ప్రశ్నించగా దురదృష్టవశాత్తు ఇక్కడి సింగిల్ విండోకు కోట్టేస్టేఉన్నకారణంగా ఎన్నికలుజరుగలేదు. విత్తనాలు సరఫరాచేసే బాధ్యత కో-ఆపరేటివ్‌వ్యాంకు మేనేజర్‌దే ఆ విషయం మనకు సంబంధంలేదు. కాని విత్తనాలు సరఫరాలేక పోవడంతో వైరుంటు ఆందోళన చెందుతున్నారు. ఈ విషయములో వైఅధికారులతో చర్చిస్తానని శ్రీ పి నారాయణ సమాధాన మిచ్చారు.

ఈ మండలంలో జరిగే అభివృద్ధి కార్యక్రమాలకు మెదక్ పార్లమెంట్ సభ్యులు శ్రీ పి. మానిక్‌రెడ్డి, స్థానిక శాసనసభ్యుడు శ్రీ ఎం. రాజయ్య, అధికారులు, పార్టీ కార్యకర్తలు,సర్పంచ్‌లు అందరూ సహకరిస్తున్నారని శ్రీ పి. నారాయణ చెప్పాడు. (కం)

ఉద్యోగుల హక్కుల్ని కాలరాస్తున్న ప్రభుత్వం

బోధన్ జులై 20 : గత రెండు సంవత్సరాలుగా రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులను వ్యతిరేక ధోరణలో చూస్తూ వారి హక్కులను కాలరాస్తున్నదని తెలంగాణా నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు శ్రీ టి.స్వామిఖాదం అన్నారు.

గతశనివారంనాడు బోధన్ ఎన్. జి. ఓ హోమ్‌లో ఏర్పాటైన సమావేశంలో ఆయన మాట్లాడారు. నాన్‌గెజిటెడ్ ఉద్యోగుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న వైఖరి వల్ల దాదాపు 7 లక్షల మంది ఉద్యోగులు జీవితకాల పరిస్థితుల్ని ఎదుర్కొంటున్నారని శ్రీ స్వామిఖాదం. రాష్ట్ర ప్రభుత్వాన్ని విమర్శించారు.

గతంలో సమ్మెలు, ధర్నాలు మూలముగా ఉద్యోగులు అనేక సమస్యలను ఎదుర్కొనడం జరిగిందని ఇకనుండి ఉద్యోగులకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా సమస్యల పరిష్కారానికి అచితూచి అడుగువేస్తామని ఆయన తెలిపారు.

ఉద్యోగుల హక్కుల్ని భంగపరుస్తూ వారి జీతాల్ని తెల్చి తీస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి తగినరీతి చేసే రోజు వస్తుందని ఆయన ఆవేశంగా అన్నారు.

ఎన్. జి. ఓ. లకు గృహనిర్మాణం కోసం లోనులు ఇప్పించేందుకు తమ వంతు కృషిచేస్తామని టి. ఎన్. జి. ఓ కార్యదర్శి శ్రీ ఎ. క్రిష్ణారెడ్డి హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల ఎల్. టి.సి (ఎల్ట్రావెలింగ్‌కన్సెషన్)ని రద్దు చేస్తున్నట్లు ప్రకటించడం పట్ల ఆయన నిరసన వ్యక్తంచేశారు.

సమావేశంలో జిల్లా టి. ఎన్. జి. ఓ. నాయకులు రాజారాం కూడా ప్రసంగించారు. స్థానిక టి. ఎన్. జి. ఓ కార్యదర్శి జగజీవన్‌రావు నివేదిక సమర్పించారు.

లాభసాటికాని సెక్షన్లు : కొత్త సెక్షన్లపై ఆంక్షలు

అదోని, జూలై 20 : కాలేజీలలో లాభసాటికాని సెక్షన్లు, కొత్త సెక్షన్లు ఏర్పాటుపై ప్రభుత్వం ఆంక్షలు విధించినట్లు తెలిసింది. ఇంటర్మీడియేట్, డిగ్రీ క్లాసులలో ద్వితీయ భాషగా ఉర్దూ, కన్నడ భాషలలో కనీసం 25 విద్యార్థులుంటేనే సెక్షన్ కొనసాగించాలని అలా లేకపోతే ఆ సెక్షను రద్దు చేయాలని ప్రభుత్వం ఇటీవల కాలేజీలకు ఆదేశాలను జారీ చేసింది.

అలాగే హిందీభాషనుఅభ్యసించువారు 25 కు తక్కువ వుండకూడదని ప్రభుత్వం ఆదేశించింది. ఇంటర్మీడియేట్ సైన్సు గ్రూపులో 30, ఆర్ట్సులో 40 మంది విద్యార్థులుంటేనే సెక్షను కొనసాగించాలని ప్రభుత్వం ఆదేశం. ప్రభుత్వం ఒక వైపు విద్యాభివృద్ధి చేయాలని అంటూ మరొక వైపు ఈ ఆంక్షలు విధించడం వలన ప్రభుత్వం రెండు నాల్కల ధోరణి విదిత మవుతూందని పలువురు విమర్శించడం జరుగుతూంది.

ఈ ఆంక్షలు కొత్తగా ఏర్పడిన కాలేజీలకు పెద్ద దెబ్బ అదోనిలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీ (డాక్టరు)కి హిందీక్లాసు గ్రూపులకు విద్యార్థినుల సంఖ్య 25 కు మించి వుండరని, అలాంటప్పుడు తమ పిల్లలకు ఎలా చదివించాలో తెలియక తల్లి దండ్రులు అందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం వెంటనే ఈ ఆంక్షలను ఉపసంహరించుకోవాలని తల్లి దండ్రులు, ఉపాధ్యాయులు కోరుతున్నారు. (కం)

ఎన్నికలు హుళక్కి

బోధన్, జులై 20 : బోధన్ మండలం శ్రీనివాసనగర్ గ్రామపంచాయతీలోని 9, 10 వార్డులకు జూన్ 30న జరగాల్సిన ఎన్నికలు అభ్యర్థులు దొరకకపోవడంతో వాయిదావడ్డాయి. గత పంచాయతీ ఎన్నికలలో ఈ రెండు వార్డులను ఎస్.టి. అభ్యర్థులకు కేటాయించారు, అయితే అప్పుడు కూడా ఎస్. టి. అభ్యర్థులెవరూ నామినేషన్లు దాఖలు చేయకపోవడంతో రెండు వార్డులలో ఎన్నికలు వాయిదా పడ్డాయి. ఎస్. టి. ఓటర్లు లేనందా ఆ వార్డులను వారికి ఎందుకు కేటాయించారోనని విదారంగా ఓటర్లు విదితా తయారు చేసే సమయంలో ప్రభుత్వం రెండువుకోవంతు రెండు సీజన్‌లో గ్రామ నికి వచ్చిన షెడ్యూల్డ్ తెగలవారి పేర్లను జాబితాలో చేర్చారని అయితే ఎన్నికల సమయానికి వారంతా తమ తమ గ్రామాలకు వెళ్ళిపోయారని తెలిసింది.

మొదట ఇలా జరిగినా ఎన్నికల కమిటీ తిరిగి 9, 10 వార్డులను ఎస్. టి. లకే కేటాయిస్తూ 2 వ సారి నోటిఫికేషన్ జారీ చేసింది. మళ్ళీమునుపటి పరిస్థితి ఎదురైంది. అభ్యర్థులెవరూ లేక పోవటంతో ఎన్నిక తిరిగి వాయిదాపడింది.

రెండు వార్డులలోను ఎస్. టి. లు ఎవరూ లేనప్పటికీ రెండవసారి కూడా తిరిగి వారికే వార్డులను కేటాయిస్తూ నోటిఫికేషన్ జారీచేయడం హాస్యాస్పదంగా ఉందని శ్రీనివాసనగర్ గ్రామస్థులు వ్యాఖ్యానించారు.

గ్రామం విడిచివెళ్ళిపోయిన షెడ్యూల్డ్ తెగలవారి కోసం ఎదురుచూడకుండా ఈ వార్డులను ఇతరులకు కేటాయించి చెందనే ఆ వార్డు సభ్యులను ఎన్నుకునే అవకాశం కల్పించాలని వారు కోరుతున్నారు.

జంతువులద్వారా సంక్రమించే వ్యాధుల నివారణకు చర్యలు

వరంగల్, జులై 20 : ప్రఖ్యాత శాస్త్రజ్ఞుడు లూయిస్ పాస్చర్ 166 వ జన్మదిన ఉత్సవాన్ని ఈనెల ఆరవ తేదీన వరంగల్ పశు ఆరోగ్య కేంద్రములో జూనాటిక్ దినోత్సవంగా జరుపుకున్నారు. జంతువులవలన కీటకములవలన మానవునికి సంక్రమించే వ్యాధులను గూర్చి ఈ సమావేశంలో పాల్గొన వారు తమ తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు.

ముఖ్యంగా కుక్కలు, పందులు, కోడులవలన సంక్రమించే వైరస్ మానవుని ఆరోగ్యానికి విఘాతాన్ని కలిగించడం పట్ల పలువురు ఆందోళన తెలిబుచ్చారు. అయితే ఈ కారణముగా ఇటువంటి జంతువులను సమూలంగా నాశనం చేయటం ఎంతమాత్రం సబబు కాదని ఉద్దేశ్యపూర్వకంగా ఈ జంతువులు వైరస్ సోకడానికి ప్రయత్నం చేయటం లేదని అందువలన జంతుజాతిని నాశనం చేయకుండా వైరస్ నివారణకు ఉపాయాలు కనుగొనాలని మరికొందరు విజ్ఞాన వంతులు భావించారు. కుక్కలను తరిమివేయడం వలన సమస్య సమిసిపోదని ఒక పట్టణంలో కుక్కలను తరిమివేయగా వాటిస్థానే కోచేట్లు ఆ పట్టణాన్ని ఆక్రమించి ప్రజలను కష్టాంపాలు చేసిన ఉదంతాన్ని ఈ సమావేశంలో పాల్గొన్న వరంగల్ మున్సిపల్ కమీషనర్ శ్రీ కృష్ణమనాయుడు తెలిపాడు.

వందులకు, కుక్కలకు, కోడులకు వైరస్ నిరోధకటీకాలు ఇచ్చినట్లయితే ఈ జంతువులు మానవునితో సహజీవనం చేయుటకు ఎలాంటి ఆటంకం ఉండదని మరికొందరు సూచించారు. యజమానులు ప్రతి ఆడ నెంకోకసారి తమ పెంపుడు కుక్కలను పశు ఆరోగ్య కేంద్రంలో వైద్య పరీక్ష కొరకు పంపవలెనని రాష్ట్ర పశుసంవర్ధక శాఖ వ్యాధిని అదుపుచేయుటకు తగిన చర్యలు తీసుకోవాలని పశు ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న వైద్యులు సలహా ఇచ్చారు.

ఒక కుక్కకు తన యజమాని వలన టిబి వ్యాధి సంక్రమించిన ఉదంతాన్ని స్థానిక పాల ఉత్పత్తి కేంద్రం డిప్యూటీ డైరెక్టర్ శ్రీ నాగేశ్వరరావు తెలిపారు, జంతువులనుండిమానవుకివ్యాధు లుసంక్రమించడమే కాకుండా మానవునిద్వారా కూడా జంతువులకు వ్యాధులు సోకే అవకాశం ఉన్నట్టు అయన తెలిపారు.

స

పెట్టుబడి పెట్టి స్థితిగతులు మారుస్తా : ముద్రగడ

కాకినాడ, జులై 20 : రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి. రామారావుపై తాను చేసిన ఆరోపణలను వదలిలో ఉన్న సుప్రీంకోర్టు జడ్జిచే పర్యవేక్షణ చేయించిన ఎడల వాటిని రుజువు చేయగల తాను సిద్ధంగా ఉన్నట్లు రాష్ట్ర హోంశాఖ రవాణా మంత్రి శ్రీ ముద్రగడ పద్మనాభం మంగళవారంనాడు తూర్పు గోదావరిజిల్లాలోని కిర్లంపూడి (స్వగ్రామం)లో జరిగిన పత్రికా విలేఖరుల సమావేశంలో చెప్పుకొచ్చారు.

రాష్ట్ర శాసనసభ్యుల సమావేశములో ప్రతిపక్ష నాయకుల సమక్షంలో తాను చేసిన ఆరోపణల తాలూకు ఫైళ్లు సమర్పించిన యెడల రుజువు చేయటకు సిద్ధంగా ఉన్నానని ఆయన చెప్పుకొచ్చారు.

ప్రకాశం ఏర్పాటుపైనగానీ, రేపు కొన్ని పత్రికలలో దీనిపై కొంతమంది వ్యక్తులతో తాను చర్చించినట్లు వచ్చిన వార్తలు పూర్తిగా నిరాధారమని ఖండించారు.

రాష్ట్రవ్యాప్తంగా రోడ్డు రవాణాసంస్థ సుమారు 12 వేల బస్సులు నిర్వహిస్తుండగా అదనంగా మరో 300 ప్రైవేటు బస్సులను కార్పొరేషన్ తీసుకొనుట ముఖ్యమంత్రి తనకు కావలసిన వారికి ఆర్థిక సహాయం చేయడానికే నని శ్రీ పద్మనాభం చెప్పుకొచ్చారు.

తనపాత రాష్ట్రంలో రెండే రెండు కులాలని, ఒకటి అధికార కులం కాగా, రెండవది దారిదోపిడీ కులమని, ఆ రెండవ కులం వారికి తన సేవలు అందిస్తూవారితో భాగస్వాములుగల తన ధ్యేయమన్నారు.

బస్సు రూట్ల జాతీయ కరణలో శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం లలో అన్ని రూట్లు జాతీయంచేసి ఒక్క రూటు కూడా ప్రైవేటు వ్యక్తుల చేతుల్లో ఉండరాదని ఆదేశించిన ముఖ్యమంత్రి కృష్ణా జిల్లాలో రూట్లను జాతీయీకరణ చేయవలసివచ్చినప్పుడు ప్రైవేటు వ్యక్తుల అదీనంలో దొంక రూట్లన్నీపోతో సుమారు 90 కిలోమీటర్లు దూరం కలిగి 24 అడుగుల వెడల్పు కలిగిన మంచి ఆదాయం వస్తున్న రూట్లను పార్టీకి లక్షరూపాయలు బస్సుఅవార్డు పద్దు విరాళం ఇచ్చారు గనుక వాటిని జాతీయం చేయవద్దు, అవసరమైతే రూటు నవరణ చేద్దామని ముఖ్యమంత్రి తనతో అన్నారనీ, ఆ సవరణ ఒక్క కృష్ణా జిల్లాకు మాత్రమే పరిమితం కాకుండా ఇతర జిల్లాలకు కూడా వర్తింపచేయాలని కోరగా ఆయన అంగీకరించక పోవుటతో మా మధ్య వివాదాలు పెరగగా, వాటిని అసరాగా తీసుకుని కొంతమంది గోరంతలు కొండంతలుగా ముఖ్యమంత్రికి చెప్పడం జరిగిందన్నారు.

ఇదే విధంగా పాకిస్థాన్‌లో ఒకటి నుండి 118 వరకు నోటిఫికేషన్లు వరంగల్, నిజామాబాద్ జిల్లాలలో రూట్ల జాతీయకరణకి ఆర్.టి.సి. మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ విజయరామారావు నోటిఫికేషన్ చేసిన అనంతరం అందుకొన్ని రూట్లు వారిబంధువులకు చెందినవివుండగా వారి కులానికిచెందిన శాసనసభ్యులు శ్రీ విద్యాధరరావు, బి.జె.పి కి చెందిన శ్రీ విద్యాసాగరరావుల ద్వారా ఆ బస్సు రూట్ల జాతీయకరణ తాను రవాణామంత్రిగా డిరిల్ చేసేహక్కు ఉన్నదనిచెప్పి అనేక రనమీద చేయటకు యత్నించగా అందుకు తాను అంగీకరించలేదనే దుర్గరో శ్రీ విజయరామారావు ముఖ్యమంత్రికి చాడీలు చెప్పడం జరిగిందని శ్రీ పద్మనాభం చెప్పుకొచ్చారు.

ఉత్తరాంధ్రాలో బస్సురూట్ల జాతీయకరణకి 500 మారిన బస్సులు ప్రవేశపెట్టుటకు మంజూరు అవసరం, కాగా మరో 200 బస్సులు కూడా అదనంగా మంజూరు చేయడం జరిగిందన్నారు.

అదనంగా మంజూరు చేసిన బాకీకి దపదఫాలుగా రద్దు చేయటం ప్రారంభించారని శ్రీ పద్మనాభం చెప్పుకొచ్చారు.

మంత్రి శ్రీ డి. సత్యనారాయణ తనపై చేసిన ఆరోపణలు ప్రస్తావిస్తూ శ్రీ సత్యనారాయణ సొంత జిల్లా విజాగ్ లో 56 మంది కల్లుగీత పనివారితో ఏర్పాటు చేసిన సొసైటికి 28 వేల బాకీ తన చెట్లు పాడలేకుండా ఇచ్చుట చట్టవిరుద్ధం కావున వాటిపై స్టే యివ్వడం జరిగిందని, అనంతరం మంత్రి సత్యనారాయణపై ఎ. సి. బి. విజిలెన్సు విభాగంలో అప్పట్లో అనేకగా ఉన్న శ్రీ విజయరామారావు రిపోర్టుల ఆధారంగా ముఖ్యమంత్రి ఆదేశంపై తాను స్టే వెకేట్ చేసి ఆయనకి పెట్టగా 20 లక్షల రూపాయల ఆదాయం లభించిందని, అది ముందే పాడి ఉంటే 40 లక్షల రూపాయల ఆదాయం వచ్చివుండేదని శ్రీ పద్మనాభం చెప్పుకొచ్చారు.

అదేవిధంగా శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం జిల్లాలో బస్సురూట్ల జాతీయకరణపై వివారణ ఫిబ్రవరి 87న ప్రారంభించి జులై వరకు అయిదు నెలలు మంత్రి శ్రీ సత్యనారాయణ ట్రాన్స్‌పోర్టు మంత్రిగా ఉన్నంతవరకు విచారణ జరుగుతూ ఉండగా, అదే కాలమున తనకు అప్పగించగా 13 రోజులలో విచారణ పూర్తిచేయడం జరిగిందని శ్రీ పద్మనాభం చెప్పుకొచ్చారు.

కాకినాడలోని ఆర్.టి.సి. డివిజనల్ మేనేజర్ ఎస్.సి. కావున తాను ఆయనను అదిలాబాద్ బదిలీ చేయించారని మంత్రి శ్రీ సత్యనారాయణ చెప్పుకొచ్చారు.

వదంతి పుకారుకైనా విషయమునే, తాను మంత్రిగా మార్చి28న రాజీనామాచేయగా సుమారు రెండు నెలల అనంతరం మే 25న ఆయనని బదిలీచేయడం జరిగిందని దీనినిబట్టి వాస్తవపరిస్థితులు మీకు అర్థం కాగలవని శ్రీ పద్మనాభం అన్నారు.

తనయొక్క భవిష్యత్ కార్యక్రమం గురించి ప్రస్తావిస్తూ రామారావు మహాసభలో నాయకులు తమ సంఘంయొక్క కోర్కెలు అమలుకు ఆగస్టు 10వ తేదీ వరకు ప్రభుత్వానికి గడువు ఇవ్వడం జరిగిందని, అనంతరం వాటి తీరుతనే కార్యక్రమంలో రాష్ట్రంలోని వివిధ మండలాలలో పర్యటించి ఇతర కులాల వారికి పరిస్థితి వివరించగలనని శ్రీ పద్మనాభం అన్నారు.

ఈ సమావేశంలో కాపేపల్లిగూడెం పురపాలక సంఘం అధ్యక్షులు శ్రీ తుంటి సత్యనారాయణ, రాష్ట్ర తెలంగాణ, కాపు, బలిజ, ఒంటరి కులాల సంఘ అధ్యక్షులు శ్రీ ఆకుల శివయ్యనాయుడు కూడా పాల్గొన్నారు. (వి)

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

జైలుకే జైలు

విజయవాడ, జులై 20 : విజయవాడ జైలు ప్రస్తుతం జైలులో పెట్టబడి వుంది.

విజయవాడ తూర్పు నియోజకవర్గం కాసన పద్మరావు వంగవీటి మోహనరంగా రావు ఒక హత్య కేసులో కుట్రదారుగా జూన్ 10 నుంచి ఇక్కడి జైలుకు రిమాండ్ అయివున్న విషయం విదితమే.

రంగాను వేరే జైలుకు తరలించాలన్న ప్రయత్నాలు జరుగుతూండటం, అటువంటి జరిగితే ప్రతిఘటిస్తామని కాంగ్రెస్ పార్టీకిచెందినవారు, కాపునాడు పెద్దలు ప్రకటించి ఉండటంతో 17 అర్ధరాత్రి నుంచి జైలు చుట్టూ 200 మీటర్ల మేర 144 వ సెక్షన్ క్రింద నిషేధాజ్ఞలు విధించబడి ఉన్నాయి.

జులై 10 న కాపునాడు జరిగిన రోజున జైలు రోడ్డుకిరువైపుల జాడ్యపుల్ పెట్టి మోకులతో బందించి బందోబస్తు నియమించారు. అక్కడ్నుంచి కావడంలో ఎవరూ పట్టించుకోలేదు.

ఇప్పుడు 19 ఉదయం నుంచీ ఈ రోడ్డును మళ్ళీ దిగ్బంధం చేయడంతో పలు వ్యాఖ్యానాలు అందుతున్నాయి.

ఆ రోడ్డులో ఒక బ్యాంకు, ఒక సినిమాహాలు, రెండుమూడు టీ స్టాల్స్ వగైరా ఉన్నాయి.

స్థానిక సీనియర్ న్యాయవాది శ్రీ కర్నాటి రామమోహనరావు వ్యాఖ్యానిస్తూ, ఈ రోడ్డును దిగ్బంధం చేయడాన్ని బందించారు. 144 వసెక్షన్ విధించాల్సినంత అగత్యమేలేదని ఆయన అభిప్రాయ పడ్డాడు.

ఆ రోడ్డును తిరిగిందిగ్బంధించినంతటి పరిస్థితి ఏదీలేదని, ఇంతవరకు ఏఅవాంఛనీయ సంఘటన జరగలేదని, కాపునాడు జాడ్యపుల్ ప్రశాంతంగా జరిగిపోయిందని, ఇప్పుడు ఇలా రోడ్డును దిగ్బంధం చేయడం ప్రజలను అగౌరవ పరచటమేగాక భయానక వాతావరణాన్ని సృష్టించడమే అవుతుందని ఆయన పేర్కొన్నారు.

ఏపీకాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ వాడ్రేవు లక్ష్మీనరసింహమూర్తి, నగర పాలక సంస్థలో సభా నాయకుడు శ్రీ మహాదేవు రామారావు రోడ్డును దిగ్బంధించడం లోచదివినమని పేర్కొన్నారు.

నగర పాలక పంస్థ అనుమతిలేకుండా రోడ్డును దిగ్బంధం చేయడం చట్టవిరుద్ధమని శ్రీ రామారావు పేర్కొన్నారు.

బియ్యం ధరలు తగ్గాలంటే...

విజయవాడ, జులై 20 : బియ్యం ధరలు తగ్గాలంటే జిల్లాల పద్య రవాణాలపై ఆంక్షలు రద్దు చేయాలని, పన్నులు తొలగించాలని ఆంధ్రప్రదేశ్ రా స్ ప్రేడింగ్ రైస్ మిల్లుల సంఘం అధ్యక్షుడు శ్రీ తుమ్మల గోపాల కృష్ణయ్య తెలిపారు.

ఆయన ఒక ప్రకటనలో ఇలా పేర్కొన్నారు.

బియ్యం ధర రకాలను బట్టి కిలో 4 నుంచి 7,8రూపాయలు పెరిగినట్లయింది. ఈ ధరలు తగ్గడానికి పలువుడు పలు సూచనలు చేసినప్పటికీ ఏవీ ప్రభుత్వం పట్టించుకోకుండా మొండిగా ప్రవర్తిస్తూ అన్నపూర్ణలోని ప్రజలను కృత్రిమ కరువు సృష్టించి గడ్డితినిస్తూ వుంది. బియ్యం పంపిణీలో అనేకమైన ఎచ్చి మార్పులు చేస్తూవుండగానే ధరలను అదేలేక పోతూవుంది.

బియ్యంధరలు తగ్గ అందరికీ చౌకగా అందుబాటులోకి రావాలంటే మార్కెట్ బియ్యాలకు ఇతర రాష్ట్రాలకు దిగుమతి పర్మిట్లు ఆపాలి. పెద్దమొత్తాలు నిల్వజేసిన రైతులనూ, రైస్‌మిల్లర్లనూ, కొంతపరిమిత విధిస్తూ మిగిలిన ధాన్యం, బియ్యం, జొన్నలు, సజ్జలు వగైరాలను విధిగా అమ్మునట్లు చర్యలు తీసుకోవాలి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలవద్ద పంపిణీకి వున్నబియ్యం వగైరాలను మిగులు ప్రాంతాలలో పంపకుండా పట్టణాలూ కరవుగల ప్రాంతాల్లో పంపాలి. అవికూడా పనువువచ్చ, ఆశవచ్చ కాకుండావారందరికీ నెలకి కార్డుకు పది కేజీల చొప్పున బియ్యాలి. కేజీ మూడు రూపాయలకు బియ్యాలి. మన రాష్ట్రం నెలపంకు ఒక్క లారీకూడా పోకుండా గట్టి ఏర్పాటులు చేయాలి. ఇలాచేస్తే కరవుగల ప్రాంతాల్లోకూడా 4నుండి 5రూపాయలకే బియ్యం అందరికీ అందుతాయి. మిగులు ప్రాంతాల్లో కిలో 3రూపాయల నుండి మంచిబియ్యం నాణ్యతగల్గినరకాలే అందుతాయి.

మనకు కావలసినన్ని ధాన్యం ఇపుడు వున్నాయి. పంపిణీలో మైమార్పులు చేస్తే కొత్త పంట వచ్చేవరకూ మనకు కరువే వుండదు. కేంద్రాన్ని 3 లక్షల ఇవ్వమనటం పనికిమాలిన కోర్కె. కేంద్రం వద్దా లేవు బియ్యాలనికి, 2-70 కి పనుపు వచ్చ కార్డుంకు బియ్యం యివ్వమనటంగానీ, పచ్చకార్డుంకు తగ్గించవద్దనటంగానీ, ఆచరణలో పనికివచ్చే సూచనలు కావు.

ఆదిలాబాదు రిపబ్లికన్ పార్టీ నాయకుని విమర్శ

ఢిల్లీంపల్లి, జులై 20

హరిజనులకు ఆలయ ప్రవేశం యివ్వరాదని పూరి శ్రీశంకరాచార్యులు చేసిన ప్రకటనను రిపబ్లికన్ ఆదిలాబాదు జిల్లా శాఖ కన్వీనరు పామర్తి పీచయ్య ఖండించారు. అస్పృశ్యత నివారణకు జీవితమంతా పాటుపడిన శ్రీ అంబేద్కర్‌ను శ్రీ శంకరాచార్య అవమానించినట్లు కాగలదన్నారు. ఇటువంటి ప్రకటనలు పూరి పీఠాధిపతులు చేయకూడదని సూచించారు.

ఈ నెల 24న శ్రీరాంసాగర్ సి.ఎ.డి.ఎ. సమావేశం

ఆదిలాబాద్, జులై 20 :

శ్రీరాంసాగర్ ప్రాజెక్టు : కమాండు ఏరియా సి. ఎ. డి. ఎ. సమావేశం వాయిదా పడింది. ఈ నెల 24న జరుగుతుందని చీఫ్ ఇంజనీరు ధారూర్ కాంప్ నుండి తెలిపారు.

గుర్తుంచుకోండి

మీపన్ను రిటర్న్‌లను దాఖలుచేయవలసినతేది

అదాయం పన్ను, సంపద పన్ను రిటర్నులను దాఖలు చేయవలసిన ఆఖరి తేదీ : జూన్ 30

అయితే మీరు ఏదైనా వ్యాపారం లేక వృత్తిలో ఉన్నట్లయితే, మీ అకౌంటింగు సంవత్సరం ముగిసే నెలకి నుంచి 6 నెలలు ముందుగా మీ ఆదాయానికి సంబంధించిన రిటర్నును దాఖలు చేయవలసిన, ఆంటే మీ అకౌంటింగు సంవత్సరం మార్చి 31వ ముగిసినట్లయిన, మీ రిటర్నును దాఖలు చేయుటకి ఆఖరి తేదీ జులై 31

ఆఖరి తేదీ వరకు ఎందుకు వేచి ఉండాలి! వాటిని వెంటనే దాఖలుచేసి, విశ్రమించండి!

మీకు తప్పనిసరి పరిస్థితి వల్లనైతే రిటర్నులు సిద్ధంగా లేవని, దానిని పూరించండి. మీ పరిధులలో ఇచ్చిన లాస్ట్ తేదీను లేక ఆఖరుటాస్క్ తేదీనకు కార్యాలయంలోని సిబ్బందికంటే ముందు కనీసం రెండు రోజుల్లో పూర్తిగా పూరించండి.

మీ రిటర్న్ ప్రకారం చెల్లింపవలసిన పెల్పే అసెస్మెంటు పన్నులకు జమచేయటాన్ని, దాన్నిదాఖలుచేసేముందుగా, గుర్తుంచుకోండి.

ఆదాయపన్ను డిపార్ట్‌మెంట్

కి.వి (ఆదాయపన్ను పథకం)

davp 88/249

మునిసిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైద్రాబాద్

కమిషనర్ వారి కార్యాలయం

(సెంట్రల్ స్టేషనరీ సెక్షన్)

నం. 1/CSI/88-89/39 తేది : 15-7-1988

టెండరు నోటిఫికేషన్

విషయం : టెండర్లు-ఎం.సి.హెచ్-సెంట్రల్ స్టేషనరీ సెల్-1988-89 సంవత్సరంలో స్టేషనరీ మరియు పేపర్ ఐటంల సప్లయి-టెండర్లు కోరుటకు గురించి :

* * *

31-3-1989లో అంతమయ్యే ఆర్థిక సంవత్సరంలో స్టేషనరీ మరియు పేపర్ అయిటంలను సరఫరాచేయుటకై సమూహాలలో సహా నీలు చేసిన టెండర్లు కమిషనర్, మునిసిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైద్రాబాద్ వారి చిరునామాకు కోరబడుచున్నవి. నీలుచేసిన టెండర్లు కాంప్లెక్స్ బిల్డింగ్ ఎం.సి.హెచ్ టాంక్‌బండ్ రోడ్, హైదరాబాద్‌నకు 1988 ఆగస్టు31వ తేదీ నాడు మ. 3 గంటలకు లేదా అంతకుముందుగా యీ క్రింది సంతకందారునికి చేరవలెను. గడువు టెండర్లు అదేరోజున మ. 3.00గంటల తర్వాత అడిషనల్ కమిషనర్ (అడ్మినిస్ట్రేషన్) వారిచేగాని, లేదా వారిచే అధికారమివ్వబడిన మరొక అధికారిచేగాని, హాజరైన టెండరుదార్ల సమక్షంలో తెరువబడును.

టెండరు డాక్యుమెంటు దరావస్తుసొమ్ము క్రింద గ్రూపు 'A' అయిటంకు రూ. 10,000/- గ్రూపు 'B' అయిటంకు రూ' 5000/- గ్రూపు 'C' అయిటంకు రూ. 8000/- లను కమిషనర్, ఎం.సి.హెచ్, వారి పేర్న మునిసిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాద్ యొక్క ''నాన్-మునిసిపల్ ఫండ్''కు చెందిన పబ్లిక్ డిపాజిట్ అకౌంటు క్రింద స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ బ్రాంచి, ఎం.సి.హెచ్ కాంప్లెక్స్‌నిల్డింగ్, టాంక్‌బండ్‌రోడ్ హైదరాబాద్‌నందు ఫలానా ద్వారా చెల్లించవలెను. టెండర్లలో పాటు పై మొత్తాలను విడివిడిగా గాని, లేదా ఒకే మొత్తంగాగాని ధరావస్తు పలానాలు పంపవలెను. ఏ కారణాలవల్లనైతేనేమి యీ కార్యాలయంలో గత యేడాదికి చెందిన దరావస్తుసొమ్ము వున్నపక్షంలో ఆ మొత్తం యీ టెండరుకు పరిగణించడం జరుగదు. దరావస్తు సొమ్మును బ్యాంకులో వగదుగా చెల్లించవలెను. చెక్కులు, బ్యాంకు డ్రాఫ్టులు వగైరాలు అంగీకరించబడవు. 31-3-89లో అంతమయ్యే సంవత్సర కాలంలో ఆయా సమయాలలో సరఫరాలుచేసిన బిల్లు నందు సెక్యూరిటీ డిపాజిట్ క్రింద 7½% సొమ్ము మినహాయించుకోవడమను, విజయం పొందిన టెండరుదారుడు దరావస్తుసొమ్ము మరియు సెక్యూరిటీ డిపాజిట్లు కాంట్రాక్టు కాలం సంతృప్తికరంగా ముగిసేవరకు తిరిగి యివ్వబడవు.

టెండరుదారులు షెడ్యూలుసందుగల ప్రతి ఐటంనకు నిర్ణీత ప్రాంతు మరియు మిల్లు వగైరాల ప్రకారం ఒకే రేటును అక్షరాలలోను అంకెలలోను తెలుపవలెను. లేని పక్షంలోరేట్లు పరిశీలింపబడవు.

టెండరుకు చెందిన టెండరు షెడ్యూలు పారం మరియు నిబంధనలు గడువు సంతకం చేయకపోయినను, దరావస్తు సొమ్ము చెల్లించినట్లు నివర్సనంగా పలానాను టెండరులో పంపకపోయినను టెండరు అంగీకరించబడదని టెండరుదారులు గమనించవలెను. టెండరు దారులు టెండరు పెట్టు సమయంలో సమూనాలు పంపవలెను. ఏ గ్రూపునకు రేట్లు కోట్ చేసినది పలానాదను స్పష్టంగా తెలుపవలెను. పేపర్ అయిటంలన్నింటికి టెండరుదారులు తయారుచేసినట్లు పేరు, టెండరు షెడ్యూలు పారం ప్రకారంగల బిడువు మరియు నైజాలను తెలుపవలెను.

1987-88 సంవత్సరానికి నిర్ణీత పారంలో తగిన అధికారులచే ధారీచేసిన ఇన్‌కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికేటును టెండరుతోపాటు పంపవలెను. ఇటువంటి సర్టిఫికేటు లేకుండా దాఖలుపర్చిన టెండర్లు పరిశీలింపబడవు. ఏకారణం తెలియజేయనవసరం లేకుండా ఏ టెండరునైనా పాక్షికంగాగాని, లేదా పూర్తిగాగాని అంగీకరించుటకు లేదా తిరస్కరించుటకు అధికారం అధికారి పొందియున్నాడు.

టెండరు షెడ్యూలు పారములను (బిడీ చేయబడదు). దీని బదులు కాంప్లెక్స్ బిల్డింగ్, ఎం.సి.హెచ్, ట్యాంక్‌బండ్ రోడ్, హైదరాబాద్ వద్ద నున్న మునిసిపల్ స్టోరు సేల్సు కౌంటరునందు చెల్లించి 1988 ఆగస్టు 30వ తేదీ వరకు ఎపని రోజునైనా ఉ. 11 మరియు మ. 3 గంటల మధ్య పొందవచ్చును.

కమిషనర్

ఎం. సి. హెచ్.

పద్మబంధు, తెలుగురత్న బిజ్జూ మాస్టార్

బొంబాయి, జులై 20 :

బొంబాయి ప్రాంతీయ పద్మశాలి మహాసభ దాదర్ శివాజీపుండిరం హాలులో సంఘం అధ్యక్షుడు శ్రీ టి. చిన్నయ స్వాతంత్ర్య సమరయోధుడు డా. బిజ్జా వెంకటేశం మాస్టర్‌కి ఘనంగా సన్మానం చేశారు. సంఘం అధ్యక్షులు శ్రీ చిన్నయ చందనకాంబూలాది పరిమళద్రవ్యాలను సమర్పించి శ్రీ వెంకటేశం మాస్టారుకి పద్మబంధు గాంధీ సేవా పరాయణ, పదూపర మార్గదర్శక అనే బిరుదులు ఇచ్చారు. ఇదివరకే వీరికి దర్మరక్షక, తెల్దారక్ష అనే బిరుదులు ఉన్నాయి. వీరి సేవా విశేషాలు హిందీ, తెలుగు భాషా కరపత్రాలలో పరిచయం చేశారు.

పాటలు పాడిన విద్యార్థినీ విద్యార్థులకు కార్పొరేటర్ శ్రీ దివాకర్ దావాతే బహుమతులు పంచారు. శ్రీ దశరథ మధుకుంపె అధ్యక్షత వహించారు.

గుజరాత్ ప్రాంతం పద్మశాలి రెండవ మహాసభ సందర్భంగా గుజరాత్‌లోని సూరత్ పట్టణ తెలుగు ఉపాధ్యాయులు బిజ్జు మాస్టార్‌కు పద్మశాలి ఏకాత్మహా అనేబిరుదు ఇచ్చి సన్మానించారు.

పద్మశాలి బాంధవుడు హాస్యనటుడు శ్రీ కె. కళాధర్ మజాకా బినయం (జైమ్) ప్రదర్శన చేసి (వరంగల్లు) సభాసదులను విభ్రాంతి పరచారు.

శ్రీ బిజ్జూ మాస్టార్ బొంబాయి మహానగరంలోజూనియర్ కాలేజీకి గౌరవ ప్రిన్సిపాల్-హైస్కూలుకి డైరెక్టరుగా పనిచేస్తున్నారు-ఇట్టి కాలేజీలు ఏర్పాటు గురించి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ యన్. టి. రామారావులో ఎన్నోసార్లు సంప్రతించారు.

జంట నగరాలలో సినిమాలు

తెలుగు

భార్యా భర్తలు — సుభాష్, అంజలి, వెంకటాద్రి, యాదగిరి, నవరంగ్, మీరాడీలక్స్, శ్రీదేవి, పాపియేటర్, సత్యం, శ్రీనివాస (రామచంద్రాపురం)

జమదగ్ని — సంధ్య35, రాజేశ్వర్, అమరావతి, రామచంద్ర, తారకరామ, రాజధాని, గీత (రామచంద్రాపురం)

స్వర్ణకమలం — సప్తగిరి, ప్రకాశ్, ద్వారకామాయి, మీరా, శోభన, శ్రీరమణ, కోణార్క్, జ్యోతి (రామచంద్రాపురం)

కోడలుగ్గల — వెంకటేశ, మనోహర్, కీర్తిమహల్, సురేష్, రాఘవేంద్ర, మేనక

రాపుగారిల్లు — శాంతి, యమడికిమొగుడు — సుదర్శన్70, సర్కస్

మురళీకృష్ణుడు - శ్రీనివాస

వేగుచుక్క సగటుచుక్క - దీపక్, కృష్ణచిత్ర సుందర్,

ఖైదీ నంబర్ 786 - ఓడియన్,

భారతంలో బాలచంద్రుడు - సుదర్శన్ 35.

మర్షణ — దేవి 70

బ్రహ్మపుత్రుడు - సంధ్య 70.

పృథ్వీరాజ్ - వెంకటేశ్వర (పటాన్‌చెరు)

అంతిమతీర్పు - బాలాజి, స్వామి

బాలనాగమ్మ - ప్రతాప్

మిస్టర్ హీరో - సంపూర్ణ, రాజ్యలక్ష్మి

అభినందన — శారద

చట్టంలో చదరంగం — రాధిక

హిందీ

మహావీర — వెంకటరమణ

రామకృష్ణ70, నటరాజ్, మిలన్, కామ్ తిదనుల, రాజాడీలక్స్, షమా, రామ్, గోకుల్.

హమారా ఖాందాన్ — పరమేశ్వరి, మంజు, అల్కా, సంగీతా

ఏక్సర్‌ప్రాలిస్ (రామచంద్రాపురం)

వక్తీకీ అవాజ్ - రామకృష్ణ35.

నుర్మా భూపాలి — పద్మావతి అరాదన

ఘర్‌ఘర్‌కి కహానీ — రాయల్

ఎరౌండ్‌ది వర్ల్డ్ - మహేశ్వరి

సాథి - జమ్మూర్

నయాజమానా — పాలెన్

మిలన్ - లత

కట్టా — విమల్

అఖరీఅదాలత్ — సంతోష్

కయామత్ సేకయామత్‌తక్ - సప్న

షోలే — అశోక్. రామా

బైరాగ్ అనంతా

మర్‌మిటూర్ — పల్లవిడీలక్స్

చోరీ చోరీ — సూరజ్,

దాతురాణి — కృష్ణ

ఇంగ్లీషు

వయొలెట్స్‌అర్‌ట్లూ — స్టర్లింగ్

క్లబ్‌పారడైజ్ — షాలిమార్

దినిస్ ఆఫ్ అడమ్ అండ్ ఈవ్- వైట్‌లైన్,

రాకీ — సూర్యా 35

ది ఆర్మర్ ఆఫ్ గాడ్-ఈస్టర్70

బ్లాక్‌రోజ్ — లాంబా

ఫ్లూ — సంగీత70

దిమిస్ట్ - సూర్య 70

ది ఎమరాల్డ్ ఫారెస్ట్ — అనంద్

ఉదయం ఆటలు

తెలుగు

భార్యా భర్తలు - షాలిమార్

జమదగ్ని — రామకృష్ణ35

స్వర్ణ కమలం — కుమార్ 70, మంజు

సగటు మనిషి — శ్రీనివాస అజంతా, విమల్, మీరా, కోణార్క్

మురళీకృష్ణుడు — మనోహర్,

ఖైదీనంబర్ 786 — మహేశ్వరి, నటరాజ్

రౌడీ నెం. 1 - సంధ్య 70

ఐడి — సుదర్శన్ 35

బ్రహ్మపుత్రుడు — శాంతి

ప్రేమసాగరం — ఓడియన్,సురేష్

యుగంధర్ — దేవి 70

మర్షణ — తారకరామ,

రావుగారిల్లు — సంధ్య 35. ప్రకాశ్,

భారతంలో బాలచంద్రుడు — దీపక్, రాజేశ్వర్

అన్వేషణ - రాఘవేంద్ర

నిరసిరిమువ్వ - వెంకటేశ

అల్లరికృష్ణయ్య — గోకుల్

హిందీ

మహావీర - కమల్

రామ్‌అవతార్ — పద్మావతి

కట్టా — పరమేశ్వరి

కమాండో — రాయల్

ప్యార్‌మొహబ్బత్ — సప్న

పాప్‌కిదునియా — సంతోష్

ఘర్‌ఘర్‌కి కహానీ - షమా, రాజాడీలక్స్, రామ్

కయామత్ సే కయామత్‌తక్ — మిలన్

నుర్మాభూపాలి — రామకృష్ణ 70

వీర్‌కమల్ - శోభన

నగీనా — వెంకటరమణ

ఇంగ్లీషు

దిమిస్ట్ — సంగీత 70

ఎండ్‌లెస్ లవ్ — స్టర్లింగ్

దూరదర్శన్ ప్రసారాలంటే మొహంమొత్తిన నేపాలీలు

ఖాట్మండు, జులై 20 :

నేపాల్ రాజధాని ఖాట్మండు ప్రజలకు యింతవరకూ అక్రమంగా, దిగుమతి అయిన కొంతో చిత్రాలు వినోదాన్ని కలిగించేవి.

ఇప్పుడు వారికి మరో కొత్త కాలక్షేపం దొరికింది. అది నేపాల్ టి.వి. ప్రతి సోమవారం, శుక్రవారం ప్రసారమయ్యే సీరియల్ నాటకాలు కొంతో చిత్రాలకన్నా సూపర్‌హిట్ అయిపోతున్నాయట! ఇవి చూస్తూ వాటి వీడియో పార్లర్లు భారతీయ దూరదర్శన్ కార్యక్రమాలను కూడా పక్కకు నెట్టేస్తున్నారట!

అయితే పాపం నేపాల్ భౌగోళిక పరిస్థితుల వల్ల జాతీయ ప్రసారాలకు అవకాశం లేకుండా వుంది. ఖాట్మండ్ లోయలో 400కి.మీ.- ప్రాంతానికే ప్రస్తుత టి.వి. కార్యక్రమాలు పరిమితం.

ఈ టి.వి. సీరియల్ నాటకాలలో హాస్యం, ప్రేమ కథలకే ప్రాముఖ్యం. అయితే యింతకాలమూ తమ ప్రతిభను చూపే అవకాశంలేని నటులకు యిదో మంచి ఛాన్స్ అయింది.

నేపాల్‌లో గత 20ఏళ్ళలో 20 పలనచిత్రాలుమాత్రమేవచ్చాయి.అవన్నీ బొంబాయి సినీ కర్మాగారాల్లో తయారైన చిత్రాలకు యివి కార్బన్ కాపీలు. దీనితో విసిగిపోయిన ప్రేక్షకులకు దూరదర్శన్ కన్నా తమ టి.వి కార్యక్రమాలే ''బెటర్'' అనిపిస్తున్నాయట!

ఇరాక్ విమానం దాడి

వికోసియా, జులై 20 :: ఇరాక్ యుద్ధ విమానాలు ఇరాన్ దక్షిణ ప్రాంతములోని అహ్వాజ్ పట్టణంపై నేటి ఉదయం దాడిచేసి బాంబులు వేశాయని ఇరాన్ వార్తాసంస్థ "ఇర్నా" ప్రకటించింది.

విజయవాడ క్రిస్తురాజపురంలో భారీవర్షాలకు కొండచరియలు విరిగిపడి పూరిండ్లపై పడ్డాయి. అయితే అర్థరాత్రివారంగా ముందే జాగ్రత్తపడటంతో పెద్ద ప్రమాదం తప్పింది.

సవరణ

తి: 1-7-88 నాడు ప్రచురించబడిన అటోమొబైల్ పరిశ్రమ ప్రత్యేకాను బంధంలోని మల్లిక బ్యాటరీ సర్వీసు వారి ప్రకటనలో రీండ పేరును M.S. Sarathy Battery Service నుండి బదులు M.P. Sarathy Battery Serviceగా సవరించి చదువుకొనగలరు.

మిలిటరీఇంజనీర్ సర్వీసెస్

నువ్వేడా (కోరాపుట్) వద్ద అమలు జరుగుతున్న పనులతో స్టాటిక్ వాటర్ ట్యాంకుల ఏర్పాటునకు సంబంధించి పూర్తికాని పనులను పూర్తిచేయుటకుగాను కొందర్లు జారీ చేయుటకై తగిన తరగతికి చెందిన కంట్రాక్టర్ల నుండి కమాండర్, వర్క్స్ ఇంజనీర్స్, స్టేషన్ రోడ్, వాల్తేర్ ఆర్.యన్, విశాఖపట్టణం - 530004 వారిచే 27 జులై 1988 నాటికి దరఖాస్తులు కోరబడుచున్నవి. అందజాబితా రు. 3.20 లక్షలు (రూపాయలు మూడు లక్షల ఇరవై వేలు మాత్రమే)ఇతరవివరాలకై 20,జులై 88నాటి ఇండియన్ ట్రేడ్ జర్నల్‌ను చూడగలరు. davp 683(799)88

భారత ప్రభుత్వం

డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్పేస్

ఇంజనీరింగ్ మెయింటెనెన్స్ డివిజన్

పారెస్ట్రీ & హార్టికల్చర్ సెక్షన్

షార్ సెంటర్: శ్రీహరికోట

టెండర్ నోటీసు

No. SCF;EMD:PT/F&H/3/88-89 తేది: 27-6-88

యస్ ఏ ఆర్ ఒ టి కాంప్లెక్స్ వద్ద వివిధ భవనముల చుట్టూ తోటల నిర్వహించుటనికిగాను పీడబ్ల్యుడి, యంత్రయన్, రైల్వేలు మరియు రాష్ట్ర పిరభ్యుడింతు చెందిన తగిన తరగతి కాంట్రాక్టర్లనుండి సీలుచేసిన టెండర్లు కోరబడుచున్నవి. అందవా ఖరీదు: రు. 93,960/- పని పూర్తి కాలం: ఒక సంవత్సరం

క్రిమిలు సేవత్య గాయకుడు జేసుదాసు కార్యక్రమానికి త్యాగరాయ గాన సభలో వి వ్వె ను వెలిగిస్తున్న శ్రీటి. సుబ్బరామిరెడ్డి.

బరువు తగ్గడానికి సూట్‌లు బెల్టులు శుద్ధదండగ

న్యూఢిల్లీ, జులై 20 :

రోజుకి రెండు,మూడుపూట్లు ఆయాసపడే రీరకు దట్టంగా తినడం కంటె తక్కువగా 4. ఇంకా ఎక్కువ తడవలు తినటం దీ హా నికి మంచిదని శతకుడరాంమనోహర్‌లోహియాఆస్పత్రి వాక్టరు ఎ.కె. శర్మ సంహెచ్చరించారు.

ఉదయం బ్రేక్‌ఫాస్ట్ మా నే స్తే న్యాహ్నం అయ్యేవరకు ఆకలికి పొట్ట పకపకలాడుతూ ఉంటుంది. అవురావురంటూ ఉక్కిరిబిక్కిరి అయ్యేవరకు తింటే శరీరానికి ఇ ఇ ం పు వస్తుంది. అంటే పొట్ట పెరగటం, శరీరం పెరగ ఖ ఎక్కువవుతుంది.

డా. శర్మ 'బరువు, బలువు' అనే పుస్తకంలో పై విధంగా రాశారు.

మానవశరీరం కాలరీలకు బాంక్ లాంటిది. కా ల రీ ఇ ఖర్చుకాకపోతే శరీరంలో బలువు పెరిగి భారీగా తయారవుతాడు. రోజుకి 10కాలరీలు అదీ కంగా అవుతున్న కొద్దీ 10ఏళ్ళలో 10శేజీల బలువు పెరిగిపోతుంది.

శరీరం బలువులో 12నుంచి18శాతం కంటె కొవ్వుపదార్థం ఎక్కువయితే బలువు ఎక్కువవుతుంది. మగవాళ్ళలో కొవ్వుపదార్థం 20శాతం ఆడవాళ్ళలో 30శాతం ఉంటే శరీరం ఊరిపోవడం తథ్యం.

కొవ్వుపదార్థం మొదట్లో మగవాడికి పొట్టలో పేరుకుపోతోంది, అదినెమ్మదిగా పొట్టపైభాగం, ఛాతీ, వీపు,మెడ, వెనుకభాగం, తొడలు, చేతులకి, చేతుకుంటుంది. ఆడవారికి కొవ్వుపదార్థం మొదలు పిరుదులో మేటవేస్తుంది. దాని త ర వా త మగవారిలాగే పైనచెప్పిన రీతిగా వ్యాపిస్తుంది.

పిల్లలు బొద్దుగా, భారీగా ఉన్నారంటే అది వారికి భంగ్రమించిన వారసత్వం. ఇక పెద్దవాళ్ళకి బలువు 35సంవత్సరాల తరవాత వస్తుంది. పీతదాకారోజా లాగిస్తూ ఉంటే ఏమవుతుందిమరి.

బలువెక్కువున్న కొద్దీ శక్తి క్షీణిస్తుంది. ఆరోగ్యం పోతే ఆయుక్షణం తప్పదు. ఈలోగా డయాబెటిక్స్, రక్తపోటు, గుండె జబ్బు, సెర్విజెల్ హెమరేజ, గాల్‌బ్లేడరు జబ్బులు, వర్మ వ్యాధులు, మూత్రపిండాల రోగం, శరీరసౌష్టవం తగ్గడం, లైంగికవాంఛ ఇంకిపోవడం మొదలైన రోగాలలో ఏదో ఒక దానిని సంపాదించుకొని మూటగట్టుకొని చివరికి తమలో తీసుకుపోతాడు.

ఆడవాడు లావెక్కితే పురుడు తేలికగా పోసుకోలేడు, గర్భధారణలో చిక్కులు. ఇన్ని ఉన్న పిల్లల్ని ఏటా కంటూనే ఉంటాడు. ఉన్న కాస్త ఆరోగ్యం కాసుపు కాసుపుకి క్షీణించి పోతుంది.

లావెక్కకుండా ఉండాలనే క్రమశిక్షణలో తేలికయిన వ్యాయామం చెయ్యాలి మందులు వాడితే విలక్షణాలు కన్పిస్తాయి. కాబట్టిలావు తగ్గడానికి మందులను వాడరాదని డా. శర్మ హెచ్చరించాడు. శస్త్రచికిత్స అంటాడు కాని అదీ అయ్యేపనికాదు. పెద్దపేగులో శస్త్రచికిత్స చేస్తే ఆహారం ఎక్కువగా తీసుకోలేరు. అందువల్ల లావు తగ్గొచ్చు.

బాహ్యశరీరంపై బ డు వ యి న దుస్తులు. భారమైన ప్రాలు. బెల్టులు, పొక్కిపెట్టే బాండులు బాడీసూట్, నడాల పని తగ్గించడంవంటి ఆధునిక పరికరాలు వట్టిదండగ అనిఅవి తాత్కాలిక్షోపశమనాలే కాని శాశ్వత నివారకాలు కాదని డా.శర్మ అభిప్రాయపడ్డారు.

గీతా రామస్వామి అరెస్టు, సి.పి.ఐ. అధిక్షేపణ

(ఆంధ్రపత్రికప్రతినిధి)

హైదరాబాద్, జులై 20 :

రంగారెడ్డిజిల్లా ఇబ్రహింపట్నంలో వ్యవసాయ కార్మికుల ఉద్యమం నాయకురాలు శ్రీమతి గీతా రామస్వామిని ఆమె భర్త శ్రీ నిరిల్‌రెడ్డిని 16వ తేదీ అర్ధరాత్రి పోలీసులు అరెస్టుచేయడంపట్ల సి.పి.ఐ, రాష్ట్ర కార్యవర్గం తీవ్రంగా ఖండించింది.

కోర్టు నుంచి తగిన స హా య ం పొందలేకుండా అర్ధరాత్రి ఆమెను అరెస్టు చేయడం లో ద నీ య మ ని సి. పి. ఐ. ఒ క ప్రకటనలో పోలీసుల చర్యను తీవ్రంగా ఖండించింది.

మహిళలను రాత్రి సమయాలలో అరెస్టు చేయకూడదని ప్రభుత్వం గతంలో అంగీకరించిందని ఈ అవగాహనను రాష్ట్ర ప్రభుత్వం గౌరవించలేదని, రంగారెడ్డి జిల్లాలో భూస్వాములను సంతృప్తి పరచడానికి ముఖ్యమంత్రి శ్రీ ఎన్టీ.రామారావు ఆదేశాల మేరకు ఆమెను అరెస్టు జేసినట్లు తెలిసిందని సిపిఐ ఈ ప్రకటనలో పేర్కొంది.

రంగారెడ్డి జిల్లా జబ్బార్ గూడెంలో ఒక భూస్వామి 107ఎకరాల ప్రభుత్వ భూ మి ని ఆక్రమించుకున్నాడని అభూమి నుంచి పైదొంగి వ్యవసాయ కార్మికులకు పట్టాలు ఇవ్వవలసిందిగా పేద ప్ర జ లు డిమాండ్ చేసారని సిపిఐ ఈ ప్రకటనలో పేర్కొంది.

ఈ నెల 14వ తేదీన వేయిమంది ప్రజలు ప్రదర్శన జరిపి అభూమి ఆక్రమించుకున్నదని శ్రీఎన్టీఆర్ ప్రభుత్వం పేద ప్రజలకు మ ద్ద తు ఇవ్వకుండా భూస్వామికి మద్దతు ఇచ్చిందని ఈ ప్రకటనలో సిపిఐ వివరించింది.

భూస్వాములు ఆక్రమించుకున్న ప్రభుత్వ భూముల కొరకు పోరాటం జరుపుతున్న పేదప్రజలను భయపెట్టడానికి పేదప్రజలను అణగద్రొక్కాలని రాష్ట్రప్రభుత్వం ఈ అరెస్టులు జరుపుతున్నదని సిపిఐ ఈ ప్రకటనలో పేర్కొంది.

ఐంద్రజాలికుడు విష్ణువర్ధన్

ఇంద్రజాల విద్యకు రాష్ట్ర ప్రభుత్వం గుర్తింపు యివ్వడంలో ఉత్సాహంగా ఆ విద్యను నేర్చుకుని 200 పైగా ప్రదర్శనలిచ్చాడు.

యువ ఐంద్రజాలికుడు శ్రీ విష్ణువర్ధన్, ఆయన శ్రీ బి. వి. పట్టాభిరాం శిష్య శిఖామణి పొందాడు. జంటనగరాలు, మెదక్ నల్లగొండ, రంగారెడ్డి జిల్లాల్లోని స్కూళ్ళు,కళాశాలలలో ప్రదర్శనలిచ్చి ప్రశంసలందుకున్నాడు. శ్రీ విష్ణువర్ధన్ పట్టభద్రుడు. రాష్ట్రమంతా పర్యటించాలని సంకల్పించాడు.



కర్నూలు జిల్లా ఆలూరు మండల తెలుగు యువత కార్యదర్శిగా, మూడవసారి ఏకగ్రీవంగా ఎన్నికైన బి. రామమూర్తి.

ఖాదీ గ్రామీణ పరిశ్రమల కార్యాలయంలో చీఫ్ పెర్సనల్ ఆఫీసరుగా నియమితులయిన పైన్. అడ్మిరల్ వి.ఎల్‌కొప్రికాత్రి

ఆదోనిలో మౌనప్రదర్శన

ఆదోని, జులై 20 :

రాష్ట్రవ్యాప్త ఆందోళన భాగంగా ఆదోనిలో జూలై 11న అఖిలభారతీయ విద్యార్థి పరిషత్తు, భారతీయ జనతా యువమోర్చా నిరుద్యోగ పరిష్కారానికై 'మౌనప్రదర్శన' చేశారు. రాష్ట్ర ఎ.బి.వి.పి. కార్యవర్గసభ్యులు శ్రీ కె. శ్రీనివాసులు, జిల్లా బి.జె.వై.యం. నాయకులు శ్రీ దేశాయి చంద్రన్న నాయకత్వంలో 50 మంది యువకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

దేశంలో దినదినాన్నా నిరుద్యోగుల సంఖ్య పెరుగుతోందని, మనరాష్ట్రంలో నిరుద్యోగుల సంఖ్య 28లక్షలకు పైగా చేరుకొందని, అయినా రాష్ట్రప్రభుత్వం గత 5 సంవత్సరాలుగా ఖాళీగా నున్న ఉద్యోగాలనుభర్తీ చేయకపోవడంలో నిరుద్యోగులసంఖ్య పెరిగిపోతూందని, ఉద్యోగాలులేకనిరుద్యోగులై యువకులునిరాశా నిస్పృహాలకు లోనై, మత్తు పదార్థాలకు దాసులై, సంఘవిద్రోహకర శక్తుల చేతుల్లో పావులుగామారడం జరుగుతోందని వారన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఖాళీలుగావున్న లెక్చరర్ల పుద్యోగాల సంఖ్య 700. టీచర్ల సంఖ్య 6000. తెలుగుపండితుల సం ఖ్య 2800. డాక్టర్ల సంఖ్య 400. ఏ లే జి బులు సంఖ్య వెయ్. సబ్‌ఇన్స్పెక్టర్ల సంఖ్య 500. పంచాయతీ రాజ్‌శాఖలో ఖాళీలు 200. మున్సిఫ్ మేజిస్ట్రేట్ల సంఖ్య60. డి.ఎస్.పి.ల సంఖ్య 90.

రాష్ట్ర ప్రభుత్వం ఖాళీలను భర్తీ చేయరాదని తీసుకొన్న నిర్ణ యా న్ని లొంగింది సత్వరమే నియామకాలను చేయాలని ఎబివిపి. బిజెవైయం,డిమాండ్ చేశాయి. వివిధ ఉద్యోగాలకు నిర్వహించే పరీక్షల టుసుము, అప్లికేషన్లకు డు బు ము లు వసూలు చేయరాదని డిమాండ్ చేశాయి. ఉద్యోగాలకై నిర్వహించు పరీక్షలు. ఇంటర్‌మీడియట్ చెన్నై వారికి ప్రయాణపు ఖర్చులో 50 శాతం రాయలీలు ఇవ్వాలని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్తు, భారతీయ జనతా యువమోర్చా డి మాం డు చేసింది. (కం)

పంజాబ్‌లో పౌరుషిహతం

అమృతసర్, జులై 20 :

గరంత్రి ఛబల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఒక గ్రామంలో శ్రీవ్రవాదులు దాడి చేసి శ్రీ సింగారసింగ్ అనే వ్యక్తిని కాల్చి చంపారు.

హెగ్డే ప్రభుత్వానికి టీచర్ల "గుణపాఠం"

బెంగుళూరు, జులై 20 :

ఉపాధ్యాయవర్గాన్ని క్రమశిక్షణ తప్పిం చ డానికి పెట్టాలని కర్నాటకలోని హెగ్డే ప్రభుత్వం తలపెట్టిన ప్రయత్నం బెడిసికొట్టింది.

ముఖ్యమంత్రి శ్రీ రామకృష్ణహెగ్డే, ఉన్నత విద్యామంత్రి శ్రీ జీవరాజ్ అల్వా, విద్యాశాఖ సహాయమంత్రి శ్రీ సోమశేఖర్‌ల ప్రయత్నాన్ని ఉపాధ్యాయ వర్గం వమ్ముచేసింది.

కర్నాటకలో తమను ఉపాధ్యాయ వర్గంసమ్మెలకు దిగవలసివస్తోందిచివరకు వార్షికపరీక్షలలో విద్యార్థులు వ్రాసినసమాధాన పత్రాలను దిద్దడానికి రూదానిరాకరించారు. హెగ్డే ప్రభుత్వం దీనికి బద్ధకమైన నే ర ం గా పరిగణించాలని ప్రతిపాదించింది. ఈ ప్రతిపాదనకు భయపడకుండా కర్నాటక ఉన్నత పాఠశాలలు అసిస్టెంట్ ఉపాధ్యాయుల సంఘం తాడోపేడో తేల్చుకోవటానికే సన్నద్ధమైంది.

దీనికిలోడు జూన్ 20న ఉపాధ్యాయ నియోజకవర్గం నుండి విధానమండలికి జరిగిన ఎన్నికలలో అధికార అభ్యర్థులు ముగ్గురూ పరాజయం పాలైనారు. స్వతంత్ర అభ్యర్థులు శ్రీ చిన్నస్వామి, శ్రీ వీరభద్రప్ప, శ్రీ పెలిక్స్‌రోడ్రిగస్ నెగ్గారు.

వెంటనే ఉపాధ్యాయవర్గం ఎస్.ఎస్.ఎల్.సి. పబ్లిమెంటరీ పరీక్షల సమాధాన పత్రాలను దిద్దే పనిని బహిష్కరిస్తున్నట్లు ప్రకటించింది. దీనితో జూనియర్ కళాశాలల్లో చేర వలసిన 2లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు అయోమయంలో పడింది.

విద్యార్థులకు విద్యా సంవత్సరం వృధాకాకుండా వుండటానికి వార్షిక పరీక్షలు ముగిసిన 7వారాలలోనే పబ్లిమెంటరీ పరీక్షలు నిర్వహించాలని ప్రభుత్వం తలపెట్టింది. దీనికి ఉపాధ్యాయవర్గం యీప్రతిపాదన పట్ల హర్షం ప్రకటించి, తమ మూ డు డిమాండ్లు పరిష్కరిస్తామని శ్రీ హెగ్డే హామీపొందితాము తలపెట్టిన సమ్మెను విరమించింది. వారి డిమాండ్లుయివి — వేతనాలలో వ్యత్యాసాన్ని తొలగించడం ప్రమోషన్ అవకాశాలను మెరుగుపరచటం, కాంట్రాక్టు ఉపాధ్యాయుల సర్వీసును ఖరారుచేయటం. ఈ మూడు డిమాండ్లనూ వెంటనే పరిష్కరిస్తామని శ్రీ హెగ్డే హామీయిచ్చాడు.

అయితే ప్రభుత్వం సమస్యలను వెంటనే పరిష్కరిస్తామన తమను మోసం చేసిందని సంఘ కార్యదర్శి శ్రీ కె.సి. పుట్టస్వామి ఆరోపించాడు. ఒక వంక విద్యాశాఖ సహాయమంత్రి శ్రీ సోమశేఖర్ విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా సమ్మె విరమించాలని కోరుతూవుండగా ఉన్నత విద్యామంత్రి శ్రీ జీవరాజ్ అల్వా ఉపాధ్యాయులు తమ వైఖరిని విడనాడకపోతే తీవ్రంగా శిక్షిస్తామని చెదిరించాడు.

అసలు సంగతి ఏమిటంటే హెగ్డే ప్రభుత్వం యీ డిమాండ్లను పరిష్కరించే స్థితిలో లేదు. విద్యాశాఖకు కేటాయించిన రు. 920 కోట్లలో దాదాపు 90 శాతం జీ తా ల కే పోతోందని శ్రీ అల్వా అంటున్నారు. ఇక వ్యత్యాసాలను తొలగించాలంటే అదనంగా రూ. 15 కోట్లు ఖర్చు అవుతుంది. ఆ ఖర్చు భరించే స్థితిలో హెగ్డే ప్రభుత్వం లేదు.

ఇదిలావుండగా యిన్నాళ్ళు తమ డిమాండ్ల సాధనకు సమ్మెలనుమాత్రమే ఆశ్రయించిన ఉపాధ్యాయవర్గానికి తమ తరపున పోరాడటానికి ముగ్గురు విధాన మండలి సభ్యులు లభించారు. అంతే కాకుండా యీ సంఘానికి అనేకయితర ఉపాధ్యాయ సంఘాలు మద్దతు ప్రకటించి తరగతులను బహిష్కరించాయి.

అయితే పరీక్ష పేపర్లు దిద్దటానికి మిడిల్ స్కూల్ టీచర్లు, విద్యా శాఖ అధికారులు జూనియర్ కళాశాలల లెక్చరర్లను ప్రభుత్వం నియమించగా యీ సంఘాల వారు పికెటింగ్ చేసి వెనకకు మరల్చి పంపుతున్నారు. ఈ ప్రత్యామ్నాయ ఏర్పాటు సవాలు చేస్తూ కర్నాటక హైకోర్టులో ఉపాధ్యాయ వర్గం రిట్ దాఖలు చేసింది. పరీక్ష పేపర్లు దిద్దటానికి నిరాకరించటాన్ని నేరంగా పరిగణించాలన్న ప్రభుత్వ ప్రతిపాదన వల్ల ఉపాధ్యాయ వర్గం పట్ల ప్రజలు సానుభూతిచూపుతున్నారు. అంతే కాకుండా యీ ప్రతిపాదన ప్రాథమిక పాఠశాలల స్థాయి నుండి డిగ్రీ స్థాయి వరకూ వున్న ఉపాధ్యాయ వర్గానికి ఆ గ్రహకారణమైంది.

దీనికిలోడు యిటీవల జరిగిన విధాన మండలి ఎన్నికలలో అధికార అభ్యర్థులను ఓడించడంద్వారా తమ సమైక్యతను, సంఘీభావాన్ని స్పష్టంగా ప్రకటించిన ఉపాధ్యాయవర్గం హెగ్డే ప్రభుత్వానికి తలవొప్పినాతయారైంది. ఈ పరిస్థితులను చక్కదిద్దటానికి ఏం చేయాలని శ్రీ హెగ్డే, శ్రీ అల్వా, శ్రీ సోమశేఖర్ తలలు బ్రద్దలుకొట్టుకొని ఆలోచిస్తున్న దారేమో కనిపించటం లేదట!

తాండూర్ మండల్ రిపబ్లికన్ పార్టీ

బెల్లంపల్లి, జులై 20 :

అదిలాబాద్ జిల్లాలోని తాండూరు మండలమునకు భారత్ రిపబ్లికన్ పార్టీ శాఖ కన్వీనర్‌గా శ్రీ పిట్ట నర్సయ్యను నియమించినట్లు జిల్లా కన్వీనర్ శ్రీ పాముల భీమయ్య తెలిపాడు. తాండూరు మండలంలోని అన్నిగ్రామాలు పర్యటించి రిపబ్లికన్ పార్టీ మండల్ కమిటీ ఏర్పాటుకు కృషి చేయాలని ఆయన కోరాడు.



తెలుగుదేశంపార్టీ రాష్ట్ర సమన్వయ కార్యదర్శి శ్రీ ఎం. సాంబశివరావు

తెలుగుదేశంపార్టీ సమన్వయ కార్యదర్శి

నిర్మల్, జులై 20 :

అదిలాబాదుజిల్లా నేరడిగొండ మండలంలోని పడూర్ గ్రామానికిచెందిన శ్రీ యం. సాంబశివరాజు(36)ను తెలుగుదేశంపార్టీ రాష్ట్ర సమన్వయ కార్యదర్శిగా నియమించాడు. 1982లో తెలుగుదేశం ఆవిర్భవించిననాటినుండి పార్టీలోచేరిన ఈయన 1983లో బోర్ నియోజకవర్గ కార్యదర్శిగా జిల్లా స్థాయిలో పార్టీ శిక్షణా తరగతులలో సమన్వయ కర్తగా ఉపన్యాసకులుగా రెండున్నర సంవత్సరాలుగా తెలుగు విజయంలో ప్రధాన కార్యదర్శి శ్రీ చంద్రబాబుగారి ఆదేశాలమేరకు ఆఫీస్ ఇన్‌చార్జిగా, ఆఫీసు పార్టీ వ్యవహారాలు చూశాడు.

మండల, జిల్లా ప్రజాపరిషత్ ఎన్నికలలో మెదక్‌జిల్లా ఇన్‌చార్జీగా ఉండి అభ్యర్థుల విజయానికి కృషిచేశాడు. జిల్లా సహకార సంఘ అధ్యక్ష ఎన్నికలలో కృష్ణాజిల్లాకు పరిశీలకునిగా, పార్టీ సంస్థాగత ఎన్నికల్లో వరంగల్ జిల్లా పరిశీలకునిగావెళ్ళడం జరిగింది. ఏప్రిల్ 1988నుండి మే 1988వరకు పార్టీ అడ్‌హక్ కమిటీ సభ్యులుగా పదవీ బాధ్యతలు నిర్వహించి ప్రస్తుతం సమన్వయ కార్యదర్శిగాబాధ్యతలు స్వీకరించాడు. (కం)

నిర్మల్ అర్యవైశ్య సంఘం

నిర్మల్, జూలై 16:

అదిలాబాద్‌జిల్లా నిర్మల్ పట్టణ అర్యవైశ్య సంఘం ఎన్నికలు ఈ నెల 10న స్థానిక వైశ్యభవనంలో జరిగినవి. నూతన కార్యవర్గంగా అధ్యక్షులు శ్రీ పడిగెల సత్యనారాయణ ఉపాధ్యక్షులు: శ్రీ కొమ్ము గంగారర్, కార్యదర్శి: శ్రీ పోరిశెట్టివిలాస్, సహాయకార్యదర్శి: చిటికే రమేష్, కోశాధికారి శ్రీ ఉత్తూరి శంకర్‌లు ఏకగ్రీవంగా ఎన్నికైనారు. (కం)

ప్రజాసంబంధాల డిప్లొమా : మాధురికి గోల్డ్‌మెడల్

హైదరాబాదు, జులై 20 :

బాలికల విద్యాసంస్థనిర్వహిస్తున్న పిశాలపట్నం ప్రభాకర్ కాలేజ్ ఆఫ్ కమ్యూనికేషన్స్, యూనిటెండు సంస్థ ప్రజాసంబంధాల డిప్లొమా కోర్సు చదివిన విద్యార్థిని కుమారి పి. యన్. మాధురి "ప్రజాసంబంధాల" సబ్జెక్టులో అత్యధిక మార్కులుతెచ్చుకుని 1987 సంవత్సరానికి సి. వి. నరసింహారెడ్డి అరిండియా గోల్డ్‌మెడల్ సాధించింది. ప్రజాసంబంధాల డిప్లొమా కోర్సునిధారతీయ విద్యాభవన్స్ రాజేంద్రప్రసాద్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కమ్యూనికేషన్ మేనజిమెంటు (దాంబాయి)సంస్థ నిర్వహిస్తోంది. ఈ ఇన్‌స్టిట్యూట్‌కి దేశం మొత్తంమీద 40 అనుబంధకళాశాలలు ఉన్నాయి.

కుమారి మాధురికి మొత్తం 1000 మార్కులకు 732మార్కులువచ్చాయి. పి.డ్రిక్యులేషన్ క్లాసు నుంచి అమె అన్ని పరీక్షల్లోనూ ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణురాలవుతూ వస్తోంది. కుమారి మాధురి రిటయిరయిన శ్రీ పెంకటేశ్వర్ మాదనపల్లిలో ఉమ్మడి స్థలమును ప్రజలకు ప్రయోజనకరంగా సంపాదించుకుంది.



అనంతపురంలో నిర్మించిన అదనపు జిల్లాజడ్జి క్వార్టర్సును ప్రారంభోత్సవం చేస్తున్న రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ యోగేశ్వర దయాళ్.

అనుమానాస్పద పరిస్థితుల్లో పద్మావతి మృతి

రైల్వేకోడూరు, జులై 20 :

కోడూరు రైల్వే క్వార్టర్స్‌లో నివసిస్తున్న అసిస్టెంట్ స్టేషన్‌మాస్టర్ శ్రీ ఎం. నాగమల్లేశ్వరరావు భార్య శ్రీమతి పద్మావతి (25) గురువారం ఉదయం 11గంట ప్రాంతంలో అనుమానాస్పద పరిస్థితులలో మృతిచెందినట్లు తెలిసింది.

గుంటూరుజిల్లాకుచెందిన నాగమల్లేశ్వరరావు కోడూడులో నివాసపుంటూ రాజవల్లె, ఓరంపాడు రైల్వేస్టేషన్లలో ఎల్.ఆర్.ఎ.ఎస్.ఎమ్.గా పనిచేస్తున్నాడు.

కోడూడు రైల్వే స్టేషన్ సూపర్‌వైజర్‌కు విచారించగా గురువారం తాను బ్యాంకు పనిపై వెళ్ళి తిరిగి 12 గం వచ్చిన తమకు ఈ దుర్ఘటన తెలిసిందని తాను వెళ్ళి చూచే సరికి మృతదేహం క్రింద పడవేసి వున్నదని శ్రీసుబ్బారాయుడు తెలిపాడు.

తన చెల్లెలుకు అనారోగ్యంగా వుందని ఫోను ద్వారా తెలిపారని శుక్రవారం పది గంటలకు కోడూరుకు చేరిన మృతురాలి సోదరుడు రేవల్లెకు చెందిన సూర్యప్రకాశరావు తెలిపాడు. మరణానికి కారణాలు తెలియవని అన్నాడు. వీరికి ఇద్దరు పిల్లలు వున్నట్లు తెలిసింది.

ఇలాంటి సంఘటనలు ఈ నెలలో ఇప్పటి వరకు మూడు జరిగాయని వాటిలో ఏ ఒక్కటి పోలీసుల దృష్టికి పోలేదని అంటున్నాడు.

రోడ్డుప్రమాదంలో ఒకరి మృతి

చిత్వేలు మండలం లోని కె.ఎన్. అగ్రహారం వద్ద గురువారం రాత్రి లారీక్రింద పడి ఒక వ్యక్తి మృతి చెందాడు. మావిళ్ళ నరసింహులు (35)అనే వ్యక్తి మేకలు తోలుకుని వెడుతుండగా లారీ వేగంగా వచ్చి అతనిని ఢీకొన్నదని, ఈ సంఘటనలో ఆ వ్యక్తితో పాటు 5మేకలు కూడ మృతి చెందినట్లు చిత్వేలు ఎస్.ఆర్.వి. రమణ తెలిపాడు. లారీడ్రైవరు తెలియరాలేదు. మృతి చెందిన వ్యక్తి పెనగలూరు మండలం లోని చక్రంపేట అనంతం పల్లెకు చెందిన వాడని తెలిసింది. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నాడు.

కోడూరువద్ద దోపిడి

కోడూరు సమీపంలోని దిటర్జంట్స్ ఫ్యాక్టరీ వద్ద దోపిడి జరిగినట్లు పోలీసులు తెలిపాడు. ఫ్యాక్టరీ సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తున్న సి.గోవిందస్వామి తన ఇంటిముందు నిద్రిస్తుండగా దుండగులు తలుపులు తీసుకొని ఇంట్లో ప్రవేశించి రు. 52వేల విలువచేసే బంగారు వస్తువులు దొంగిలించుకుపోయినట్లు పోలీసులకు పి ర్యా దు అందిందని ఎస్.ఐ, శ్రీ సి.ఎం.సింగ్ తెలిపాడు.

గవర్నర్ గారి వద్ద కూడా లైసెన్సులేని తుపాకులు

భోపాల్, జులై 20 :

బీహార్ గవర్నర్ శ్రీ గోవిందనారాయణ్ సింగ్ తన వద్ద వున్న "30 కార్బయిన్", పాయింట్ 32 రివాల్వ్‌లను ఇందోర్ కలెక్టర్‌కు ఒప్పగించారు అంతకు ముందు ఆయన కుమారుడు వద్దో 9 ఆయుధాలను పోలీసులకు ఒప్పగించాడు. అయితే విశేషం ఏమిటంటే యీ ఆయుధాలలో వేటికీ "సరైన లైసెన్సులు" లేవు!

బీహార్ గవర్నర్ శ్రీ సింగ్ ఓంకారేశ్వర్‌కు వెడుతూ ఇందోర్‌లో ఆగాడు. కలెక్టర్ శ్రీ భగీరథ్ ప్రసాద్‌కు ఒక లేఖ తో స హా యీ ఆయుధాలను ఆ య నే స్వ య ం గా అందజేశాడు. రాష్ట్ర కార్యదర్శులు శ్రీ కె. సి. ఎస్. ఆచార్య. శ్రీ ఎం. ఎస్. సింగ్‌దేవ్‌లకు తాను లేఖలు వ్రాసినా వారు యీ ఆ య ధా ల లైసెన్సులను పునఃదృఢంచేసేవి చేయలేదని శ్రీ సింగ్ తన లేఖలో పేర్కొన్నట్లు తెలిసింది. ఈ పరిస్థితులలో ఆయుధాలను భోపాల్ కలెక్టర్ వద్ద భద్రపరుస్తున్నానని ఆయన అన్నాడు.

శ్రీ సింగ్ కోరిక మేరకు యీ ఆయుధాలను భోపాల్‌కు పంపుతున్నట్లు ఒక అధికారి తెలిపాడు. 1983 నుండియీ ఆయుధాలన్నిటికీ లైసెన్సులు లేవని తెలుస్తోంది. 1986లో మాత్రమే లైసెన్సుల పునరుద్ధరణకు భోపాల్ కలెక్టరేట్‌లో దరఖాస్తు చేశాడు.

లైసెన్సులు లేని ఆయుధాలను దగ్గర వుంచుకున్నారనే అపవాదును మాపుకోవడానికి జూన్10న శ్రీసింగ్ ముఖ్యమంత్రి శ్రీ అర్జున్ సింగ్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. ఎస్.సింగ్ దేవ్‌లకు లేఖలు వ్రాస్తూ తన వద్ద వున్న ఆ య ధా ల న్నీ ప్రభుత్వ రికార్డులలో వున్నా య ని తెలిపాడు. అయితే వాటికి సరైన లైసెన్సులు వున్నాయో లేవో ఆయన ప్రస్తావించలేదు.

అయితే లైసెన్సుల పునరుద్ధరణ గురించి తాను పూర్వ ముఖ్యమంత్రి శ్రీ మోతీలాల్‌వోరా, అప్పటి ప్రధాన కార్యదర్శి శ్రీకె.సి.ఎస్. ఆచార్యలకు వ్రాశానని తెలిపాడు. ఈ లేఖలకు యింతవరకూ సమాధానం రా లే ద ని కూడా ఆయన వెల్లడించాడు.

ఇన్నాళ్ళు తన వద్ద లైసెన్సులు లేకుండా వుంచుకున్న ఆయుధాలను అకస్మాత్తుగా ఆయన ఎందుకు కలెక్టరుకు ఒప్పగించాడు అనే ప్రశ్నకు సమాధానం తెలియ రాలేదు. అయితే జూన్ 2న రాంపూర్ బఘేలన్‌లోని లోక్ శిక్షణా కేంద్ర అధ్యక్షుడు సత్నా కలెక్టర్‌కు సమర్పించిన వినతి పత్రంలో భోపాల్, రాంపూర్ బఘేలన్‌లలో వున్న శ్రీ సింగ్ నివాసాలలో లైసెన్సులు లేని ఆయుధాలు వున్నాయని, వాటిని వెంటనే స్వాధీనం చేసుకోవాలని కోరాలని తెలిసింది. అందువల్లనే శ్రీ సింగ్ బటుంబం వివాదంలో చిక్కుకోకూడదనే ఉద్దేశంతో ఆయుధాలను ఒప్పగించిందని భావిస్తున్నాడు.

హయత్‌నగర్‌కు సిటీబస్సులు రావా

హైదరాబాద్, జులై 20 :

నగర శివారు ప్రాంతమైన హయత్‌నగర్‌ను మున్సిపల్ లిమిట్స్‌లో కలిపినకాని హయత్‌నగర్‌కు ఆర్.టి.సి. వాడు సిటీబస్సులు నడపడంలేదని హయత్‌నగర్ మున్సిపల్ కౌన్సిలర్ బోడ నిక్షపతి తెలిపాడు.

హయత్‌నగర్‌కు 2కిలోం దూరంలోని పనస్థలిపురంవరకు సిటీబస్సులు నడిపిస్తున్నారని దానిని పొడిగించి హయత్‌నగర్‌వరకు సిటీబస్సులు నడపాలని ఆయన ఆర్.టి.సి. అధికారులకు విజ్ఞప్తిచేశాడు.

హయత్‌నగర్‌కు ప్రస్తుతం నడుస్తున్న బస్సులన్నీ సబర్బన్ బస్సులే నని దీనివల్ల విద్యార్థులు, ఉద్యోగులు అనేక ఇబ్బందులకు గురికావల్సివస్తుందని ఆయన అన్నాడు.

హయత్‌నగర్‌కు ప్రత్యేకంగా విద్యార్థులకు ఉద్యోగులకు అందుబాటులో ఉండే విధంగా నగరానికి ఉదయం, 8గంటలనుండి 10గంటల మధ్యన మధ్యాహ్నం 1.45లకు రాత్రి 9-30నుండి 10-30మధ్యన ప్రత్యేక బస్సుసౌకర్యం కల్పించాలని ఆయన కోరాడు.

చింతల్‌కుంటలో బస్‌షెల్టర్ లేకపోవడంవల్ల ప్రయాణీకులు ఎండలో, వానలో నిలబడి రోడ్డుపైనే బస్సు ఎక్కాల్సి వస్తుందని వెంటనే బస్ షెల్టర్ నిర్మించాలని ఆయన కోరాడు. అలాగే ప్రశాంత్‌నగర్‌కాలనీ దగ్గర బస్‌స్టాప్ సౌకర్యం కల్పించాలని శ్రీ నిక్షపతి ఆర్.టి.సి. అధికారులకు విజ్ఞప్తిచేశాడు.

తాగినమైకంలో భార్యహత్య

బోధన్, జులై 20 :

తాగిన మైకంలో కోటగిరి మండల కేంద్రంలో మామిడి హన్మంతుల్లు (36) తన భార్య సావిత్రిని హత్య చేశాడని బోధన్ ఇన్‌చార్జి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ జి. సత్యనారాయణ తెలిపారు. ఈ సంఘటన గత నెల 20వ తేదీ రాత్రి జరిగింది. మరణించిన సావిత్రి హత్య గురించి బయటకు పొక్కనీయకుండా రహస్యంగాఉంచాడు. ఆ మృతదేహాన్ని సాంప్రదాయంప్రకారం పూడ్చి పెట్టకుండా దహనం చేశారట. చివరికి ఈ విషయం పోలీసుల చెవిన పడటంలో అసలు వాస్తవం బయటపడింది.

హత్యకు గురైన సావిత్రి కుమార్తెలు లక్ష్మి, కోభ, రేఖ తెలిపిన వివరాల ప్రకారం హత్యకు గురైనరోజున భార్యాభర్తలిద్దరూ కల్లు త్రాగి ఇంటికి వచ్చారట. భర్త బయట నుంచి కోడి గుడ్లు తెచ్చి ఆమ్లెట్టు చేయమని ఒత్తిడి చేశాడట. దీనిలో ఇరువురి మధ్య వాగ్వాదం జరిగింది. కోపం పట్టలేని హన్మంతుల్లు ఆమెను గదిలోకి లాక్కువ

ఆమె "జీవితాన్ని" జయించింది!!!

బొంబాయి, జూలై 20

అడెపేరు చెబితే పోలీసులకూ, అజ్ఞాత నేర ప్రపంచానికీ కూడాహడల్ గౌరవం!

"ఇదింకాగాంధి దేశముంది! దేశాన్ని 17ఏళ్ళు పాలించింది. నేను బొంబాయిని 50ఏళ్ళుగా ఏలుతున్నాను. నాకే చదువుపాఠం యీపాటికే ఢిల్లీ గద్దె మీదే వుండును" అంటుందామె!

ఆమెపేరు జెనాబాయ్ "ఖిద్రి". వయస్సు 70ఏళ్లు. రాజకీయ నాయకుల చరిత్రకన్న ఆమె చరిత్ర ఎవరికీఅంత పట్టనిది. ఆత్మవిశ్వాసం ఆమెసొమ్ము. అత్యంతధనికులు మాత్రమేనివసించగల ప్రాంతంలో ఆమెనివాసంఅమె అడ్రసు ఎవరినడిగినా భయం భయంగా ఆమె భవనాన్ని చూపించి గబగబా వెళ్ళిపోతారు.

ఆమె దగ్గరకు వెడితే మొదట దయనీయమైన గతాన్ని వివరిస్తుంది. క్రమంగా ఆమె చూపులలో దృఢ సంకల్పం, జీవితాన్ని జయించాలనే కసి కనిపిస్తాయి. 50ఏళ్ళ కూతురు కూడా ఆమె ఏలిచిందంటే చెమటలు కక్కుకుంటుంది. ఆమెనందరూ "మాజీ" అని పిలుస్తారు. తాను సహాయం కోరివచ్చిన వారికి తోడుగా నిలుస్తానని ఆమె అంటూ వుంటుంది. కానీ అతిక్రూరమైన నేరస్థుల మధ్య ముఠాతగాదాలను సైతం నిలుపుచేయగలిస్తా ఆమెది.

"అయితే ఏం? నేను ఎవరినీ చంపలేదు-దోచుకోలేదు- నాకుతగవంటడీపై విశ్వాసంవుంది. తగవంటడికిమిమ్మల్ని మీరు సమర్పించుకుంటే సహాయం చేస్తాను-లేకపోతే అంతే! నేను ఈ స్థితికి ఎలా వచ్చానంటారు?" అని ప్రశ్నిస్తుంది ఆమె.

ఆమెకు 15ఏట పెళ్ళయింది. బొంబాయిలోని కలవ వర్తకుడు ఆమెభర్త. వారికి 10 మంది పిల్లలు వారిలో నలుగురే మిగిలారు. 1947లో ఆమెభర్త పాకిస్తానుకు వెళ్ళిపోవాలనుకున్నాడు. తన ఆస్తివిక్రయం చేసుకోవలసిందిగా అతడు అధికారులకు చెబితే ఆమె కోర్టుకు వెళ్ళింది. 'భర్త పాకిస్తానుకు వెడితే భార్యాపిల్లలకు యిక్కడ నివసించే హక్కు లేదా?" అని ఆమె ప్రశ్నించింది. "పాకిస్తాన్ నాయిల్లుకాదు- భారతదేశమేనాయిల్లు- నాబిడ్డలుపుట్టిపెరుగుతున్నదిక్కడే పున్నాడు" అని ఆమె స్పష్టం చేసింది. కోర్టు ఆమె వాదాన్ని అంగీకరించింది. ఆస్తి ఆమెకు దక్కింది.

ఆమె స్వాధీనమైంది. భర్తకు హక్కు లేకుండా పోయింది.

"ఆనాడు యింతమంది పిల్లలతో 30ఏళ్ళ ఆడది ఒంటరిగా నెగ్గుకురావడం ఎంతకష్టమో తెలుసా? అలాగే నిరాశతో క్రుంగిపోయేదాన్ని" అని ఆమె గతాన్ని గుర్తుచేసుకుంటుంది.

అయితే ఎంతోకాలం ఆమె ఆ నిరాశతో క్రుంగిపోలేదు. అని రెండవ ప్రపంచయుద్ధం జరుగుతున్న రోజులు. రేవనింగ్ అమలులో వుండేది. ఆ కాలంలో ఆమె బొంబాయి శివార్లనుండి బియ్యంతెచ్చి నగరంలో అమ్ముకునేది. స్థానిక రౌడీలు ఆమెనుండి డబ్బు గుంజాలని ప్రయత్నించారు. ఆమె తిన్నగా అనాటి ముఖ్యమంత్రి శ్రీ మొరార్జీదేశాయ్ దగ్గరకు వెళ్ళిపోయింది. ఆమెకు అన్నివిధాలా రక్షణ కల్పించారు. ఆమె స్వాధీనమైంది. భర్తకు హక్కు లేకుండా పోయింది.

"ఆనాడు యింతమంది పిల్లలతో 30ఏళ్ళ ఆడది ఒంటరిగా నెగ్గుకురావడం ఎంతకష్టమో తెలుసా? అలాగే నిరాశతో క్రుంగిపోయేదాన్ని" అని ఆమె గతాన్ని గుర్తుచేసుకుంటుంది.

అయితే ఎంతోకాలం ఆమె ఆ నిరాశతో క్రుంగిపోలేదు. అని రెండవ ప్రపంచయుద్ధం జరుగుతున్న రోజులు. రేవనింగ్ అమలులో వుండేది. ఆ కాలంలో ఆమె బొంబాయి శివార్లనుండి బియ్యంతెచ్చి నగరంలో అమ్ముకునేది. స్థానిక రౌడీలు ఆమెనుండి డబ్బు గుంజాలని ప్రయత్నించారు. ఆమె తిన్నగా అనాటి ముఖ్యమంత్రి శ్రీ మొరార్జీదేశాయ్ దగ్గరకు వెళ్ళిపోయింది. ఆమెకు అన్నివిధాలా రక్షణ కల్పించారు.

నేరస్థ ప్రపంచంలో ఆమె పలుకుబడి అపారం. ఆమె మాట ఎవరూ జవదాటరు. ఇటీవల కొద్దినెలల క్రితం బొంబాయిలో అజ్ఞాత నేర ప్రపంచం ముఠా తగాదాలతో అట్టుడికిపోయింది. 70ఏళ్ళ కరిమ్‌లాలా అనే దాదాముఠాకు, దావూద్ ఇబ్రహీం ముఠాకు జరిగిన యీ మల్లగుల్ల పలితంగా దావూద్‌దుబాయికి పారిపోవలసి వచ్చింది. చివరకు యీ ముఠాలు యీమెవద్దకు వచ్చాయి,

ఆమె కరిమ్‌లాలాతో కలిసి మక్కా యాత్రకు విమానంలో బయలుదేరింది. దావూద్‌కు మక్కాకు రావలసిందిగా వర్తమానం పంపింది. అలాగే అతడు వచ్చాడు, ఏమైందో తెలియదు కానీ కరిమ్, దావూద్ కలిసి దుబాయికి వెళ్ళారు, వీరి తగాదా తీర్చినది జెనాబాయ్ మాత్రమే.

తన పని పూర్తిచేసుకోవటానికి ఎంత పెద్ద అధికారి దగ్గరికి వెళ్ళటానికైనా ఆమె జంకదు. ఆమె యీ దారవలోనే అటు పోలీసులనూ, యిటు నేరస్థులనూ తన గుప్పిటలో పెట్టుకుని "మంచిదో, చెడ్డదో" జీవితాన్ని జయించింది.

ఆగడాలు మానాలని దిల్‌సుఖ్‌నగర్ హోటల్ యజమానులకు హెచ్చరిక

హైదరాబాదు, జూలై 20.

దిల్‌సుఖ్‌నగర్‌లోని "హరిద్వార్" హోటల్‌లో తాను టిఫిన్‌చేసి వస్తుంటే తనచేయి తగిలి స్టీల్‌గ్లాస్ కింద పడ్డందుకు తనను హోటల్ యాజమానులు అసభ్యంగాతిట్టి పర్వర్లతో కొట్టించారనీ, పైగా తనగొలుసు కూడాలాక్కున్నారనీ, తప్పుడు కేసు బనాయించారని దిల్‌సుఖ్‌నగర్‌కు చెందిన విద్యార్థి శ్రీ రాజశేఖర్‌రెడ్డి "ఆంధ్రపత్రిక"కు విలేకరికి తెలిపారు.

తాను గ్రామంనుండి వచ్చికాలేజిలో చదువుకుంటున్నవాడినని. తన గొలుసు తనకు ఇప్పించాలని ఆయన కోరారు.

ఈ సంఘటనపై పోలీసుకేసు ఉపసంహరించుకొని రాజశేఖర్‌రెడ్డి గొలుసు ఇప్పించాలని, గతంలో కూడా ఈ హోటల్ యాజమాన్యం వారు అనేక మందిపై ఈవిధంగానే దాడిచేశారని, ఆ విద్యార్థికి న్యాయం జరగకపోతే కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో దిల్‌సుఖ్‌నగర్ బంద్ చేయవలసివస్తుందని మలక్‌పేట యోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి శ్రీ వట్లా నారాయణ రెడ్డి హెచ్చరించారు.

వెంటనే పోలీసులు నమోదు చేసిన కేసును ఉపసంహరించుకోవాలని చేయి తగిలి గ్లాస్ క్రింద పడ్డందుకే ఈ విధంగా యాజమాన్యం దౌర్జన్యానికి దిగడం చూస్తుంటే వారు వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకోనేలా లేరని "రౌడీ యిజం దిల్‌సుఖ్‌నగర్‌లో నడవదని" నవధారక్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ జంగారెడ్డి హెచ్చరించారు.

గ్రామాల నుండి వచ్చే విద్యార్థులపై గతంలో అనేక సార్లు ఈహోటల్‌వారు దౌర్జన్యం చేశారని, అయినా తాము ఏమీ అనకుండా ఉన్నందుకే ఈ దాడి చేశారని గట్టి అన్నారం కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి శ్రీ శ్రీనివాస్, నగర యువజన కాంగ్రెస్ యు.బి. నాయకుడు శ్రీ మోహన్ అన్నారు. దీనిపై తక్షణ చర్యలు తీసుకొని పోలీసు కేసు ఉపసంహరించుకొని రాజశేఖర్‌రెడ్డి గొలుసు యాజమాన్యం ఇవ్వనట్లయితే పోలీసులతో "దిల్‌సుఖ్‌నగర్ బంద్" చేయవలసి వస్తుందని వారు హెచ్చరించారు.

పెద్దపులికి ప్రీతి "జు"పెద్దల సంకటం

కాన్పూరు, జూలై 20. రాయల్ బెంగాల్ పులి ఒకటి వేటమాంసం వంటకాలు ఎక్కువ ఇష్టపడటంతో ఇక్కడ జంతు ప్రదర్శనశాల వారి వంటశాల బడ్జెటు తల్రకిందులు అవుతున్నది.

ఢిల్లీలో పుట్టిన "సుందరి" అనే పులి రెండు పిల్లలను తన్న తర్వాత వేట మాంసం ఎక్కువగా తినటానికి అలవాటుపడింది. పెద్ద పులులకు వేటమాంసం వలన జంతు ప్రదర్శన శాలకు దాగా వ్యయం అవుతోంది. పులి పిల్లలను తినిన తర్వాత ఆరోగ్య జాగ్రత్తగా వేటమాంసం పెట్టటం మొదలుపెట్టాడు. ఈ సంగతి "జూ"డైరెక్టర్ మహమ్మద్ అహసన్ చెప్పారు. వేటమాంసం వందాలంటే అదు 350రూపాయలు అవుతున్నది రోజుకు 200 రూపాయలే వంటకు అదు చేయాలనే పరిమితి వుంది. రోజుకు 10 కె.జి.ల గోమాంసం మామూలుగా పెడితే, సుందరి పెడ మొగం పెడుతున్నది. వేటమాంసం పెట్టకపోతే లాంఛనముగా నిరాహార దీక్ష చేసేట్లుంది. వయగా పులి పిల్లకు కూడా పాలిచ్చేట్లు లేదు.

ఈ పరిస్థితివలన "జూ" నిబ్బందిలో పడ్డాడు. "అయితే యీ పులికి ఆహారం కోసం అని మిగతా జంతువుల తిండిలో ఇంతవరకు కోత ఏమీ పెట్టలేదు"అని వారు చెప్పారు.

23వ తేదీ శనివారం ఉదయం ఆట బ్రహ్మాండమైన విడుదల

ఆదివారం వరకు రోజు 4 ఆటలు

గమనిక : ఈ చిత్రంలోని పాటను నేటిరాత్రి హైద్రాబాద్ దూరదర్శన్ వారి "చిత్రలహరి" కార్యక్రమములో చూచి ఆనందించండి.



తారకరామ కాచిగూడ 11.00 2.00 6.00 9.00

రాజధాని దిల్‌సుఖ్‌నగర్ 12.00 3.00 7.00 10.00

కాకతీయ 35ఎంఎం వరంగల్

25-7-88వ తేది సోమవారం నుండి ఉదయం ఆటలు

అమరావతి 70ఎంఎం లక్డికాపూల్ — అశోక్ టాకీస్ హనుమకొండ

ఉదయం 11.30గంటకు

— శ్రీనివాస పిలింస్

నటి రజనికి కృష్ణంరాజు, కామెరా గోపాలరెడ్డికి ఆరోగ్య మంత్రి శ్రీ వెంకటేశ్వరరావు జ్ఞాపికలు బహూకరించారు.

'అహనా పెళ్ళంట' విజయోత్సవం

సురేష్ ఎంటర్ ప్రైజెస్ బ్యానరుపై నిర్మించబడి 200 రోజులు పెక్కు కేంద్రాలలో నడచిన చిత్రం 'అహ నా పెళ్ళంట' విజయోత్సవం హైదరాబాదు కృష్ణా ఒబెరాయ్ హోటల్‌లో జూలై 18 సాయంత్రం వైభవంగా జరిగింది. పలువురు పరిశ్రమ ప్రముఖులు హాజరై నిర్మాత రామానాయుడుకు శుభాకాంక్షలు అందించారు. నటీనటులను, టెక్నీషియన్లను అభినందించారు. పట్టాభిరాం వ్యాఖ్యాతగా వ్యవహరించారు.

ప్రారంభంలో ఓంకార్ స్వాగతం పలికాడు. హాస్యనటుడు బ్రహ్మానందం మాట్లాడుతూ అరగుండు బ్రహ్మానందంగా పేరు తెచ్చుకుని అహ నా పెళ్ళంట బ్రహ్మానందంగా పరిచయమయ్యానన్నాడు. రామానాయుడుకు కృతజ్ఞతలు తెలిపాడు. 'సత్తి'తో మాట్లాడే పద్ధతులను అభినయించి చూపారు. పలువురు నవ్వించారు.

ఆంధ్రజ్యోతి పట్టాభిరాం ప్రసంగిస్తూ యీచిత్రం చూడాకహాస్యచిత్రాలతోట పెరిగినట్లు అనిపించిందన్నారు. అతిథులను వేదికపైకి ఆహ్వానించారు.

పి. నారాయణరెడ్డిమాట్లాడుతూ నవ్వే మనిషికి విద్దు. కాని నవ్వి నవ్వుల పాలవద్దు, అని సందేశం యిచ్చాడు. అనురాగం చిత్రం భాగస్వామిగా, 'రాముడు భీముడు' నిర్మాతగా రామానాయుడుతో తమ పరిచయం ప్రారంభమయిందని తెలిపాడు. ఇది హాస్య ప్రధాన చిత్రమని అతిథులు, ఆంధ్రజ్యోతి రామానాయుడు కలయికతో ఘన విజయం సాధించిందని తెలిపారు.

కోటపున్నయ్య మాట్లాడుతూ యీ చిత్రం 200 రోజులు నడుస్తుందని తాను ముందే చెప్పానని కానియిప్పటిదీనుచూస్తే 300 రోజులుకూడా నడిచేటట్లు తోచిందని చెప్పాడు. రామానాయుడు "విశాల హృదయుడు" మంచి మనిషి, మొక్కవోని ధైర్యంగల వాడు. ఎన్నో ఎండ్లుగా పరిశ్రమలో నిలదొక్కి చరిత్ర సృష్టించారు. మూడు దశాబ్దాల క్రితం సినిమాలకు నిత్యం ప్రయోజనం వుండేవి. తరంమారింది. ఆ ప్రమాణాలు యిప్పుడులేవు. ఆనాడు ఏదో సందేశం వుండేది. ఇప్పుడుసినిమాలు చూడలేకున్నాం, రు. 70లక్షలు ఖర్చుచేసి తీసేటప్పుడు ఎంతో జాగ్రత్తగా, ప్రయోజనాత్మకంగా తీయాలి. హాస్యం అపహాస్యం కాకూడదు, సాయంత్రం మరచిపోలేని అనుభూతి. ఆంధ్రజ్యోతి ప్రతి ఫ్రేంలోను కనుపించారు. మొదటి రోజు నుంచి యిదో వెరైటీగా ఫీలయాను" అన్నారు.

ఆంధ్రజ్యోతి మాట్లాడుతూ రంగుల చిత్రాలలో పోటీపడిన యీ చిత్రం యిలా ఘనవిజయం సాధించడం తమకు ఆనందం కలిగించిందన్నారు. రామానాయుడుకు మంచి అభిరుచి వుందని, తమకు పూర్తిస్వేచ్ఛనివ్వారని చెప్పాడు.

రామానాయుడు ప్రసంగిస్తూ కోటపున్నయ్య ముందే చెప్పాడు. యీ చిత్రం 200 రోజులు నడుస్తుందని. అదే అయింది. ఆంధ్రజ్యోతి కథచెప్పగా విని దర్శకులు జరిపారు. అయనెంతో శ్రద్ధ తీసుకున్నారు. భగవంతుని దయతో ఆనందం కలిగించిందన్నారు. రామానాయుడుకు మంచి అభిరుచి వుందని, తమకు పూర్తిస్వేచ్ఛనివ్వారని చెప్పాడు.

రామానాయుడు ప్రసంగిస్తూ కోటపున్నయ్య ముందే చెప్పాడు. యీ చిత్రం 200 రోజులు నడుస్తుందని. అదే అయింది. ఆంధ్రజ్యోతి కథచెప్పగా విని దర్శకులు జరిపారు. అయనెంతో శ్రద్ధ తీసుకున్నారు. భగవంతుని దయతో ఆనందం కలిగించిందన్నారు. రామానాయుడుకు మంచి అభిరుచి వుందని, తమకు పూర్తిస్వేచ్ఛనివ్వారని చెప్పాడు.

రామానాయుడు ప్రసంగిస్తూ కోటపున్నయ్య ముందే చెప్పాడు. యీ చిత్రం 200 రోజులు నడుస్తుందని. అదే అయింది. ఆంధ్రజ్యోతి కథచెప్పగా విని దర్శకులు జరిపారు. అయనెంతో శ్రద్ధ తీసుకున్నారు. భగవంతుని దయతో ఆనందం కలిగించిందన్నారు. రామానాయుడుకు మంచి అభిరుచి వుందని, తమకు పూర్తిస్వేచ్ఛనివ్వారని చెప్పాడు.

రామానాయుడు ప్రసంగిస్తూ కోటపున్నయ్య ముందే చెప్పాడు. యీ చిత్రం 200 రోజులు నడుస్తుందని. అదే అయింది. ఆంధ్రజ్యోతి కథచెప్పగా విని దర్శకులు జరిపారు. అయనెంతో శ్రద్ధ తీసుకున్నారు. భగవంతుని దయతో ఆనందం కలిగించిందన్నారు. రామానాయుడుకు మంచి అభిరుచి వుందని, తమకు పూర్తిస్వేచ్ఛనివ్వారని చెప్పాడు.

రామానాయుడు ప్రసంగిస్తూ కోటపున్నయ్య ముందే చెప్పాడు. యీ చిత్రం 200 రోజులు నడుస్తుందని. అదే అయింది. ఆంధ్రజ్యోతి కథచెప్పగా విని దర్శకులు జరిపారు. అయనెంతో శ్రద్ధ తీసుకున్నారు. భగవంతుని దయతో ఆనందం కలిగించిందన్నారు. రామానాయుడుకు మంచి అభిరుచి వుందని, తమకు పూర్తిస్వేచ్ఛనివ్వారని చెప్పాడు.

రామానాయుడు ప్రసంగిస్తూ కోటపున్నయ్య ముందే చెప్పాడు. యీ చిత్రం 200 రోజులు నడుస్తుందని. అదే అయింది. ఆంధ్రజ్యోతి కథచెప్పగా విని దర్శకులు జరిపారు. అయనెంతో శ్రద్ధ తీసుకున్నారు. భగవంతుని దయతో ఆనందం కలిగించిందన్నారు. రామానాయుడుకు మంచి అభిరుచి వుందని, తమకు పూర్తిస్వేచ్ఛనివ్వారని చెప్పాడు.

నిర్మాత అదివిష్టుకు శ్రీ సుబ్బరామిరెడ్డి జ్ఞాపికను అందజేశారు.

"కళ్ళు" దర్శకునికి సన్మానం

నూతన నటీనటులతో నిర్మించిన "కళ్ళు" చిత్రదర్శకుడు ఎం. వి. రమణకు త్యాగరాయ గానసభలో 15న సాయంత్రం యువకళావాహిని ఆధ్వర్యాన సన్మానం జరిగింది. రమణకు తొలి సారిగా దర్శకత్వం వహించిన చిత్రం యిదే.

ముఖ్య అతిథి సి. నారాయణరెడ్డి మాట్లాడుతూ గొల్లపూడి రచించిన "కళ్ళు" నాటిక సినిమా తీసేందుకు పిలుపడదని అభిప్రాయ పడ్డామన్నారు. కాని సినిమా చూశాక అశ్రువు తన కళ్ళల్లో మెదలుతున్నాయన్నారు. నట శ్రవణాలయాలలో పాఠ్య గ్రంథంగా పెట్టదగిన స్థాయిలో వుందని వర్ణించారు.

దాసరి నారాయణరావు హులచేశారో రమణను సత్కరించారు. 99 చిత్రాలకు తాను దర్శకత్వం వహించినా 'కళ్ళు' వంటి చిత్రం ఎందుకు తీయలేక పోయానా అనిపించిందన్నారు. బాల నటుడు బదురిష్ణుతిని అదిపేదిన 'కళ్ళు' వంటి చిత్రాన్ని ప్రయోజనాత్మకంగా తీసిన నిర్మాత లనండ్‌ను, దర్శకుడు రమణను అభినందించారు. (పి.వి.ఎం)

నేడు టి.వి.లో

ఉ. 7_00 ఉదయం ప్రసారాలు
మ. 12.45 ఉన్నత విద్యా కార్యక్రమాలు
సా. 6_00 కళావాహిని
6_25 చిరుజల్లుల రవళి- లక్ష్మీ సుబ్రహ్మణ్యం పాటలు
6_35 ఎ. కృష్ణ-జానపద గేయాలు
6_45 మహిళలకార్యక్రమం
7_00 ప్రకటితకార్యక్రమం
7_30 వార్తలు
7_40 ఉద్యోగ సమాచారం
7_50 చిత్రలహరి

జాతీయ కార్యక్రమాలు

8_40 సమాచార్
9_00 ఉడాన్-సీరియల్
9_30 అంగ్లంలో-వార్తలు
9_50 స్పోర్ట్స్ క్విజ్
10_20 కిశోర్ విశ్వాతి-
రా॥ ఆనుగ్రహ నారాయణ సింగ్
10_40 రవ్యా ఉత్సవం

శోభన్‌బాబు సమర్పిస్తున్న రాశీమూవీ క్రియేషన్స్

నేడు విడుదల! ఉదయంఆటతో...

గమనిక : కొలదిరోజులు 30 సంవత్సరాల నటజీవితంలో ప్రప్రథమంగా సెన్సార్‌వారిచే మొదటి ప్రదర్శనలో నిరాకరింపబడి రెండవ ప్రదర్శనలో ఒక్కకట్ లేకుండా యథాతథంగా అమోదింపబడి సర్టిఫికేట్ పొందిన సంచలనాత్మకచిత్రం. ఎందుచేతయిలా జరిగింది. చిత్రాన్ని చూసిమీరే నిర్ణయించండి.

హెచ్చరిక : ఈ చిత్రము యొక్క ప్రతి ప్రింటుపై ప్రత్యేక వీడియో గుర్తులు కలవు. ఈ చిత్రమునకు సంబంధించిన పూర్తి వీడియో హక్కులన్నియు నిర్మాతవే. ఈ చిత్రమును ఎవ్వరైనా ఎక్కడైనా, వీడియోలో ప్రదర్శించినయెడల వారు సెక్షన్ 51, 52A, 63, 64 & 68A క్రింద క్రిమినల్‌గా శిక్షార్హులు.

ఈచిత్రంలోని పాటను నేటి రాత్రి హైద్రాబాదు దూరదర్శన్‌వారి "చిత్రలహరి" కార్యక్రమములో చూచి ఆనందించండి.

నేటి నుండి 24వ తేదీ ఆదివారం వరకు రోజూ 4 ఆటలు

సుభాష్ హైదరాబాద్ 11_00 2_00 6_00 9_00 — షాలిమార్ హైదరాబాద్ ఉ. 10_30 గం.లకు — నవరంగ్ హైదరాబాద్ 12.00 3.00 7.00 10.00 — ప్రారంభ చిత్రం యాదగిరి 70ఎంఎం సంతోష్‌నగర్ 11-45 2-45 6-45 9-45

మీరాడింక్స్ లక్డికాపూల్ 11-00 2-00 6-00 9-00 — షా థియేటర్ H.M.T. కాలనీ 11.00 2.00 5.30 8.45 — సత్యం 70ఎంఎం అమీర్‌పేట 12_00 3_00 — శ్రీదేవి లక్డికపూల్ 7_00 — వెంకటాద్రి 70mm 10_00

శ్రీనివాస థియేటర్ రామచంద్రాపురం — శ్రీరామాటాకీస్ వరంగల్ — జెమినీ పిక్చర్‌ప్యాలెస్ వరంగల్ ఉదయం ఆటలు — శ్రీదేవి హనుమకొండ — కిన్నెరసాని ఖమ్మం — శ్రీనివాస ఖమ్మం ఉ॥ ఆటలు

అడ్వాన్సు బుకింగ్ : సుభాష్‌నందు రోజూ ఉ. 11 గంటల నుండి మ. 1 గంటవరకు & సా. 4 గంటల నుండి 5 గంటల వరకు కలదు.

— సైజాం : శ్రీనివాస పిలింస్